సూర్య 17వ వసంతంలోకి... www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com
మంగళవారం | 20 ఫిబ్రవరి 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 117
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

ఆనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - శిశిర ఋతువు, మాఘ మాసం శుద్ధ ఏకాదశి మ.12.05, ఆర్ద్ర మ.2.22 వ్యర్థం రా.2.58 నుంచి 4.41 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.48 నుంచి 9.14 వరకు తిరిగి రా.10.59 నుంచి 11.49 వరకు

## కల్కి ధామ్‌కు మోడీ
# శంకుస్థాపన

- 18 ఏళ్ల నిరీక్షణ తరువాత.. నాకు అవకాశం
- దేశంలోని యాత్రా స్థలాల అభివృద్ధి ఆరంభం
- నగరాల్లో అత్యాధునిక మౌలిక సదుపాయాలకూ శ్రీకారం
- మంచి పనులన్నీ నాకు మిగిల్చిన నాటి పాలకులకు ధన్యవాదాలు
- 7 ఏళ్లలో యూపీలో అద్భుతమైన అభివృద్ధి
- ఇన్వెస్టర్స్ సదస్సులో ప్రధాని మోడీ


6లో

## నాలుగో దఫా
# రైతులతో చర్చలు

### కనీస మద్దతు ధరపై కేంద్రం కీలక ప్రతిపాదన

- ప్రభుత్వ ఏజెన్సీలు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తాయి
- కొనుగోలు చేసే పరిమాణంపై ఎటువంటి పరిమితి ఉండదు
- నిపుణుల అభిప్రాయాలు కూడా తీసుకొని ఒక నిర్ణయానికి వస్తామన్న రైతులు
- పరిష్కారం లభించకపోతే ఫిబ్రవరి 21న చలో ఢిల్లీకి నిర్ణయం

డిమాండ్ల సాధనకై దిల్లీ చలో పేరిట ఆందోళన చేపట్టిన రైతులతో కేంద్రం జరిపిన నాలుగో విడత చర్చలు ముగిశాయి. ఆదివారం సాయంత్రం 8:15 గంటలకు ప్రారంభమైన ఈ భేటీ సోమవారం తెల్లవారుజామున ఒంటి గంట వరకు కొనసాగింది.


6లో

## లాభాలలో స్టాక్ మార్కెట్లు


5లో

- 282 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 82 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 1.45 శాతం చొప్పున నష్టపోయిన ఎల్ అండ్ టీ, విప్రో షేర్లు

## ఢిల్లీ వెళ్లిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి


3లో

- బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి రేవంత్ రెడ్డి
- సీఎంతో పాటు ఢిల్లీకి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు

## సుప్రీం నిబంధనలు అమలు కావాలి కదా?


2లో

- ఏపీ ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించిన హైకోర్టు
- డీఎస్సీ నోటిఫికేషన్‌పై హైకోర్టులో పిటిషన్
- బీఈడీ అభ్యర్థులకు అనుమతిని ఇవ్వడం వల్ల డీఎడ్ అభ్యర్థులు నష్టపోతారన్న పిటిషనర్

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## విశ్వ నగరిగా
# హైదరాబాద్

- టెక్నాలజీని అందిపుచ్చుకుందాం
- నానక్ రామ్ గూడ హెచ్ఎండీఏ కార్యాలయంలో అధికారులతో సీఎం
- మూసీ నది పరివాహక అభివృద్ధిపై ముఖ్యమంత్రి సమీక్ష

మూసీ అభివృద్ధి ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆ దిశగా తక్షణమే కార్యాచరణ ప్రారంభించాలని కోరారు.


3లో

## అదంతా
# ఫేక్ న్యూస్



2లో

- ఏపీ ఎన్నికల షెడ్యూల్‌పై సీఈసీ ప్రకటన
- నకిలీ వార్తలతో సంబంధంలేదని సీఈవో స్పష్టీకరణ
- ఫేక్ వార్తపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయం సైతం అభ్యంతరం

## త్వరలో ఢిల్లీకి
# గులాబీ బాస్

- అక్కడ ఎవరెవర్ని కలుస్తారని సర్వత్రా చర్చ
- లోక్‌సభ ఎన్నికలు బీఆర్ఎస్‌కు చాలా ప్రెస్టేజియస్
- సిట్టింగ్‌లలో కొందరు గోడ దూకే అవకాశాలు
- మరోవైపు కొత్తవాళ్లకి టికెట్లు ఇచ్చే ఆలోచన
- వేరే పార్టీలలో బలమైన వారిని తీసుకోవాలన్న యోచనలో కేసీఆర్

తెలంగాణ పాలిటిక్స్‌లో బ్రేకింగ్ న్యూస్ ఇది. త్వరలో ఢిల్లీకి వెళ్లనున్నారు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తొలిసారి ఢిల్లీకి వెళుతున్నారు కేసీఆర్.


2లో

## అంతా ఇంతే!




లిక్కర్ కేసులపై దూకుడు పెంచితే మనల్ని నమ్ముతారేమో

## ఉత్తరాంధ్రకు పట్టిన
# దరిద్రమే జగన్

- నవరత్నాల పేరుతో నవమోసాలు
- రూ.5 ఇస్తే పేటీఎం బ్యాచ్ ఏమైనా చేస్తుంది
- విశాఖ నగరం ఉత్తర నియోజకవర్గంలో నిర్వహించిన శంఖారావం సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

వివరాలు-2లో





## నేటి నుంచి బీజేపీ ఎన్నికల
# శంఖారావం


3లో

- విజయసంకల్పం పేరిట రథ యాత్రలు
- చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయం వద్ద కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలతో ఆరంభం
- గతంలో గెలిచిన చోట్ల సీట్లు చేజారిపోకుండా మళ్లీ హిందూ కార్డు ప్రయోగం

## కూటమే అధికారంలోకి
# వస్తోంది


2లో

- పార్టీ కోసం పని చేసిన వారందరికీ సముచిత గౌరవం కల్పించే బాధ్యత తీసుకుంటా
- ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నేతలతో పవన్ కల్యాణ్




## అదంతా ఫేక్ న్యూస్

అమరావతి.... ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ అంటూ సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఫేక్‌న్యూస్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కూడా ఈ ప్రచారాన్ని ఖండించారు. దీనిపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది ఉత్త ఫేక్ న్యూస్ అని, ఈ నకిలీ వార్తతో తమ కార్యాలయానికి ఎలాంటి సంబంధంలేదని సీఈవో స్పష్టం చేశారు.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ అంటూ సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఫేక్‌న్యూస్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కూడా ఈ ప్రచారాన్ని తప్పుబట్టారు. దీనిపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది ఉత్త ఫేక్ న్యూస్ అని, ఈ నకిలీ వార్తతో తమ కార్యాలయానికి ఎలాంటి సంబంధంలేదని సీఈవో స్పష్టం చేశారు.

కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పేరుతో సోషల్ మీడియాలో ఫేక్ ఎన్నికల షెడ్యూల్ వైరల్‌గా మారింది. ఫలానా తేదీన ఎన్నికలు జరగబోతున్నాయని ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే.

# ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రమే జగన్

**● నవరత్నాల పేరుతో నవమోసాలు ● రూ.5 ఇస్తే పేటీఎం బ్యాచ్ ఏమైనా చేస్తుంది**

**● విశాఖ నగరం ఉత్తర నియోజకవర్గంలో నిర్వహించిన శంఖారావం సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్**



విశాఖపట్నం, సూర్య ప్రత్యేక ప్రతినిధి : విశాఖ నార్త్ శంఖారావం సభలో యువనేత నారా లోకేష్ పాల్గొన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గంటా శ్రీనివాసరావు నేతృాఎత్వంలో బిర్ల జంక్షన్ గ్రౌండ్ వద్ద సభా ప్రాంగణానికి టీడీపీ-జనసేన శ్రేణులు భారీగా చేరుకున్నాయి. ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన లోకేష్ సభా ప్రాంగణానికి చేరుకున్నారు. వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ఉత్తరాంధ్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. సోమవారం విశాఖ నగరం ఉత్తర నియోజకవర్గంలో నిర్వహించిన శంఖారావం సభలో ఆయన మాట్లాడారు.

ప్రశాంత వాతావరణం ఉన్న విశాఖను వైసీపీ నేతలు విషాదనగరంగా మార్చేశారని ఆరోపించారు. ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రమే జగన్. నవరత్నాల పేరుతో నవమోసాలు చేశారని మండిపడ్డారు. సంపూర్ణ మద్యనిషేధం అని చెప్పి కొత్త బ్రాండ్లు తీసుకొచ్చారని ఎద్దేవా చేశారు. ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చారని ధ్వజమెత్తారు. ఫ్యాన్ రెక్కలు విరగ్గొట్టి చెత్తబుట్టలో పడేయాల్సిన సమయం వచ్చిందన్నారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం వస్తుందని, రెండు నెలలు ఓపిక పట్టాలని కోరారు.

టీడీపీ, జనసేన కార్యకర్తల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. రూ.5 ఇస్తే పేటీఎం బ్యాచ్ ఏమైనా చేస్తుంది. పవన్‌కల్యాణ్ చెప్పినట్లు హలో ఏపీ.. బైబై వైసీపీ నినాదానికి కట్టుబడి ఉండాలి. టీడీపీ కార్యకర్తల కోరిక మేరకు చట్టాన్ని ఉల్లంఘించి ఇబ్బంది పెట్టిన అందరి పేర్లూ రెడ్ బుక్‌లో ఉన్నాయి. వడ్డీతో సహా చెల్లించే బాధ్యతను నేను తీసుకుంటానని లోకేశ్ అన్నారు.

**నవరత్నాలు...నవమోసాలు :** జగన్ చెప్పిన నవరత్నాలు నవమోసాలుగా మారాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. అనకాపల్లిలో నిర్వహించిన శంఖారావం సభలో ఆయన మాట్లాడారు. జగన్ లాంటి వ్యక్తికి మరో ఛాన్స్ ఇస్తే అన్నీ దోచేస్తారని ఎద్దేవా చేశారు. సొంత తల్లిని, చెల్లిని బయటకు గెంటేసిన వ్యక్తి.. రాష్ట్ర ప్రజలను ఆదరిస్తారా? అని ప్రశ్నించారు. మరో రెండు నెలల్లో ప్రజలు జగన్ కుర్చీని మడతపెట్టడం ఖాయమన్నారు. విశాఖకు రైల్వే జోన్, మెట్రో రైలు తెస్తామని చెప్పిన వైసీపీ ప్రభుత్వం ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేకపోయారని విమర్శించారు. తెదేపా సూపర్ సిక్స్ ద్వారా అన్ని వర్గాలకు మేలు చేస్తామని తెలిపారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చిన హలో ఏపీ.. బై బై వైసీపీ నినాదానికి పసుపు సైన్యం, జన సైనికులు కట్టుబడి ఉండాలని కోరారు.

**అనకాపల్లి శంఖారావంలో జగన్ సర్కారుపై లోకేశ్ ఫైర్ :** వైసీపీ సర్కారుపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మరో మండిపడ్డారు. అనంతలోకాలకు మార్గాలు...అనకాపల్లి రహదారులు అంటూ అనకాపల్లి రోడ్ల దుస్థితిపై విమర్శలు గుప్పించారు. జగన్ జమానాలో గోతుల్లో రోడ్డు ఎక్కడుందా అని వెదుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ రోడ్లపై ప్రయాణిస్తే గర్భిణీలు, వృాఎద్ధులు ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం కూడా ఉండకపోవచ్చు అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. భస్మాసురుడు జగన్ పాలనలో రోడ్లపై తట్టమట్టి పోసే దిక్కులేదని విమర్శించారు. మరో 2 నెలల్లో రాబోయే టీడీపీ-జనసేన ప్రజాప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పాడైపోయిన రోడ్లన్నింటినీ బాగు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని నారా లోకేశ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దారుణంగా దెబ్బతిన్న రోడ్లను చూపిస్తూ నారా లోకేష్ సెల్ఫీ తీశారు.

## సుప్రీంకోర్టు నిబంధనలు అమలు కావాలి కదా?



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ పై రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ దాఖలయింది. ఎస్జీటీ పోస్టులకు బీఈడీ అభ్యర్థులను అనుమతించడంపై పిటిషన్ వేశారు. ఇది సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధమని పిటిషన్ లో పిటిషనర్ పేర్కొన్నారు. బీఈడీ అభ్యర్థులకు అనుమతిని ఇవ్వడం వల్ల డీఎడ్ అభ్యర్థులు నష్టపోతారని తెలిపారు. సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధంగా ఖాళీల భర్తీ చేపట్టారని అన్నారు. పిటిషన్ ను విచారించిన హైకోర్టు... సుప్రీంకోర్టు నిబంధనలు అమలు కావాలి కదా? అని ప్రభుత్వ తరవు న్యాయవాదిని ప్రశ్నించింది. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

## ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్‌పై దాడికి నిరసనగా ఏపీఎంపీఏ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి చిట్టినగర్ అంబెడ్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఆంధ్ర జ్యోతి ఫోటోగ్రాఫర్ కృాఎష్ణ పై వైవీపీ గుండాల దాడికి నిరసనగా జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీఎంపీఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ ,రాష్ట్ర నాయకులు యేమినేని వెంకట రమణ,పసుపులేటి చైతన్య, నగర ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాసరావు, కోటా రాజా, జర్నలిస్టు మిత్రుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏ వి వి శ్రీనివాసరావు, స్థానిక విలేకరులు సూరగాని వీరు,వి ఫణి కుమార్, తదితరులు పాల్గొన్న ఈ నిరసన ప్రదర్శన అంబెడ్కర్ విగ్రహం వద్ద నుండి చిట్టినగర్ మరుపిళ్ల చిట్టి విగ్రహం వరకూ సాగింది. ఆంధ్ర జ్యోతి ఫోటోగ్రాఫర్ కృాఎష్ణ పై దాడికి పాల్పడిన నిందితులను అరెస్టు చేయాలని నినదించారు. ఈ సందర్భంగా ఏపీఎంపీఏ రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ సమాజ సేవలో నాలుగోవ స్తంభం లాంటి పత్రిక స్వేచ్ఛను హరించే విధంగా అనంతపురం జిల్లా రాప్తాడు ముఖ్యమంత్రి సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృాఎష్ణ అక్కడి వైసిపి నాయకులు కార్యకర్తలు చేసిన దాడి శోచనీయమని అన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి పాల్గొన్న ఈ మహాసభలో వేలాదిమంది చూస్తున్న ఫోటోగ్రాఫర్ దాడిని ఎవరు అడ్డుకోలేదని అన్నారు. పాత్రికేయులు ఫోటోగ్రాఫర్లు ఏ కార్యక్రమాన్నైనా కవర్ చేసి స్వేచ్ఛ ఉన్నదని అలాంటిది ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని కవర్ చేయడానికి వెళ్లిన ఫోటోగ్రాఫర్ పై దాడి చేయడం దారుణం అన్నారు.

# మన కూటమి అధికారంలోకి వస్తోంది

**● పార్టీ కోసం పని చేసిన వారందరికీ సముచిత గౌరవం కల్పించే బాధ్యత తీసుకుంటా**

**● వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదు రాష్ట్ర అభివృద్ధి..పార్టీ బలోపేతం కోసమే నిర్ణయాలు తీసుకుంటా ● ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నేతలతో జనసేన అధ్యక్షులు పవన్**



విశాఖపట్నం, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇవ్వబోతున్నారు. మన కూటమి అధికారంలోకి వస్తోందని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయి నుంచి మన బలాన్ని సద్వినియోగపరచుకొంటూ కూటమిని గెలువు దిశగా తీసుకువెళ్ళేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. వ్యక్తిగతంగా నా గెలువు గురించి కాదు..సమష్టి గెలువు కోసమే తొలి నుంచీ నా వ్యూహం, అడుగులు ఉంటున్నాయని తెలిపారు. ఆదివారం రాత్రి విశాఖపట్నం చేరుకున్న పవన్ కళ్యాణ్ తొలుత మర్యాదపూర్వకంగా పార్టీ నాయకులు కొణతాల రామకృాఎష్ణ ఇంటికి వెళ్లారు. దాదావు గంటపాటు వారిద్దరూ పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల్లో అనుసరించే విధానాలపై చర్చించారు. అనంతరం విశాఖపట్నం, అనకాపల్లి నియోజక వర్గాలకు చెందిన పార్టీ ముఖ్య నేతలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు పాల్గొన్నారు. సోమవారం ఉదయం ఉమ్మడి జిల్లా నాయకులతో ముఖాముఖీ భేటీలు నిర్వహించారు.

వీర మహిళ విభాగం ప్రాంతీయ సమన్వయకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ నాయకులతో పలు విషయాలు పంచుకున్నారు. జనసేన కోసం తపించి పని చేసిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం కల్పించే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. 2019 తరవాత పార్టీ బలంగా నిలిచేందుకు దోహదపడ్డ నాయకులకు అండగా ఉంటానని చెప్పారు. ప్రజారాజ్యం సమయంలో ఉన్న ఒక చిన్న పరిచయంతో ఒక నాయకుడికి 2014 తరవాత టీటీడీ సభ్యుడిగా రెండు పర్యాయాలు పదవి ఇప్పించగలిగాను. అప్పటికి ఆయన మన పార్టీలోకి రాలేదని ఉదహరిస్తూ జనసేన కోసం నిలిచిన ఎవర్నీ విస్మరించేది లేదన్నారు. ఇప్పటి ఎన్నికల్లో స్థానాలు మాత్రమే కాకుండా, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వచ్చే అవకాశాలనూ దృాఎష్టిలో ఉంచుకోవాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో కావచ్చు, పి.ఏ.సి.ఎస్.ల్లో, ఇతర కీలక నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానాలు మనకు దక్కుతాయి. తద్వారా అందరినీ బలోపేతం చేసి ముందుకు వెళ్దామని తెలిపారు. మూడింట ఒక వంతు పదవులు దక్కించుకుందాం అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సుస్థిర పాలన అవసరమని, అప్పుడే అభివృాఎద్ధి సాధ్యమనీ.. అలాంటి సుస్థిర పాలన మన కూటమి అందించగలదని ఆర్థిక నిపుణులు, పారిశ్రామికవేత్తలు స్పష్టంగా చెవుతున్నారని తెలిపారు. ఇటీవల తనను కలిసిన పారిశ్రామికవేత్తలు చెప్పిన విషయాలను పంచుకున్నారు.

పార్టీ నిధికి రూ.10 కోట్లు అందించనున్న పవన్ కళ్యాణ్ : కూటమి నిర్ణయం అనే ప్రధానంగా రాష్ట్ర ప్రయోజనాలను, సమగ్ర అభివృాఎద్ధిని దృాఎష్టిలో ఉంచుకొని చేసిందేనని చెప్పారు. వ్యక్తిగతంగా నా ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకోను. సమష్టిగా నిలిచే విధంగా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తానన్నారు. పార్టీ బలోపేతం, పార్టీ పక్షాన ఎన్నికల నిర్వహణ కోసం రూ.10 కోట్లు తన స్వార్జితాన్ని నిధిగా ఇవ్వనున్నట్లు ఈ సమావేశంలో ప్రకటించారు.

## డ్వాక్రా మహిళలకు నవ శకం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ :తెలంగాణ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా నిలిపివేసిన డ్వాక్రా మహిళలకు రుణాలను తిరిగి ప్రారంభిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన పాలక మండలి సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తోపాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, ములుగు జిల్లాల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజనుల అభివృాఎద్ధి కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. గత నాలుగేళ్లుగా ఐటీడీఏలో పాలక మండలి సమావేశం జరగలేదన్నారు. ఇక ఇప్పటి నుంచి ప్రతి 3 నెలలకు ఒకసారి సమావేశం నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం సాక్షిగా డ్వాక్రా మహిళలకు తీపి కబురు చెబుతున్నామన్నారు భట్టి విక్రమార్క. ఇప్పటికే మహిళలకు పెద్ద పీట వేసి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఇందిరా కాంతి పథకం కింద త్వరలో డ్వాక్రా మహిళలందరికీ వడ్డీ లేని రుణాలు అందిస్తామని చెప్పారు. మరోవైవు, పాఠశాలలో మధ్యాహ్న భోజనం, వంట కార్మికులకు, ఆశా కార్యకర్తలకు చాలా కాలంగా సమయానికి వేతనాలు పడటం లేదని తమ దృాఎష్టికి వచ్చిందన్నారు. వీటన్నింటిపై అధికారులతో చర్చించి పరిష్కరిస్తామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ప్రజలు తమపై ఉంచిన నమ్మకం మేరకు రాష్ట్రాన్ని అభివృాఎద్ధి పథంలో ముందుకు నడపటానికి ప్రత్యేక కృాఎషి చేస్తామని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐటీడీఏ పాలక మండలి సమావేశాలు సమయానికి నిర్వహించలేదని మండిపడ్డారు. పాలకమండలి సమావేశాలు ఉన్నాయని తెలియడంతో మంత్రులందరూ హుటాహుటిన వచ్చారన్నారు. గిరిజనులకు సమస్యలను త్వరితగతిన తీర్చేందుకు అధికారులు చొరవ చూపాలని సమావేశంలో సూచించినట్లు మంత్రి తుమ్మల తెలిపారు.

# కౌలు రైతులకు బ్యాంకులు చేయూత అందించాలి

**● వార్షిక రుణ ప్రణాళిక అమలులో 108 శాతం లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం ● పాడి పరిశ్రమ రంగం అభివృద్ధికి బ్యాంకులు తోడ్పడాలి ● కోళ్ళ పెంపకం,ఆక్వారంగంలో కూడా రైతులకు రుణాలందించాలి ● ప్రభుత్వ పథకాలకు ప్రైవేటు బ్యాంకులు తోడ్పాటు అందించాలి**

**226వ రాష్ట్ర స్థాయి బ్యాంకరుల కమిటీలో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్**



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో వార్షిక రుణ ప్రణాళిక అమలులో 108 శాతం లక్ష్యాన్ని సాధించడం పట్ల రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, శాసన సభా వ్యవహారాల శాఖామాత్యులు బుగ్గన రాజేంద్రనాథ్ వివిధ బ్యాంకులను రాష్ట్ర ప్రభుత్వం తరవున ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం వెలగపూడి సచివాలయంలో ఆయన అధ్యక్షతన 226వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. ఈసమావేశంలో ప్రధానంగా గత సమావేశ యాక్షన్ టేకెన్ రిపోర్ట్, డిశంబరు 2023 బ్యాంకింగ్ కు ఇండికేటర్స్, 2023-24 వార్షిక ఋణ ప్రణాళిక సాధించిన ప్రగతి, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ప్రాయోజిత పథకాలు, ఫైనాన్షియల్ ఇన్క్లూజన్, డిజిటల్ జిల్లాలు, కేంద్ర ప్రభుత్వ ఆర్బిఐ ఆన్ గోయింగ్ ప్రచార కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ కౌలు రైతులకు పెద్దఎత్తున రుణాలు అందించి ఆదుకోవాలనేది ఈప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని కావున కౌలు రైతులకు రుణాలందించుటలో వివిధ బ్యాంకులు పూర్తి స్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అదే విధంగా పాడిపరిశ్రమాభివృాఎద్ధికి కూడా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని కావున ఈరంగంలో కూడా తగిన రుణాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా మూడు నాలుగు జిల్లాల్లో డైరీ రంగం అభివృాఎద్ధికి ఎక్కువ అవకాశాలున్నాయని కావున ఆయా జిల్లాలపై ప్రత్యేక దృాఎష్టిపెట్టి డైరీ రంగం అభివృాఎద్ధికి హితోదిక సాయం చేయాలని ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ బ్యాంకరులకు సూచించారు.

ఆక్వారంగంలో కూడా రైతులకు రుణాలందించాలి : రాష్ట్రంలో కోళ్ళ పెంపకం,మత్స్య పరిశ్రమ రంగాలు అభివృాఎద్ధికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని, ఈరెండు రంగాల్లోని రైతులకు అన్ని విధాలా తగిన రుణ సహాయం అందించి ప్రోత్సహించేందుకు బ్యాంకులు తమ వంతు కృాఎషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎపి టిడ్కో కింది జగనన్న నగరాలు నిర్మాణంలో లబ్దిదారులకు మరింత చేయూతనిచ్చి వేగవంతంగా ఇళ్ళు నిర్మించుకునేందుకు తగిన సహాయం అందించాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ రాజీవ్ మిశ్రా మాట్లాడుతూ ఎపిలో మెరుగైన ఈ క్రాపింగ్ విధానాన్ని అమలు చేస్తున్నారని కొనియాడారు. అదే విధంగా గుడ్ గవర్నెన్స్ లో ఎపి ఉత్తమ రాష్ట్రంగా నిలిచిందని అన్నారు. వార్షిక రుణ ప్రణాళిక అమలులో వివిధ బ్యాంకులు సాధించిన ప్రగతికి వివిధ బ్యాంకరులను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. ఎస్ఎల్బిసి కన్వీనర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ఎం.రవీంద్ర బాబు రాష్ట్రంలో 2023-24 వార్షిక ఋణ ప్రణాళిక అమలుకు సంబంధించి డిశంబరు నెలాఖరు వరకు వివిధ బ్యాంకులు సాధించిన ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. 2023-24 వార్షిక ఋణ ప్రణాళిక కింద రాష్ట్రంలోని వివిధ బ్యాంకుల ద్వారా 4లక్షల 43వేల కోట్ల రూ.లు రుణాలు అందించాలని లక్ష్యం కాగా డిశంబరు నెలాఖరు నాటికే 4లక్షల 77వేల 234 కోట్లు రుణాలు అందించి 108 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందన్నారు.దీనిలో ప్రాధాన్యత రంగం కింద 3 లక్షల 23వేల కోట్లు అందించాల్సి ఉండగా 2.88 లక్షల కోట్లు అందించి 89శాతం లక్ష్యం సాధించినట్టు తెలిపారు. 2లక్షల 31వేల కోట్లు వ్యవసాయ రుణాలు ఇవ్వాలని లక్ష్యం కాగా 2లక్షల 8వేల కోట్లు అందించి 90 శాతం లక్ష్యం సాధించినట్టు చెప్పారు.ఎంఎస్ఎంఇ రంగంలో 69వేల కోట్లకు గాను 71వేల 113కోట్లు అందించి 103 శాతం లక్ష్యం సాధించినట్టు తెలిపారు. ప్రాధాన్యేతర రంగానికి సంబంధించి లక్షా 20వేల కోట్ల రూ.లు రుణాలు అందించాల్సి ఉండగా లక్షా 88వేల 557 కోట్ల రూ.లు అందించి 157 శాతం లక్ష్య సాధన చేయడం జరిగిందని వివరించారు.

## శిక్షణ పొంది అత్యున్నత ఉద్యోగాలు పొందిన వారితో అపూర్వ సమ్మేళనం

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ ( సీడాప్), దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన(డి.డి.యూ-జి.కె.వై) ద్వారా శిక్షణ పొంది బహుళ జాతీయ కంపెనీల్లో అత్యున్నతమైన ఉద్యోగాలు పొందిన యువతతో విజయవాడలో ఫిబ్రవరి 21న పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించనున్నట్లు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ అన్నారు. దీనిలో భాగంగానే సోమవారం అమరావతి సచివాలయం బ్లాక్ -5లో ఏపీ ప్రభుత్వ సలహాదారుడు (స్కిల్ (ట్రైనింగ్ జాబ్ ఫెయిర్) గాది శ్రీధర్ రెడ్డితో కలిసి ఆహ్వాన పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కలలను సాకారం చేయుటకు ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ని సద్వినియోగం చేసుకుని ఆయారంగాల్లో స్థిరపడటం హర్షనీయమన్నారు. గత ఏడాది డిసెంబర్లో నిర్వహించిన జోన్ 1 మీట్ కి విశేష స్పందన లభించటంతో బుధవారం విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో జోన్- 2లో శిక్షణ పొందిన బహుళ జాతీయ కంపెనీల్లో అత్యున్నతమైన ఉద్యోగాలు పొందిన యువతతో అల్యూమిని మీట్ నిర్వహిస్తున్నామని ఎస్.సురేష్ కుమార్ వెల్లడించారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించి కార్యక్రమ విధివిధానాలపై అధికారులతో చర్చించారు.

# త్వరలో ఢిల్లీకి గులాబీ బాస్

హైదరాబాద్... తెలంగాణ పాలిటిక్స్‌లో బ్రేకింగ్ న్యూస్ ఇది. త్వరలో ఢిల్లీకి వెళ్లనున్నారు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తొలిసారి ఢిల్లీకి వెళుతున్నారు కేసీఆర్. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బిఆర్ఎస్ పొత్తుపై ఊహాగానాలు వస్తున్నాయి. ఢిల్లీలో కేసీఆర్ ఎవరెవరిని కలుస్తారన్న దానిపై ఉత్కంఠ నడుస్తోంది. తాజా రాజకీయాల నేపథ్యంలో కేసీఆర్ ఢిల్లీ పర్యటనకు వెళ్తుండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి ఇప్పుడిప్పుడే బయటికొస్తున్న బీఆర్ఎస్.. లోక్‌సభ ఎన్నికల కోసం ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇప్పటికే సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ నేత పార్టీని వీడారు. అయినా సరే.. కార్ ఓవర్‌లోడ్ అయింది కాబట్టి వెళ్లే వాళ్లను ఆపబోం అంటూ స్టేట్‌మెంట్ ఇచ్చింది బీఆర్ఎస్. వచ్చే లోక్‌సభ ఎన్నికలు బీఆర్ఎస్‌కు చాలా ప్రెస్టేజియస్. కచ్చితంగా గెలవాలి, నిలవాలి. అందుకే, గెలువు గుర్రాలకే టికెట్లు ఇవ్వాలనుకుంటోంది బీఆర్ఎస్ అధిష్టానం. ఇందుకోసం కొత్తవాళ్లకి టికెట్లు ఇచ్చే ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. లేదా.. సీనియర్లకు లోక్‌సభ బాధ్యతలు అప్పగిస్తే ఎలా ఉంటుందన్న దానిపైనా ఆలోచిస్తోంది.

తుంటి ఆపరేషన్ తరువాత కేసీఆర్ కూడా లైన్‌లోకి వచ్చేశారు. నల్లగొండ సభ సూపర్ సక్సెస్ అయిందనే ఉత్సాహంతో ఉంది ఆ పార్టీ. ఓవైవు కేటీఆర్, హరీష్‌రావు నియోజకవర్గాలను చుట్టేస్తున్న వేళ, అసెంబ్లీలో ఈ ఇద్దరూ ప్రభుత్వానికి ధీటుగా సమాధానాలు చెబుతున్న వేళ.. కేసీఆర్ కూడా ఎంట్రీ ఇచ్చారు. ముఖ్యంగా లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ సెంటిమెంట్‌ను రగిల్చే వ్యూహాన్ని అనుసరిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇందులో భాగంగానే తెలంగాణ బావు అంటూ కేసీఆర్‌ను ఫోకస్ చేస్తున్నారంటూ ఓ ఉదాహరణ చూపిస్తున్నారు. మొన్న కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ బావు అనే స్లోగన్ ఒకటి హైలెట్ అయింది.

ఈ ఐదేళ్ల పాటు పార్టీని కాపాడుకోవాలంటే మెజారిటీ లోక్‌సభ సీట్లలో గెలవడం బీఆర్ఎస్‌కు చాలా ముఖ్యం. రేవు జాతీయ పార్టీ ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకెళ్లాలన్నా.. అంతా నెంబర్ గేమ్‌లోనే ఉంటుంది. అందుకే, లోక్‌సభ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ సీట్లు గెలవాలనే టార్గెట్ పెట్టుకున్నారు కేసీఆర్. మొన్నటి ఎన్నికల్లో మొత్తం 7 పార్లమెంట్ సెగ్మెంట్లలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు ఆధిక్యత కనిపించింది. అంటే, ఆ ఏడు పార్లమెంట్ స్థానాలపై గట్టిగా ఫోకస్ పెడితే కచ్చితంగా గెలవొచ్చనే భావనలో ఉందీ పార్టీ. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనన్న నినాదం ఈ రెండు పార్టీలను బాగా దెబ్బతీసింది. ఇప్పుడు ఏకంగా పొత్తు వరకు టాపిక్ వెళ్లిపోయింది. బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని బీజేపీ చాలా బలంగా చెబుతోంది. కిషన్‌రెడ్డి, కె.లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్.. వీళ్లంతా పొత్తు ఉండబోదని క్లారిటీ ఇస్తున్నారు. కానీ ఆకస్మాత్తుగా కేసీఆర్ ఢిల్లీ పర్యటన సమాచారంతో మళ్లీ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



## కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ అవినీతి పార్టీలే... : కిషన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ అవినీతి పార్టీ లేనని ఆ పార్టీలు ప్రజలను ఎలా దోచుకున్నాయో ప్రజలకు బీజేపీ విజయ సంకల్ప యాత్రలో వివరిస్తామని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్లోని నాంపల్లి బీజేపీ కార్యాలయంలో జనసందేశ్ డిజిటల్ ఎడిషన్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ సంకల్ప యాత్ర పాటలు, గోడ పత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ విజయ సంకల్ప యాత్రలను ఫిబ్రవరి 20 నుంచి మార్చి 2 వరకు నిర్వహిస్తామన్నారు. ఈ యాత్రను ఐదు క్లస్టర్లలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఐదు క్లస్టర్ల్కు ఐదు పేర్లు పెట్టారు. కొమురంభీమ్, రాజరాజేశ్వరి, భాగ్యలక్ష్మి, కాకతీయ భద్రాద్రి, కృష్ణమ్మ యాత్రలను ఐదు చోట్ల నిర్వహిస్తామన్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్, పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గాలలో జరిగే కొమురంభీమ్ యాత్ర భైంసాలోని సరస్వతీ ఆలయంలో పూజలు నిర్వహించి ప్రారంభిస్తామన్నారు. ఈ యాత్రను అస్సోం సీఎం హింతబిశ్వ శర్మ ప్రారంభిస్తారన్నారు. కరీంనగర్, జహీరాబాద్, చేవెళ్ల, మెదక్లలో నిర్వహించే రాజరాజేశ్వరి యాత్రను తాండూరులో ప్రారంభిస్తామన్నా రు. సికింద్రాబాద్,హైదరాబాద్, మల్కాజి గిరి, భువనగిరి లోక్ సభ నియోజకవర్గాలలో జరిగే భాగ్యలక్ష్మి యాత్రను గోవా సీఎం ప్రమోద్ సావంత్ భువనగిరిలో ప్రారంభించ నున్నట్లు చెప్పా రు. వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం లోక్ సభ నియోజకవర్గాల్లో జరిగే కాకతీయ భద్రాద్రి యాత్ర సమ్మక్క సారక్క జాతర కారణంగా ఆలస్యంగా ప్రారంభమవుతుందని తెలిపారు. మహబూబ్ నగర్, నాగర్ కర్నూలు, నల్గొండ పార్లమెంట్ పరిధిలో నిర్వహించే కృష్ణమ్మ విజయ సంకల్ప యాత్ర మక్తల్లోని కృష్ణ గ్రామం నుంచి ప్రారంభమవుతుందని వెల్లడించారు. దీనిని కేంద్రమంత్రి పురుషోత్తం రూపాలా ప్రారంభిస్తారని తెలిపారు.

# విశ్వ నగరిగా రాజధాని

- టెక్నాలజీని అందిపుచ్చుకుందాం
- మూసీ నదీ పరివాహక అభివృద్ధిపై
- ముఖ్యమంత్రి సమీక్ష
- అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం
- నానక్ రామ్ గూడ హెచ్ఎండీఏ కార్యాలయంలో అధికారులతో సీఎం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మూసి అభివృద్ధి ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆ దిశగా తక్షణమే కార్యాచరణ ప్రారంభించాలని కోరారు. సోమవారం ఆయన నానక్ రామ్ గూడ హెచ్ఎండిఏ కార్యాలయంలో మూసీ నది పరివాహక అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మూసీ రివర్ బౌండరీస్ లొకేషన్ స్కెచ్ తో పాటు పలు వివరాలను సీఎం అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.మూసీ అభివృద్ధి ప్రక్రియ వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు కసరత్తు పూర్తి చేయాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు.ఇందుకు ముందుగా మూసీ క్లీనింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించడం జరిగింది.నగరంలోని చారిత్రక కట్టడాలను కలుపుతూ ఉండేలా మూసీ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలన్నరు.అధికారులకు పని విభజన చేసి మూసీ నదీ పరివాహక అభివృద్ధికి చర్యలు వేగవంతం చేయాలని సీఎం సూచించడం జరిగింది. భగవంతుని సీఎం సూచించడం జరిగింది. ఉద్దేశించిన లక్ష్యాల సాధనలో రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీకి సంపూర్ణ సహకారం అందిస్తుందని ప్రకటించారు. తమ సహకారాన్ని పూర్తిగా హెచ్ఎండిఏ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ విశ్వ నగరిగా రూపుదిద్దుకునేందుకు అధికార యంత్రాంగం తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమర్థవంతులైన అధికారులతోనే ప్రభుత్వ లక్ష్యాలు సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల దావూస్ పర్యటనకు వెళ్లిన సందర్భంగా ఎదురైన అనుభవాలను ముఖ్యమంత్రి అధికారులతో పంచుకున్నారు. టెక్నాలజీని ఇతర దేశాలు ఏ విధంగా వాడుకుంటున్నవో కూడా ఆయన తెలియజేశారు .అందువల్లనే విదేశీ పర్యటనలో తాను దుబాయ్, లండన్ వంటి ప్రాంతాలలో పర్యటించి కొత్త కొత్త విషయాలు తెలుసుకున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఐఏఎస్ అధికారులు దాన కిషోర్, ఆమ్రపాలి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ను కలిసిన చిన్నజీయర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సీఎంకు ఆహ్వాన పత్రికను చిన్న జీయర్ స్వామి అందజేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లిన చిన్నజీయర్ స్వామి.. సమతా కుంభ్-2024 శ్రీ రామానుజాచార్య 108 దివ్య దేశాల ద్వితీయ బ్రహ్మోత్సవాలకు సీఎంను ఆహ్వానించారు. ఇందుకు సంబం ధించిన ఆహ్వాన పత్రికను చిన్న జీయర్ స్వామి ఆయనకు అందించారు.

# ఢిల్లీ వెళ్లిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

- బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి రేవంత్ రెడ్డి
- సీఎంతో పాటు ఢిల్లీకి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు
- లోక్ సభ ఎన్నికలు, మంత్రివర్గ విస్తరణ ఊహాగానాల నేపథ్యంలో ప్రాధాన్యత



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి బయలుదేరారు. సోమవారం సాయంత్రం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లారు. ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు ఉన్నారు. రానున్న లోక్ సభ ఎన్నికలు, తెలంగాణలో మంత్రి వర్గ విస్తరణ ఊహాగానాల నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక పలుమార్లు ఢిల్లీకి వెళ్లారు. విభజన హామీల కోసం గతంలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రులను కలిశారు. అలాగే పార్టీ వ్యవహారాలకు సంబంధించి ఏఐసీసీ అగ్రనేతలను కలిశారు.

# ముఖ్యమంత్రి బహుముఖ వ్యూహం

- గులాబీ కంచుకోటపై కన్ను
- పార్లమెంట్ ఎన్నికలపై నజర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: బీఆర్ఎస్కు కంచుకోటగా ఉన్న మెదక్లో ప్రధాన ప్రతిపక్ష పార్టీని ఓడిస్తే చావుదెబ్బ తీసినట్టే. బీఆర్ఎస్ను రాష్ట్రంలో తుడిచిపెట్టేసి కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం పెంచుకోవాలని టీపీసీసీ ప్రెసిడెంట్ , ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి భావిస్తున్నట్టు తెలుస్తున్నది. అందుకే మెదక్ లోక్ సభ సీటు కోసం కాంగ్రెస్ క్షేత్రస్థాయి కసరత్తు ప్రారంభించినట్టు సమాచారం. తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉండి తొలిసారిగా బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నది. అధికారంలో ఉన్నప్పుడు తిరుగేలేదు అన్నట్టుగా సాగిన బీఆర్ఎస్, ప్రతిపక్షానికి రాగానే బలహీనపడినట్టుగా వార్తలు వస్తున్నాయి. లోక్ సభ ఎన్నికల్లో గతంలో తరహా సీట్లు సాధించుకుంటేనే,బీఆర్ఎస్ పై ఎలాంటి అనుమానాలు రావు. లేదంటే.. ఏదో ఒక పార్టీతో పొత్తు పెట్టుకుని కింగ్ మేకర్ పాత్ర కోసం ప్రయత్నాలు చేస్తూ ఉండాలి అనే సంశయాలు, ఆందోళనలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా.. సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ను తుడిచిపెట్టాల్సిందేననే సంకల్పంతో ఉన్నట్టు తెలుస్తున్నది. బీఆర్ఎస్ను తుడిచిపెట్టేసి రాష్ట్రంలో పట్టు సంపాదించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. ప్రతిపక్షానికి పరిమితమైన బీఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు పార్టీ మారుతున్నారు. చాలా మంది కాంగ్రెస్లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు కూడా సీఎం రేవంత్ రెడ్డిని కలవడం ఇటీవలే చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. అయితే లోక్ సభ ఎన్నికలు ముగిసిన తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్లోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఇకపోతే పలు సర్వేలు కూడా బీఆర్ఎస్కు సానుకూల వాతావరణం లేదని తేల్చి చెబుతున్నట్టు సమాచారం. బీఆర్ఎస్ అగ్రనాయకులు కేసీఆర్, హరీశ్ రావుల ఎమ్మెల్యే స్థానాలున్న మెదక్ లోక్ సభ సీటుపై ఆశలు ఎక్కువే ఉన్నాయి. మొన్నటి వరకు కొత్త ప్రభాకర్ రెడ్డి ఈ లోక్ సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. 2019లో 3.16 లక్షల ఓట్ల మెజార్టీతో ప్రభాకర్ గెలిచారు. బీఆర్ఎస్కు కంచుకోటగా ఈ సీటు ఉన్నది. మిగిలిన లోక్ సభ సీట్లల్లోకెల్లా బీఆర్ఎస్కు ఈ స్థానంలో బలం ఎక్కువ. అందుకే రేవంత్ రెడ్డి ఈ సీటును కూడా కాంగ్రెస్ గెలిచేసుకుని బీఆర్ఎస్ను చావుదెబ్బ తీయాలని ప్లాన్ వేస్తున్నట్టు తెలుస్తున్నది.సంగారెడ్డి, పటాన్చెరు, నర్సాపూర్, మెదక్, గజ్వేల్, సిద్దిపేట్, దుబ్బాక అసెంబ్లీ సెగ్మెంట్లు మెదక్ పార్లమెంటు స్థానం పరిధిలోకి వస్తాయి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లోనూ మొత్తం ఏడు నియోజకవర్గాల్లో ఆరు బీఆర్ఎస్ గెలుచుకుంది.

## శివాజీ చరిత్రను బీజేపీ వక్రీకరించింది

### సీపీఐ నారాయణ హాట్ కామెంట్స్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంత్రి వేడుకలను బీజేపీ, సీపీఐ నేతలు పోటాపోటీగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల సందర్భంగా కమలం నేతలపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీపీఐ కార్యాలయంలో సోమవారం శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కే.నారాయణ, పలువురు నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. శివాజీని రాజకీయంగా బీజేపీ వాడుకుంటోందని మండిపడ్డారు. బీజేపీ రాజకీయం కోసం శివాజీని హిందూ మతోన్మాదిని చేసిందని అన్నారు.శివాజీ చరిత్రను బీజేపీ వక్రీకరించిందని విరుచుకుపడ్డారు. ఆయన లౌకిక వాది అని చెప్పారు. మోదీ క్యాబినెట్లో ముస్లింలకు చోటు లేదని.. ఆనాడే శివాజీ సైన్యంలో ముస్లింలకు చోటు కల్పించారని చెప్పారు. శివాజీ జీవితంపై గోవింద్ పన్సారే అనే కమ్యూనిస్టు పుస్తకం రాస్తే.. అతడిని చంపేశారని ధ్వజమెత్తారు. బీజేపీకు వ్యతిరేకంగా ఉన్న వారిపై దాడులు చేస్తున్నారని.. కేసులు పెడుతున్నారని సీపీఐ నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్ నేతలు జైలుకు వెళ్లడం ఖాయం

- రాచరికాన్ని తలపించేలా గత బీఆర్ఎస్ పాలన
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రాజరికాన్ని తలపించేలా గత బీఆర్ఎస్ పాలన సాగిందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం నాడు ఆయన గాంధీభవన్లో మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ 70 రోజుల పాలనపై ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ నియంతలా ప్రగతి భవన్ నుంచి పాలన సాగించారని.. నేడు అదే ప్రజా భవన్గా మారిందని తెలిపారు. గత ప్రభుత్వంలో అన్ని శాఖల్లో అవినీతి జరిగిందని అన్నారు . 70 రోజుల్లో మూడు శ్వేతపత్రాలు ఇచ్చామని అన్నారు. రూ. లక్ష 25 వేల కోట్లను గత కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరంపై వెచ్చించిందని తెలిపారు. ప్రజా సొమ్మును వారు దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్లు ఆగమయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కు చెదరలేదన్నారు. తాబేదార్లుగా ఉన్న వారికే కాంట్రాక్టులు ఇచ్చారని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని గులాబీ నేతలు మోసం చేశారని ధ్వజమెత్తారు. 2 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు 30 వేల ఉద్యోగాలు ఇచ్చిందని అన్నారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలిస్తామని స్పష్టం చేశారు. దక్షిణ తెలంగాణకు అన్యాయం జరుగుతోందని మరోసారి గులాబీ నేతలు ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ఖజానాను పూర్తిగా ఖాళీ చేశారని విమర్శించారు. జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేకుండా చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు పసలేని మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. శ్వేతపత్రాలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించిందని తెలిపారు. ప్రజలు కోరుకునే విధంగా అవినీతిని బయటకు తీసుకొస్తామని హెచ్చరించారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు కూడా బయట ఉండరని.. జైలుకు పోతారని హెచ్చరించారు. అధికారులు కూడా కేసీఆర్ కుటుంబం చెప్పినట్లుగా పనులు చేశారని అన్నారు. వాళ్లు కూడా లోపలికి పోవాల్సిందేనని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనపై చర్చ జరుగుతుందని.. ఈ పర్యటనపై తనకు ఇంకా సమాచారం ఇవ్వలేదని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

# నేటి నుంచి బీజేపీ ఎన్నికల శంఖారావం

- విజయసంకల్పం పేరిట రథ యాత్రలు
- చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయం వద్ద కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలతో ఆరంభం
- గతంలో గెలిచిన చోట్ల సీట్లు చేజారిపోకుండా మళ్లీ హిందూ కార్డు ప్రయోగం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో తెలంగాణలో బీజేపీ సైతం ప్రచార కార్యక్రమాలు ప్రారంభించింది. ఇప్పటి నుంచి జనంలోకి వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. తమకు తొలి నుంచీ కలిసొచ్చే హిందూ ఓటు బ్యాంకును సంఘటితం చేసేందుకు బీజేపీ రథయాత్రలకు శ్రీకారం చుట్టింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో సీట్లు రాకపోవడంతో ఈసారి లోక్ సభ ఎన్నికలపై ప్రత్యేకంగా కమలం పార్టీ దృష్టి సారించింది. కొత్త సీట్ల సంగతి ఎలా ఉన్నా...గతంలో గెలిచిన చోట్ల సీట్లు చేజారిపోకుండా హిందూకార్డును ప్రయోగిస్తోంది. ఎన్నికలు వచ్చాయంటే హిందూఓట్లకు ఎరవేయడంలో బీజేపీ ఎప్పుడూ ముందుంటుంది. గతంలో ఆపార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన అద్వానీ దేశవ్యాప్తంగా రథయాత్ర చేపట్టి..తొలిసారి ఆ పార్టీని ఢిల్లీ గద్దెనెక్కించారు. ఇప్పుడు తెలంగాణ లోనూ కమలం పార్టీ అదే ఫార్ములా ప్రయోగిస్తోంది. ఈనెల 20 నుంచి తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ రథయాత్రలకు శ్రీకారం చుట్టింది. నేడు చార్మినార్ భాగ్యలక్ష్మీ ఆలయం లో ప్రచార వాహనాలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పూజలు చేసి ప్రారంభించనున్నారు.

5 క్లస్టర్లుగా 16 ఎంపీ సెగ్మెంట్లలో జరిగే ఈ రథయాత్రలో బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, కేంద్రమంత్రులు పాల్గొననున్నారు. ఎంపీ సీట్లపై కన్ను కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడంపై కన్నేసిన బీజేపీ దేశవ్యాప్తంగా ఎంపీసీట్లు గెలవడమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. పైగా ఎన్డీఏ 400 సీట్లు గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈక్రమంలో ఎట్టిపరిస్థితుల్లోనూ తెలంగాణలో పది ఎంపీ సీట్లు గెలుచుకోవాలని బీజేపీ కేంద్ర అధినాయకత్వం రాష్ట్ర నేతలను ఆదేశించింది. అందులో భాగంగానే విజయ సంకల్ప రథయాత్రలకు ఆ పార్టీ శ్రీకారం చుడుతోంది.

ఈ నెల 20 నుంచి నాలుగు చోట్ల నుంచి ఈ రథయాత్రల ద్వారా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ఈ యాత్రలు మార్చి 1న ముగించేలా ఏర్పాట్లు చేశారు. చార్మినార్ భాగ్యలక్ష్మీ దేవాలయం వద్ద జరిగే ప్రచార రథాల పూజా కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డితోపాటు ఎంపీలు బండి సంజయ్, లక్ష్మణ్, ఈటెల రాజేందర్ సహా పార్టీ ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు. క్లస్టర్ల విభజన హైదరాబాద్ మినహాయించి 16 ఎంపీ స్థానాలను ఐదు క్లస్టర్లుగా రాష్ట్రాన్ని విభజించారు. ఒక్కో క్లస్టర్ పరిధిలో మూడు నుంచి నాలుగు ఎంపీ స్థానాలు ఉండనున్నాయి. ఈ ఐదు క్లస్టర్లకు తెలంగాణలోని చారిత్రక ప్రదేశాల పేర్లు పెట్టారు. భాగ్యలక్ష్మీ క్లస్టర్: ఈ కస్టర్ పరిధిలో మూడు ఎంపీ సెగ్మెంట్లు రానున్నారు. రేవు భువనగిరిలో ప్రారంభం కానున్న రథయాత్ర 21 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ హైదరాబాద్ లోయాత్ర ముగియనుంది.

## బీఆర్ఎస్ ఒక చచ్చిన పాము : డా.లక్ష్మణ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్తో తమ పార్టీకి పొత్తుండదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఒక చచ్చిన పాము అని.. బీఆర్ఎస్ ఇక మీదట బతికి బట్టకట్టే పరిస్థితుల్లో లేదన్నారు. తెలంగాణలోని 17 లోక్సభ స్థానాల్లోనూ పోటీ చేస్తామన్నారు. తమ పార్టీకి10 సీట్లు, 35శాతం ఓట్లు వస్తాయన్నారు. ఏపీలో పవన్ కల్యాణ్ తో పొత్తు ఉందన్నారు. టీడీపీతో పొత్తు విషయంలో అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందన్నారు.లోక్సభ ఎన్నికలు మహాభారత యుద్ధం లాంటివని లక్ష్మణ్ తెలిపారు. ఇండియా కూటమి ఒక కౌరవ సైన్యమని.. రాహుల్ గాంధీ భారత్ జోడో బదులుగా.. కాంగ్రెస్ జోడో చేపడితే బాగుంటుందని లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. కుటుంబ పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ అవినీతి పట్ల ప్రజలు విసిగి పోయారన్నారు. కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపించిందన్నారు. ఆరు గ్యారంటీల కోసం నిధులు ఎక్కడి నుంచి తెస్తారని లక్ష్మణ్ ప్రశ్నించారు.

## చిల్లర రాజకీయాలు చేయడం సరియైంది కాదు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డికి బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన సవాలు విసిరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డిపై పోటీకి తాను సిద్ధమని అన్నారు. రాజకీయంగా తనను ఎదుర్కొలేకనే జీవన్ రెడ్డి సోదరుడు తనపై కరపత్రాలు పంపిణీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవన్ రెడ్డి నాకు తండ్రి సమానుడు. ఆయన ఎదురుపడిన ప్రతిసారి వంగి ఆశీర్వాదం తీసుకుంటాను. సీనియర్ నేతగా ఉండి చిల్లర రాజకీయాలు చేయడం సరైంది కాదు. జగిత్యాలలో బీజేపీ బలపడుతుండడాన్ని జీవన్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారు. 2014 నుంచి ఇదే తనకు చివరి ఎన్నికలని జీవన్ రెడ్డి చెబుతున్నారు. జీవన్ రెడ్డితో రాజకీయంగా కొట్లాడటానికి నేను సిద్ధం అని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. లోక్సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణలో పార్టీలు, నేతల మధ్య పరస్పర మాటల దాడి పెరుగుతున్న విషయం తెలిసిందే.

## జీవో నంబర్ 3తో మహిళా అభ్యర్థులకు తీవ్ర నష్టం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్ర ప్రభుత్వం టీఎస్పీఎస్సీలో మార్పుల కోసం ఒక మెమో తీసుకువచ్చిందని... ఫిబ్రవరి 10 వ తేదీన జీవో నంబర్ 3ను విడుదల చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. జీవో నెంబర్ 3 తో మహిళలకు ఇస్తున్న 33.3 శాతం రిజర్వేషన్లు కోల్పోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రోస్టర్ పాయింట్లో రిజర్వేషన్లు రద్దు చేస్తున్నట్లు జీవోలో చెప్పిందని అన్నారు. ప్రభుత్వం రోస్టర్ పాయింట్ రిజర్వేషన్లు రద్దు చేయడం వలన బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళా అభ్యర్థులకు నష్టం జరుగుతోందన్నారు. మహిళా అభ్యర్థులు తమ ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. రోస్టర్ విధానం ఎత్తివేయడం ద్వారా మహిళా అభ్యర్థుల ఉద్యోగాలను పురుషులతో నింపే అవకాశం ఉందన్నారు.ప్రతి డిపార్ట్మెంట్లో 16 లేదా 20 ఉద్యోగాలు ఉంటేనే మహిళా అభ్యర్థులకు ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. మారిన నిబంధనల మేరకు మల్టీజోన్ 1లో మహిళలకు గ్రూప్ 1లో మూడు ఉద్యోగాలు మాత్రమే వస్తాయన్నారు. తెలంగాణ హైకోర్టు రోస్టర్ విధానంలో నవంబర్ 2022లో తీర్పు ఇచ్చిందన్నారు. కానీ కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు హైకోర్టుకు వెళ్లి పాత విధానాన్ని కొనసాగించారన్నారు. కాంగ్రెస్ ఇస్తామన్న 2 లక్షల ఉద్యోగాల్లో మహిళలకు 66వేల ఉద్యోగాలు రావాలన్నారు. రేవంత్ రెడ్డి రాజకీయాలపై పెట్టిన శ్రద్ధ రోస్టర్ విధానంపై పెడితే మహిళలకు ఇబ్బంది వచ్చేది కాదన్నారు. ప్రభుత్వం వెంటనే జీవో నంబర్ 3 ను రద్దు చేయాలని.. ఈ విషయంపై సోనియాగాంధీకి లేఖ రాస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో మహిళల ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు అన్యాయం జరుగుతోందని కవిత వ్యాఖ్యలు చేశారు.

### నాలుగు రోజుల్లో మేడారం జాతరకు

## 2 కోట్ల మంది భక్తులు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు జరుగనున్న శ్రీ సమ్మక్క, సారలమ్మ మేడారం జాతరకు అన్ని వసతులు కల్పించామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి అన్నారు. సోమవారం వనదేవతలను దర్శించుకొని సహచర మంత్రులు సీతక్క, కొండా సురేఖతో కలిసి మేడారం జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భక్తుల రద్దీకి అనుగుణంగా మేడారం జాతరకు ఎక్కువ బస్సులు కేటాయిం చామన్నారు. ఇప్పటిరకు 17 కోట్ల మంది మహిళలు జీరో టికెట్తో బస్సుల్లో ప్రయా ణించారని చెప్పారు. నాలుగు రోజుల్లో 2 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేశారు. మేడారం జాతర వివరాలు ఎప్పటికప్పుడు సేకరిస్తూ బడ్జెట్ కేటాయిస్తున్నామని పేర్కొన్నారు.

### ఆధార్ ఉంటేనే ఉచిత విద్యుత్ లభ్యం

## తెలంగాణ గృహజ్యోతి పథకం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః గృహజ్యోతి లబ్ధిదారులు తప్పనిసరిగా ఆధార్ ధ్రువీకరణ చేయించుకోవాలని తెలంగాణ విద్యుత్ శాఖ తేల్చి చెప్పింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ ను జారీ చేసింది. బయోమెట్రిక్ విధానంలో ఈ వ్యాలిడేషన్ పూర్తి చేస్తేనే ఉచిత కరెంట్ పథకంలో పేర్లు నమోదవుతాయని తెలిపింది. ఆధార్ వేరిఫికెషన్ ప్రాసెస్ లో డిస్కంలు చేపట్టాలని విద్యుత్ శాఖ తన ప్రకటనలో ఆదేశించింది. లబ్ధిదారులు తమ పేర్లు నమోదు చేసుకునేందుకు ఇంటి కరెంట్ కనెక్షన్ ఎవరి పేరు మీద ఉందో వారి ఆధార్ను సిబ్బందికి తెలపాలి. ఎవరికైనా ఆధార్ లేకపోతే వెంటనే తీసుకొని ఆ తక్షణం దరఖాస్తు చేసుకుని, ఆ ప్రూఫ్ చూపించాలి. అయితే ఆధార్ జారీ అయ్యేవరకూ ఇతర గుర్తింపు కార్డులను వినియోగించవచ్చు. బ్యాంకు, పోస్టాఫీసు పాస్బుక్లో ఖాతాదారుడి ఫొటోతో ఉన్న జిరాక్స్, పాన్కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, ఉపాధి హామీ పథకం గుర్తింపు కార్డు, కిసాన్ పాస్బుక్, డ్రైవింగ్ లైసెన్స్, రేషన్ కార్డు, ఎవరైనా గెజిటెడ్ అధికారి, ఎమ్మార్వో ఇచ్చిన ధ్రువీకరణ పత్రం వంటి వాటిల్లో ఏదైనా విద్యుత్ సిబ్బందికి చూపి పేర్లు నమోదు చేసుకోవాలి. బయోమెట్రిక్ వ్యాలిడెషన్ లో భాగంగా వేలిముద్ర లేకుంటే కనురెప్పలను స్కాన్ చేయాలని విద్యుత్ శాఖ తన ఆదేశాల్లో తెలిపింది. డిస్కంలే ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని సూచించింది. పరికరాలు పనిచేయకపోతే ఆధార్ నంబర్ను నమోదు చేయగానే దాని యజమాని సెల్ఫోన్కు వచ్చే ఓటీపీ ద్వారా ధ్రువీకరించాలని చెప్పింది. అది కాకపోతే, ఆధార్ కార్డుపై ఉండే క్యూఆర్కోడ్ను స్కాన్ చేసి వివరాలు తెలుసుకోవాలని మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ పథకం అమలు కోసం ఎప్పటికప్పుడు జారీ చేసే ఉత్తర్వుల్లోని నిబంధనల మేరకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిస్కంలను విద్యుత్ శాఖ ఆదేశించింది.

## మంత్రి కొండా సురేఖకు డెంగ్యూ జ్వరం

### ఇంటి నుంచే కార్యక్రమాల పర్యవేక్షణ



తెలంగాణ బ్యూరోప్రతినిధి: అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొంటున్న సమయంలో మంత్రి జ్వరం బారిన పడ్డారు. దీంతో మంత్రిత్వశాఖల పరిధిలోని కార్యక్రమాలను ఇంటి నుంచే పర్యవేక్షిస్తున్నారు. అయితే గత ఐదు రోజులుగా జ్వరం తగ్గకపోవడంతో వైద్యులు పలు వైద్య పరీక్షలు చేయగా.. డెంగ్యూ పాజిటివ్గా నిర్ధరణ అయ్యింది. ప్రస్తుతం హైదరాబాద్లోని తన నివాసంలో వైద్యుల పర్యవేక్షణలో మంత్రి చికిత్స తీసుకుంటున్నారు. జ్వరంలో ఉండి కూడా మంత్రి రోజువారి కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. మేడారం జాతర పనుల పురోగతిని, ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకుంటూ.. అవసరమైన సూచనలు చేస్తున్నారు. మరో రెండు మూడు రోజుల్లో కోలుకొని, పునరుత్తేజంతో మేడారం సమ్మక్క సారక్క జాతరలో మంత్రి కొండాసురేఖ పాల్గొననున్నారు.

సూర్య
విజయవాడ
మంగళవారం
20 ఫిబ్రవరి 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

సాంప్రదాయ మానవీయ శాస్త్రాల పరిశోధనలు, లోతైన అధ్యయనాల్లో డిజిటల్ టెక్నాలజీని వాడుకోవడాన్ని 'డిజిటల్ మానవీయశాస్త్రం' లేదా 'డిజిటల్ హుమానిటీస్'గా అర్థం చేసుకోవాలి. డిజిటల్ వనరులను ఉపయోగించి హుమానిటీస్ విభాగాలను అధ్యయనం చేయడంతో పాటు పలు విభాగాల సహకారంతో పరిశోధనలు, బోధనలు, ముద్రణలు చేయడాన్ని "డిజిటల్ హుమానిటీస్"గా నిర్వచిస్తారు. హుమానిటీస్ పరిజ్ఞాన పరిధి పుస్తకాల ముద్రణ, పంపిణీలను దాటి విస్తృతం కావడానికి నేటి ఆధునిక శాస్త్రసాంకేతిక విప్లవం డిజిటల్ హుమానిటీస్ రూపంలో తోడవడం గత కొన్ని ఏండ్లుగా జరుగుతూ వస్తున్నది. హుమానిటీస్ పరిశోధనలతో బోధనలో నవ్య విప్లవాత్మక మార్పులు చోటు చేసుకోవడంతో సాంస్కృతిక వారసత్వం, డిజిటల్ సంస్కృతులు ప్రభావితం అవుతున్నాయి. మానవీయ శాస్త్ర పరిశోధనలు, లోతైన అధ్యయనాల్లో టెక్నాలజీ దూరి పోవడంతో హుమానిటీస్ విభాగాలు నూతన రూపాలను సంతరించుకుంటున్నాయి. హుమానిటీస్ డాటా వివరాలను కంప్యూటర్ అనువర్తనాలతో అధ్యయనాలు, విశ్లేషణలు, పరిశోధనలు, బోధనలు, శోధనలు చేయడానికి డిజిటల్ ఈ–టెక్నాలజీ దోహదపడుతూ మరో నూతన డిజిటల్ హుమానిటీస్ రంగం ప్రారంభమైందని గమనించాలి.

1946లో రాబర్ట్ బూసా (డిజిటల్ హుమానిటీస్ పితామహుడు, ఫాదర్ ఆఫ్ డిజిటల్ హుమానిటీస్) ప్రారంభించిన డిజిటల్ హుమానిటీస్ లేదా హుమానిటీస్ కంప్యూటింగ్ క్షేత్రంలో దినదినం ప్రాచు ర్యాన్ని పొంది నేడు హుమానిటీస్ బోధన, పరిశోధన, అధ్యయన రంగాలు పెను మార్పులకు శ్రీకా రం చుడుతున్నాయి. భాషలు, చరిత్ర, మతపరమైన అధ్యయనాలు, ఫిలాసఫీ, ఆర్ట్, హిస్టరీ, న్యాయ శాస్త్రం, అంతర్జాతీయ

## 'డిజిటల్ హుమానిటీస్'కు పెరుగుతున్న ఆదరణ

సంబంధాలు, లింగ – మహిళా అధ్యయనాలు, కళలు, సంగీతం, ఆధునిక భాషలు, సాహిత్యం లాంటి విభాగాలు డిజిటల్ హుమానిటీస్ పరిధిలో అధ్యయనం చేయబడు తున్నాయి. హుమానిటీస్ సమాచార సేకరణ, విశ్లేషణ, డాటా విశ్లేషణ, డిజిటల్ సమాచార ప్రక్రియ లను డిజిటల్ హుమానిటీస్ చర్చిస్తుంది. డిజిటల్ టెక్నాలజీ, కల్చర్‌లను అనుసంధానం చేయడాన్ని డిజిటల్ హుమానిటీస్ విభాగంగా పేర్కొన వచ్చును. నేడు కృత్రిమ మేధ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రయోగించి విజువల్ ఆర్ట్, మ్యూజిక్‌లను విశ్లేషించే పరిశోధనలు ప్రాధాన్యాన్ని సంతరించుకుం టున్నాయి.

డిజిటల్ హుమానిటీస్ అధ్యయనానికి పలు విశ్వవిద్యాలయాలు డిగ్రీ, పిజీ కోర్సులు అమలులోకి తేవడం జరిగింది. డిజిటల్ హుమానిటీస్ పట్టాలు పొందిన యువతకు డిజిటల్ క్యూరేటర్స్, పరిశోధన రంగాలు, బోధన రంగాలు, సాంకేతిక సమాచారాల రంగాలు, డాటా సైంటిస్టులు, వెబ్ డిజైనింగ్, గేమ్ డిజైనింగ్, సమాచార ఆర్కిటెక్ట్స్ రంగాల్లో ఆకర్షణీయ ఉద్యోగాలు వెలువడుతున్నాయి. మానవీయ శాస్త్ర డాటా విశ్లేషణ, సామాజిక మాధ్యమాలు, సౌండ్, వెబ్ అండ్ ఇమేజ్ ఆర్కీవ్స్ విభాగాలను అర్థం చేసుకోవడానికి డిజిటల్ హుమానిటీస్ తోడ్పడుతున్నది. డిజిటల్ హుమా నిటీస్ విభాగపు ఆసక్తికర అనువర్తనాల్లో పెలాజియోస్ కామన్స్, టోపోస్ టెక్ట్స్, మ్యాపింగ్ జూవిష్ యల్‌ఏ, విజ్యువలైజింగ్ పాలిటిక్స్, యన్‌వైయూ స్మార్ట్ సిటీస్ లాంటి ఆధునిక ప్రయోజనాలు వస్తాయి.

సాంప్రదాయ మానవీయ శాస్త్రానికి టెక్నాలజీ రంగులు అద్దడంతో శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాల నూతన దృక్కోణం పూర్తిగా మారిపోయింది. ఆధునిక హుమానిటీస్ అధ్యయ నం డిజిటల్ వెలుగులు సోకేసరికి డిజిటల్ హుమానిటీస్ అనబడే నూతన అధ్యయన గవా క్షాలు తెరుచుకొని అభిరుచి కలిగిన యువతను ఆకర్షిస్తున్నది. డిజిటల్ హుమానిటీస్ విభాగంలో యూజీ, పీజీ కోర్సులు పూర్తి చేసిన యువతకు నేడు పలు కొత్త ఉద్యోగ దారులు తెరుచుకొని అర్హులను ఆహ్వానిస్తున్నాయి. టెక్నికల్ రైటర్స్, డాటా జర్నలిస్ట్ లాంటి నూతన ఉద్యోగ మార్గాలు వెలిసాయి. హుమానిటీస్ రంగంలో పరిశోధనలు కొత్త పుంతలు తొక్కడా నికి 'హుమానిటీస్ కంప్యూటింగ్' వైపు చూస్తున్నారు. డిజిటల్ హుమానిటీస్ కోర్సులు పూర్తి చేసిన యువతకు 'ప్రాక్టికల్ హార్డ్ స్కిల్స్' పట్ల పట్టు సాధించిన వారికి ఉద్యోగ అవకాశాలు సులభమవుతున్నాయి. అనేక యూనివర్సిటీలు పలు రకాల డిజిటల్ హుమానిటీస్ కోర్సులు ప్రారంభించడం, ఈ రంగంలో నైపుణ్యత సాధించిన యువతకు సరైన ఆకర్షణీయ వేతనాలతో ఉద్యోగాలు కల్పించడం నేడు జరుగుతున్నది.

సాంప్రదాయ మానవీయ శాస్త్రం, కంప్యూటర్ టెక్నాలజీ లేదా డిజిటల్ టెక్నాలజీల కలయిక తో ఉత్పన్నమైన నవ్య విభాగంగా 'డిజిటల్ హుమానిటీస్' రంగం రేపటి మానవీయ శాస్త్రా నికి ఆధునిక హంగులు చేకూర్చుతున్నదని గమనిస్తూ విశ్వవిద్యాలయ యువత ఆ రంగంలో ఉన్నత విద్యను అభ్యసించి, పరిశోధనా రంగంలో లేదా సంబంధిత ఉద్యోగాల్లో స్థిరపడడానికి కృషి చేయాలని కోరుకుందాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ప్రతిష్టాత్మకంగా మారిన ఎంపీ ఎన్నికలు

విద్య వెంకట్
తెలంగాణ బ్యూరో - 9391618181

■ అధికార మార్పిడితో ఉత్సాహంలో ఉన్న కాంగ్రెస్ ■ అత్యధిక పార్లమెంటు సీట్ల లక్ష్యంగా ముందుకు కాంగ్రెస్
■ మోడీపై ఆశలతో ముందుకు వెళుతున్న బిజెపి ■ కేంద్ర పథకాలు, హిందుత్వ ఎజెండాయే ప్రధానాంశం
■ మేడిగడ్డ కుంగుబాటుతో డీలాపడ్డ బీఆర్ఎస్ ■ నల్గొండ సభ వేదికగా కాంగ్రెస్ పై విమర్శనాస్త్రాలు
■ కాంగ్రెస్ ను విమర్శిస్తూ నాయకులను పోగొట్టుకుంటున్న బీఆర్ఎస్

పార్లమెంట్ ఎన్నికలను ప్రధాన రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు కీలక దశలో ఉన్నాయి. అసలు గేమ్ లోక్ సభ ఎన్నికల్లో కనిపిస్తుందని చెప్పుకోవాల్సి ఉంటుంది. తెలంగాణలో మళ్లీ కేసీఆర్ క్రియాశీలమైతే అప్పుడు పరిస్థితి వేరుగా ఉంటుంది. రేవంత్ రెడ్డి ఎంత అగ్రెసివ్ గా కనిపించినా లోక్ సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని డిఫెన్స్ ఆడుతున్నారనే చెప్పక తప్పదు. తెలంగాణ రాజకీయాలకు వచ్చే ఆరు నెలలు కీలకమా. పొరుగున ఉన్న కర్ణాటక పరిస్థితి కూడా అంతేనా. నల్లగొండ బహిరంగ సభతో కేసీఆర్ యాక్టివ్ అవుతున్న వేళ సీఎం రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టడం ఖాయమా. రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ను గద్దె దించాలని బీజేపీ కంకణం కట్టుకుని బీఆర్ఎస్ తో చేతులు కలిపితే పరిస్థితి ఏమిటన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది. పైగా ఇప్పుడు బీఆర్ఎస్ నుంచి వలసలను ఆపుకోవాల్సిన అనివార్యత కేసీఆర్ కు ఉందని చెప్పక తప్పదు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి రెండు నెలలు దాటిందో లేదో బీఆర్ఎస్ నేతలంతా హస్తం పార్టీకి క్యూ కడుతున్నారు. మున్సిపాలిటీల్లో అవిశ్వాస తీర్మానాలతో కౌన్సిలర్లు కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా పక్క చూపులు చూస్తున్నారు. మెదక్ జిల్లాకు చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డితో విడిగా సమావేశమయ్యారు. ఢిల్లీ వేదికగా టిఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు నేతకాని వెంకటేష్ బీఆర్ఎస్ కు చేయ్యిచ్చి హస్తం పార్టీలో చేరిపోయారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఆయన సతీమణి జిల్లా పరిషత్తు చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, ఆయన కోడలు జిల్లా పరిషత్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. అదేవిధంగా జిహెచ్ఎంసి మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, ఆయన సతీమణి కార్పొరేటర్ శ్రీదేవి, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ లు ఐతం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. టిఆర్ఎస్ కార్మిక నాయకుడు ఆర్ చలపతిరావు సైతం తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిపోయారు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నియోజకవర్గం సమస్యలు చర్చించడానికి వెళ్లామని చెప్పుకున్నారు. మరోవైపు అసెంబ్లీ వేదికగా రంగారెడ్డి నీటి సమస్యపై చర్చ జరిగిన సందర్భంగా మాజీ మంత్రి చేవెళ్ల చెల్లెమ్మ సబితా ఇంద్రారెడ్డి చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ తాను ఏ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించినప్పటికీ చేవెళ్ల ప్రజలు ప్రధానమని వారి అవసరాలకు ముందుంటానని చెప్పకనే చెప్పినట్లు కాంగ్రెస్ పార్టీతో పాత అనుబంధాన్ని కొనసాగించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే భారత రాష్ట్ర సమితికి చెందిన పలు మున్సిపాలిటీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు, మున్సిపల్ కార్పొరేషన్ లు, అవిశ్వాస తీర్మానం పేరిట అధికారం బదిలీ అయినట్లు కాంగ్రెస్ పార్టీ ఖాతాలో చేరారు. వాటి ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ కు గండి కొట్టి కాంగ్రెస్ కు మేలు చేసే విధంగా కనిపిస్తోంది. మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య కూడా బీఆర్ఎస్ కు రాజీనామా చేశారు. కేటీఆర్ కు ఎంతో సన్నిహితుడిగా మెలిగిన హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ సైతం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యి సంచలనం సృష్టించారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ రంగంలోకి దిగి నల్లగొండ సభ ద్వారా పార్టీ కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపేందుకు ప్రయత్నించారు. ఇది ఒక కోణం మాత్రమే. బొటాబొటీ మెజార్టీ ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని టార్గెట్ చేసుకోవడం రెండో కోణం.



కేసీఆర్ యాక్టివ్ అవుతున్నారు. అవ్వాలి కూడా. బీఆర్ఎస్ ను కాపాడుకోవాలన్నా, పార్టీని బలోపేతం చేయాలన్నా కేసీఆర్ యాక్టివ్ గా ఉండాలి. కేసీఆర్ మార్కు రాజకీయాలతోనే బీఆర్ఎస్ ను నిల బెట్టుకోవడం సాధ్యపడుతుంది. ఈ క్రమంలో మరో రెండు నెలల లోపే జరిగే లోక్ సభ ఎన్నికలు పార్టీకి పరీక్షా సమయం అవుతున్నాయి. తెలంగాణ రాజకీయాలను కూడా ఆ ఎన్నికలు మలుపు తిప్పే అవకాశం ఉంది. రాష్ట్రంలో 17 లోక్ సభా స్థానాలుండగా ఎంఐఎం గెలిచే హైదరాబాద్ వదిలేస్తే మిలిగిన 16లో ఎవరికెన్ని వస్తాయన్న చర్చ జరుగుతోంది. తాజా సర్వేల ప్రకారం బీఆర్ఎస్ కు నాలుగు నుంచి ఆరు స్థానాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. కాంగ్రెస్ కు ఆరు నుంచి ఎనిమిది, బీజేపీకి రెండు నుంచి మూడు స్థానాలు వచ్చే వీలుంది. అయితే లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని నమోదు చేసుకోలేని పక్షంలో రేవంత్ రెడ్డి నాయకత్వానికి గండి పడే ప్రమాదం ఉందని ఒక టాక్. పార్టీలోనూ, బయట ప్రత్యర్థులు బాగా యాక్టివ్ అయిపోయి ముప్పేట దాడి మొదలు పెడతారు. అందులోనూ మళ్లీ కేంద్రంలో బీజేపీ అధికారానికి వస్తుందని తేలిపోయింది. కాస్త బోటాబొటీ మెజార్టీ ఉన్న ప్రభుత్వాలను అస్థిర పరచడం బీజేపీకి మొదటి నుంచి ఉన్న విద్యే. అందులోనూ రేవంత్ మీద కసితో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో బీజేపీకి సహకరించే వీలుంటుంది. దక్షిణాదిన బీజేపీకి ఎక్కువ లోక్ సభా స్థానాలు వచ్చేదీ కర్ణాటకలో నేనని సర్వేలు తేల్చాయి. అక్కడ అధికారం కోల్పోయిన బాధ బీజేపీకి ఉంది. లోక్ సభ ఎన్నికల తర్వాత కర్ణాటకపై ఆ పార్టీ ఫోకస్ పెడుతుందని బహిరంగంగా చెప్పుకుంటున్నారు. దానితో పాటు పొరుగున ఉన్న తెలంగాణను కూడా ఒక పట్టుపడితే తప్పేముందని కమలనాథులు ప్రశ్నించుకుంటున్నారు. బీఆర్ఎస్ వేవ్ లెంత్ కూడా అదే కావడంతో శత్రువుకు శత్రువు మన మిత్రుడన్న కాన్సెప్ట్ ఇప్పుడు దక్షిణాది రాజకీయాల్లో బాగా వినిపిస్తోంది.

బీజేపీ తలచుకుంటే కర్ణాటకలో కొందరు ఎమ్మెల్యేలను బయటకు లాగడం కష్టమేమీ కాదు. మహారాష్ట్రలో ఏక్ నాథ్ షిండేను సీఎం చేసినట్లుగా కాంగ్రెస్ లో ఒకరిని బయటకు తెచ్చి.. తమ వైపుకు తిప్పుకోవచ్చు. అసలే కర్ణాటక కాంగ్రెస్ లో మంత్రి పదవులు రాని వాళ్లు, సీఎం పదవికి గాలం వేసిన వాళ్లు సిద్దరామయ్య పట్ల తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ నుంచి ఎమ్మెల్యేల వరకు అందరూ ఛాన్స్ వస్తే ఏదోకటి చేసేయ్యాలను కుంటున్నారు. అలా ఎదురుచూస్తున్న వారికి బీజేపీ ఆశాకిరణవుతుంది. బీజేపీకి కావాల్సింది కూడా వారిని కలుపుకుపోవడమేనని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తెలంగాణ కూడా కర్ణాటకలాగే తయారు కావచ్చు. ఇక్కడి 119 అసెంబ్లీ స్థానాల్లో కనీస మెజార్టీకి 60 సీట్లు రావాల్సి ఉండగా, కాంగ్రెస్ పార్టీకి 64 వచ్చాయి. అంటే కనీస మెజార్టీ కంటే కేవలం నాలుగు స్థానాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రత్యర్థి బీఆర్ఎస్ కు 39 స్థానాలు దక్కాయి. అంటే కాంగ్రెస్ లో చిన్నపాటి తిరుగుబాటు జరిగినా ఆ గ్రూపుకు బీఆర్ఎస్ తో పాటు ఎనిమిది మంది సభ్యులున్న బీజేపీ తోడయ్యే వీలుంటుంది. కాంగ్రెస్ లో మొదటి నుంచి ఉన్న భట్టి విక్రమార్క, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జగ్గారెడ్డి లాంటి వాళ్లని కాదని తర్వాత ఎప్పుడో వచ్చిన రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అధిష్ఠానం సీఎం పదవి ఇవ్వడంతో వాళ్లంతా మండిపోతున్నారు. వాళ్లలో ఒకళ్లు గ్రూపు కట్టి బయటకు వస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పడిపోవడం ఖాయం. అయితే వాళ్లలో ఎవరూ తక్షణమే ప్రత్యక్ష కార్యాచరణకు దిగే అవకాశం లేదు. లోక్ సభ ఎన్నికల ఫలితాలను చూసుకుని తర్వాత గేమ్ ప్లాన్ అమలు చేసే అవకాశం ఉంది. నాలుగు రోజులు సీఎంగా ఉన్నా చాలనుకునే వాళ్లు చాలా మంది కాంగ్రెస్లో ఉన్నారు. అలాంటి వారిని లాగేసి తర్వాత బురిడీ కొట్టించడం కేసీఆర్, బీజేపీలకు బాగానే తెలుసు. అందులోనూ అధికారాన్ని ఎలా పొందాలో కేసీఆర్ కు బాగానే తెలుసు. ఎమ్మెల్యేలను ఎలా లాక్కోవాలో పదేళ్ల పాటు ఆయన రీసెర్చ్ చేసి ఉన్నారు. ఆ విషయంలో కేసీఆర్ ముందు రేవంత్ రెడ్డిని అనుభవం లేని నాయకుడిగానే పరిగణించాలి. బీఆర్ఎస్ కు నాలుగైదు ఎంపీ సీట్లు వస్తే సీన్ మారిపోతుంది. తెలంగాణ ప్రజల్లో పార్టీ పట్ల మళ్లీ విశ్వాసం కలుగుతోందని కేసీఆర్ కు ధీమా వచ్చేస్తోంది. అప్పుడు ఎలాంటి రిస్క్ అయినా తీసుకునేందుకు ఆయన వెనుకాడరు. పైగా మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు రావాలంటే నాలుగేళ్లకు పైగా టైమ్ ఉంటుంది. అంతవరకు పార్టీని మేనేజ్ చేయాలంటే ఏదోక రాజకీయ కార్యకలాపాలు ఉండాలి కదా. అది ప్రభుత్వాలు మారే కార్యక్రమం అయితే నేతలు, ఎమ్మెల్యేలు బిజీగా ఉంటారు. కేసీఆర్ ప్లాన్ కూడా అదే కావచ్చు. ఇక భారతీయ జనతా పార్టీ ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే ఎన్నికల శంఖారావం పూరిస్తున్నట్లు ప్రకటించింది. మరోవైపు బిజెపితో పొత్తు ఉండవచ్చనే మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ బిజెపి జాతీయ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ ఖండించారు. అధికారాన్ని కోల్పోయిన భారత రాష్ట్ర సమితి చచ్చిన పాముతో సమానమని ప్రకటించారు. పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భారతీయ జనతా పార్టీ భారత రాష్ట్ర సమితితో పొత్తు ఉండే ప్రసక్తే లేదని తేల్చి తేల్చి చెప్పారు. దీంతో డీలపడ్డ బిఆర్ఎస్ ఏమి చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ మేడిగడ్డ అంశాన్ని అసెంబ్లీలో బయట ఫోకస్ చేస్తూ బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ ను టార్గెట్ చేసింది. పార్లమెంట్ ఎన్నికల్లో సైతం కాళేశ్వరం అవినీతి ప్రధానమైతే టిఆర్ఎస్ కు ఇబ్బందులు తప్పవని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా త్వరలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే ప్రధాన రాజకీయ పార్టీలు తెలంగాణలో ఎన్నికల వాతావరణం సృష్టించే విధంగా విమర్శలు ప్రతి విమర్శలు చేస్తున్నాయి. అయితే భవిష్యత్తులో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు ఎవరు ఎక్కువ లీడ్ చేస్తారో తెలియాలంటే కొన్ని నెలలు ఓపిక పట్టాల్సిందే.

# బీసీ కులగణన సార్ధకమయ్యేనా?

■ బీసీలు ఒక్కగొడుగు కిందకు రావాల్సిందే ■ కేసీఆర్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే లెక్కేంటి?
■ బీసీల బలం తేలితే ఉన్నత కులాలకు నష్టం జరుగుతుందని భావించారా? ■ నేటికీ సర్వే లెక్కల నివేదికలు బైటపెట్టలేదెందుకో? ■ తాజాగా బిసి కులగణనకు అసెంబ్లీ ఆమోదం హర్షణీయం

డాక్టర్ సంగని మల్లేశ్వర్
9866255355

స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు దాటిన మెజార్టీ ప్రజలు అభివృద్ధి చెందలేదు. మేము సగం..మాకు సగం అనే నినాదం హృదయాలను తాకడం లేదు. జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు అన్ని రంగాల్లో సింహభాగం న్యాయం దక్కాలనే దృక్పథంతో ఏడూ దశాబ్దాలుగా పోరాడినా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక రాజకీయ రంగాల్లో కనీసవాటా దక్కలేదు. నాడు పాలించిన కాంగ్రె స్, తెలుగుదేశం ప్రభుత్వాలు బీసీల గురించి ఆరాటపడ్డది తక్కువే. నాడు ఎన్టీఆర్ పార్టీ స్థాపించి బడుగులకు అవకాశాలు కల్పించడం వల్లనే చట్టసభల్లో బీసీల వాణి విన్పించకల్గుతున్నారు. చట్టసభల్లో రిజర్వేషన్లు లేకపోవడం వల్ల 10శాతం కూడాలేని అగ్రవర్ణాల చేతిలో రాజ్యం నడుస్తుంది. అటువంటిది గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని బీసీ సూర్యోదయంగా రేవంత్ నిలిచారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రగతి భవన్ పేరు మహాత్మాజ్యోతి రావు పూలే ప్రజాభవన్ గా నామకరణం చేసి బీసీల గుండెల్లో చోటు సంపాదించింది. తొమ్మిది దశాబ్దాలుగా కులగణన కావాలి, మా బీసీల వాటా తెల్చాలని మొత్తుకున్నా సామాజిక అవసరాన్ని ఏ ప్రభుత్వం గుర్తించలేదు. 2014లో కేసీఆర్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేతో కులాలవారీగా జనగణన చేసి ఆయా కులాల బలాలను బట్టి కులాలకు పెద్దపీట వేసింది. బీసీల బలం తేలితే ఉన్నత కులాలకు నష్టం జరుగుతుందని, కుట్రపన్ని ప్రజలకు అందుబాటులోకి తేలేదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు కులగణన ఆమోదించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుడు కూడా ఉన్నది కానీ, నోచుకోలేదు. కాల చక్రం గుండ్రంగా తిరుగుతుందంటే గిదేనేమో.

తెలంగాణ రాష్ట్రంలో 54శాతం ఉన్న బలహీనవర్గాలకు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ఇచ్చిన సీట్లలో 19మంది మాత్రమే శాసనసభకు ఎన్నికైనారు. బీసీలకు ఆర్థికస్థోమత లేదని ఒకపార్టీ, ఓడిపోయే సీట్లను ఇచ్చిన మరో పార్టీ, అభ్యర్థులు కరువై బీసీలకు పెద్దపీట అని చెప్పుకునేందుకు సీఎం చేస్తానని చెప్పిన పార్టీ పుణ్యమాని గెలిచింది. సింహభాగం 52శాతం ఓసీలే. ప్రధాన పార్టీలు సామాజిక న్యాయం పాటించలేదని, జనాభాలో 10శాతం ఉన్న అగ్రకులాలకే అధిక సీట్లు కేటాయించారని బీసీ సంఘాలు అడపా, దడపా ఆగ్రహం వ్యక్తం చేసినాయి. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం జనగణన చేయకుండా కాలయాపన చేస్తుంది. ఎన్నికల సమయంలో పార్టీలు వాగ్దానాలకే పరిమితం కావడం వల్ల చట్టసభల్లో మన ప్రాతినిధ్యం కన్పించడం లేదు. మొన్నటికి మొన్న మహిళా రిజర్వేషన్ల బిల్లు పాసైనా బీజేపీ ఓబీసీల ఉసెత్తలేదు. అయితే వారి భరోసా అంతాకూడా ఇంకా వంద సంవత్సరాలు గడిచినా బీసీలు ఒక్కగొడుగు కిందకు రారు, వచ్చినా చైతన్య స్ఫూర్తి నిండదనే మితిమీరిన విశ్వాసం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత బీసీల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి, నాణ్యమైన విద్య కోసం గురుకులాలు ఏర్పాటు చేసి బడుగుల మన్ననలు పొందినారు. రెండో దఫా ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ప్రజల అవసరాలను గుర్తించకుండా గోర్లను, బర్లను చూపెట్టి కొంత నిర్లక్ష్యం చేసింది. నాటి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత స్థానిక సంస్థల రిజర్వేషన్లు 50శాతం మించకూడదన్న సుప్రీం హైకోర్టు సాకుతో బీసీ రిజర్వేషన్లు 34శాతం నుంచి 22కు తగ్గించిందనే విమర్శ ఉంది. నాడు పాలించిన ప్రభుత్వాల కుట్రలో భాగంగా గణాంకాలు లేక విద్యా, ఉద్యోగాలలో, చట్టసభల్లో రిజర్వేషన్లకు నోచుకోలేదనేది జగద్విదితం. నాగపూర్ వేదికగా ఓబీసీల జనగణన చేస్తామని రాహుల్ గాంధీ మరోమారు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన




రెండు నెలల్లో జనగణనకు కట్టుబడి అసెంబ్లీలో తీర్మానం చేయడం బడుగుల మొఖాల్లో వెలుగు జిగేల్ మంటుంది. ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో మొదటి సారిగా నితీష్ ప్రభుత్వం కులగణన చేసి ఆదర్శంగా నిలిచింది. బీజేపీ భయపడుతున్నట్టుగానే 63శాతం ఓబీసీలు ఉన్నారని గణాంకాలు తేలింది. రిజర్వేషన్లు 50శాతం దాటవద్దన్న ఉన్నత న్యాయస్థానానికి బిన్నంగా 75శాతానికి పెంచింది. బీహార్ ప్రభుత్వం చూపెట్టిన స్ఫూర్తి అట్టడుగు వర్గాల సామాజిక, ఆర్థిక, విద్య స్థితిగతులు మొద్దుబారిన ప్రభుత్వాలకు తెలియజేసింది. అదేబాటలో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు పయనించడం ముదావహం. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచుతామని గద్దెనెక్కిన కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుందనే ఆశలు చిగురించాయి. గెలుపు గుర్రాలు లక్ష్యంగా ప్రత్యక్ష ఎన్నికల్లో అవకాశాలు దొరకని బీసీలను గుర్తించి వివిధ హోదాల్లో ప్రభుత్వంలో భాగస్వామ్యం కల్పించాల్సిన ఆవశ్యకత ఉంది. దేశ జనాభాలో సింహభాగం ఉన్నా ఓబీసీల జనగణన చేస్తామని శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు సీఎం రేవంత్ సామాజిక భాద్యతగా క్యాబినెట్ లో ఆమోదం తెలిపడం, అసెంబ్లీలో బీసీ మంత్రి ప్రవేశపెట్టడం, సభ ఆమోదించడం బీసీల ముఖాల్లో ఆనందం వెల్లువిరిసింది. రేవంత్ ప్రభుత్వం నిర్ణయం వల్ల విద్యా, ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థలల్లో సుప్రీం కోర్టు మార్గదర్శకత్వంలో రిజర్వేషన్లు అధిగమించవచ్చు. నాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల ఎస్సి, ఎస్టీ రిజర్వేషన్లు లేకపోతే 31మంది ముఖాలు చూసే అదృష్టం దక్కక పోయేదని సామాజిక విశ్లేషకులు భావిస్తున్నారు.

## రాబోయే ఎన్నికలకు ఇది ట్రయల్ అనుకోవలా !

ముఖ్యమంత్రి నిన్న అనంతపురం జిల్లా రాప్తాడు పర్యటన సందర్భంగా ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ ని , సాక్షాత్తు ముఖ్యమంత్రి సమక్షంలో వైస్సార్పీ రౌడీ మూకలు సొమ్మసిల్లేవిధంగా పిడిగుద్దులతో అత్యంతకిరాతకంగా హింసించిన వారిపై తగుచర్యలు తీసుకొవాలి. రాబొయే ఎన్నికలకు ఇది ట్రయిల్ అనుకోవలా !

పత్రికావ్యవస్థ ప్రజస్వామ్యంలో అత్యంత ముఖ్యమయినది. ప్రస్తుతం రాష్ట్రంలో జరగుతున్న అరాచకాన్ని ప్రజలకు ఎప్పటికపుడు తెలియచేస్తున్న మీడియాపై దాడి జరగటం హేయమైనచర్య. ఆరుజిల్లాలకి సంబందించిన బస్సులను తన సొంత పార్టి " సిద్ధం " కార్యక్రమానికి ఏరకంగా ఉపయోగించుకుంటాడు ? అదిరాజకీయపార్టీ కి సంభందించినది .ఆరుజిల్లాల ప్రయాణికులను ఇంతగా ఇబ్బందిపెట్టడం తగనిపని. పోనీ ఆర్టీసీకి అద్దె చెల్లించాడా ?అర్టీసి ప్రజల సంస్థ .

ముఖ్యమంత్రి వస్తుంటే స్కూళ్ళకి సెలవులు ఇవ్వటం , వందల సంవత్సరాలనాటి వృక్షాలు కొట్టెయ్యడం , షాపులు మూయించటం , పరదాలు కట్టుకోవటం ...ఇది ప్రజాస్వామ్యమా !నియంతృత్వమా !

ఇపుడె ఇలాఉంటే ఎన్నికల తేదీ ప్రకటించిన తరువాత ఇంకా ఎన్ని దుర్మార్గాలు చూడాలో అని జనం భయపడుతున్నారు. పొలీసులు తక్షణమె నిన్న రాప్తాడు దగ్గర పత్రికా ఫోటోగ్రాఫర్ పై దాడిచేసినవారిని అరెస్టు చేసి , తగుచర్యలు తీసుకొవాలి . భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా కూడా ఆదేశాలుఇవ్వాలి.

నార్నెవెంకటసుబ్బయ్య. 9290617819

## వివక్షత నిర్మూలన ద్వారానే సామాజిక న్యాయం

ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం ప్రతి అఫిబ్రవరి 20న నిర్వహించబడుతుంది. చట్టపరంగా ఎలాంటి వివక్షత, తారతమ్యం లేకుండా ప్రజలందరికి సమన్యాయం జరగాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చిన రోజుకు గుర్తుగా ఈ దినోత్సవం జరుపుకుంటారు. పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలను అధిగమించడానికి చేయవల సిన కృషికోసం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం జరుపు కోవాలన్న ప్రతిపాదనను 2007, నవంబరు 26న జరిగిన ఐక్యరాజ్య సమితి ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం, ఎ/ఆర్ఈఎస్/62/10 ద్వారా తీర్మానించగా 2009, ఫిబ్రవరి 20న తొలిసారిగా ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం జరుప బడింది. ఐక్య రాజ్యసమితి, 2007 నవంబర్ 26నాటి సర్వ సభ్య సమావేశంలో ప్రధానంగా పేదరిక నిర్మూలన, అందరికీ పని, ప్రజలం దరి పూర్తి సమానత్వం, సంక్షేమ స్థాపన ప్రధానాంశాలుగా సమావేశం చర్చించింది. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించ వలసిన అవసరాన్ని గుర్తించి పేదరికం, లింగ సమాన త్వం, నిరుద్యోగం, మానవ హక్కు లు, సామాజిక రక్షణ వంటి అనేక సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించడం, అంతర్జాతీయంగా వివిధ దేశాల మధ్య స్నేహబాంధ వ్యాలు ఏర్పాటుచేయడం, సామర స్య వాతావరణం సాధించడం, వివిధ దేశాలమధ్య సమాన ప్రాతిపదికపై సంబంధాలు నెలకొల్ప డంబీ విలువలు, స్వేచ్ఛ, వ్యక్తి గౌరవం, భద్రత, ఆర్థిక సామాజిక పురోభివృద్ధి వంటి ప్రాథమిక అంశాల విషయంలో ఎటువంటి వివక్షత పాటించకుండా సామాజిక న్యాయం అమలయ్యేలా చూడడం తదితర అంశాలపై విస్తృత స్థాయిలో చర్చించారు. ఫలితంగా ఆ సమావేశంలో మొదటిసారిగా సామాజిక న్యాయంకు సంబంధించి సూత్రాలను రూపొందించింది. అన్ని సభ్య దేశాలు ఖచ్చితంగా వాటిని అమలు చేస్తామని ప్రతిజ్ఞ చేశాయి. సామాజిక న్యాయం అనేది కేవలం నైతిక ఆవశ్యకత మాత్రమే కాదు, అది జాతీయ స్థిరత్వం, ప్రపంచ శ్రేయస్సుకు ఆధారం. మానవుడు నాగరికతకు అలవాటు పడే అవకాశాలు కలిగిన నాటి నుండి సామాజిక న్యాయ పాలన గురించి కలలు కంటున్నాడు. ప్రజలంతా సమాన అవకాశాలు కలిగి ఉండడం వారి జన్మ హక్కు. అయితే అలాంటి హక్కును అధిక శాతం పొందలేక పోతున్నారు. ప్రపంచ జనాభాలో 80 శాతం మందికి సామాజిక భద్రత వర్తింపు లేదు. ముఖ్యంగా మహిళలను తమ శక్తి యుక్తులను వినియో గించుకుని, ఆర్థిక అభివృద్ధికి సమాన స్థాయిలో దోహద పడేం దుకు అనేక రూపాల్లో వున్న వివక్షత అవరోధంగా మారుతున్నది. పర్యవసానంగా అధిక సంఖ్యలో స్త్రీ పురుషులు నిరుద్యో గులుగా ఉంటున్నారు. శ్రామిక జనాభాలో ఆశించిన స్థాయిలో శ్రమిస్తున్నప్పటికీ చాలీ చాలని ఆదాయం ద్వారా దారిద్ర్య రేఖకు ఎగువకు తమ కుటుంబాలను తీసుకెళ్ళలేక పోతున్నారు. అత్య ధిక సంఖ్యాకులైన యువ జన, స్త్రీ, పురుషులకు ఎలాంటి ఉపాధులు లేవు. నిరుద్యోగ వ్యవస్థ అసాధారణ స్థాయికి పెరిగి పోతు న్నది. యువత పని లేకుండా ఉంటూ అవాంఛిత అలవాట్లకు లోనై తమ బంగారు జీవితాలను బలి పెడుతున్నారు.

సామాజిక న్యాయం మానవ హక్కులు మరియు సమానత్వం అనే భావనలపై ఆధారపడింది. సామాజిక న్యాయం సాధించాలంటే మానవ హక్కులను పరిరక్షించి, వాటికి విలువను ఇచ్చి, ప్రతి మనిషి గౌరవాన్ని గుర్తించి, సమాన త్వం మరియు ఐకమత్యం అనే సూత్రాల ఆధారంగా సాంఘిక సమానత్వ సమాజ స్థాపన జరగాలి. అన్ని రకాల మానవ దోపిడీ వ్యక్తీకరణలను అణచి వేయాలి. యువజన స్త్రీ పురుషుల ఉపాధి లేమితో పాటు నానాటికీ పెరిగిపోతున్న బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించే చర్యలు గై కొనాలి. అలాగే బలవంతపు చాకిరీ, ఉపాధి లేమి, స్త్రీ పురుషులు మానవ అక్రమ రవాణా, దారి ద్ర్యం, ఉచ్చుల నుండి విముక్తి కలిగించాలి. ప్రతి పౌరునికి జీవనాధారం అంటే సముచిత ఉపాధి కల్పించాలి. ఉపాధి అవకాశాలు కల్పించాలి.

రామ కిష్టయ్య సంగన భట్ల.. 9440595494

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఐదో రోజూ లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 281 పాయింట్లు లాభపడగా, నిఫ్టీ జీవనకాల గరిష్ఠాన్ని తాకి వెనక్కి వచ్చింది. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ.. ఉదయం దేశీయ సూచీలు పాజిటివ్గా మొదలయ్యాయి. సెన్సెక్స్ 85 పాయింట్లు, నిఫ్టీ 45 పాయింట్ల వృంజుకొని ట్రేడింగ్ను కొనసాగించాయి. ఈ క్రమంలో ఎఫ్ఎంసీజీ, ఎనర్జీ స్టాక్స్ మార్కెట్ లాభాల్లో పయనించడానికి ఊతం ఇచ్చాయి. చివరకు సెన్సెక్స్ 281.52 పాయింట్లు లాభపడి, 72,708.16 వద్ద ముగిసింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ ఒకానొక దశలో జీవనకాల గరిష్ఠం 22,186 పాయింట్లను తాకింది. అయితే చివరకు 81.55 పాయింట్ల లాభంతో 22,122 వద్ద స్థిరపడింది. స్టాక్మార్కెట్లో మొత్తం మూలధనం విలువ రూ.391.69లక్షల కోట్లు చేరింది. సూచీల్లో నాటి ట్రేడింగ్లో గ్రాసిమ్, బజాజ్ ఫిన్సర్వ్, బజాజ్ ఆటో, భారతీ ఎయిర్టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, సిప్లా తదితర షేర్లు లాభపడగా, కోల్ ఇండియా, ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఎల్ అండ్ టీ, విప్రో, హెచ్డీఎఫ్సీ లైఫ్ తదితర షేర్లు నష్టాలను చవి చూశాయి.

## ఐడిబిఐ ప్రత్యేక రేట్ల ఉత్సవ్ ఎఫ్డి పథకం

స్పెషల్ లిమిటెడ్ పీరియడ్ కాల్ చేయదగిన 300 రోజుల ఎఫ్డిలపై యొక్క తాజా అవధిపై 7.55% గరిష్ఠ రేట్లతో ఐడిబిఐ బ్యాంకు పరిచయం చేసింది. ఈ ఉపక్రమం, ఉత్సవ్ ఎఫ్డి పథకం క్రింద ప్రవేశపెట్టబడింది మరియు తక్కువ వ్యవధిలో ఆకర్షణీయమైన రేట్లను కోరుకునే వినియోగదారులను అందిస్తుంది. ఇది కాకుండా, 375 మరియు 444 రోజులకు ప్రస్తుతం ఉన్న ఉత్సవ్ ఎఫ్డిలు వరుసగా ఏడాదికి 7.60% మరియు ఏడాదికి 7.75% .. వరకు పోటీ రేట్లను అందిస్తూనే ఉన్నాయి.

## పూణెలో మ్యాక్స్ 500వ స్టోర్



పూణె - గ్లోబల్ ఫ్యాషన్ ల్యాండ్మార్క్ మార్గదర్శకత్వం వహిస్తూ, మ్యాక్స్ ఫ్యాషన్ తమ 500వ స్టోర్ను పూణెలో సగర్వంగా ప్రారంభించింది, సరసమైన ధరలో ఉండే ఫ్యాషన్కి మాక్స్ ఫ్యాషన్ అచంచలమైన నిబద్ధతను తెలియజేస్తుంది, ఎందుకంటే ఇది కొత్త ప్రాంతాలకు తన పరిధిని విస్తరింపజేస్తుంది, దాని కాలాతీత కలెక్షన్లో విభిన్న మార్కెట్లను ఆకర్షించింది. మారుతున్న ట్రెండ్ని మ్యాక్స్ ఉత్సాహ పూరిత కలెక్షన్ ను పరిచయం చేసింది. మాక్స్ ఫ్యాషన్ ప్రెసిడెంట్ డిప్యూటీ సీఈఓ సుమిత్ చంద్నా మాట్లాడుతూ మేము మా 500వ స్టోర్ ప్రారంభోత్సవాన్ని ఆనందోత్సాహంతో జరుపుకుంటున్నాము, ఇది ఫ్యాషన్ను ప్రజాస్వామ్యీకరించాలనే మా శాశ్వత ప్రయత్నాలకు నిదర్శనం. ఈ మైలురాయి ఫ్యాషన్ మరియు సరసమైన దుస్తులను అందించడంలో మా అంకితభావాన్ని నొక్కిచెప్పడమే కాకుండా, మా అద్భుతమైన ప్రయాణానికి మూల స్తంభాలైన మా అభిమానులు మరియు అంకితభావం గల భాగస్వామ్య సభ్యులకు నివాళులు అర్పిస్తుంది. మేము మా లక్ష్యం ముందుకు తీసుకెళ్తున్నప్పుడు, భారతీయ ఫ్యాషన్ ల్యాండ్స్కేప్లో మా ఉనికిని మరింత సుస్థిరం చేస్తూ ఈ సంవత్సరం 50+ అదనపు స్టోర్లను ప్రారంభించాలని మేము కోరుకుంటున్నాము అని అన్నారు.

## విజయవాడలో జస్ట్డయల్ విప్లవాత్మక మార్పులు

ఆంధ్రప్రదేశ్ రెండవ అతిపెద్ద నగరంగా మాత్రమే కాదు, వాణిజ్యం, సంస్కృతి మరియు విద్యా కేంద్రంగా ఉద్భవించిన నగరం విజయవాడ లో ఎంఎస్ఎంఈ లకు సాధికారత కల్పించాలనే తమ నిబద్ధతతో ముందుకు వెళ్లిన జస్ట్డయల్, విజయవాడలో స్థానిక వ్యాపారాల వృద్ధి మరియు విజయాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది. వ్యాపారాలు తమ ఆన్లైన్ కార్యకలాపాలను మెరుగుపరచడం కోవడానికి, సంభావ్య కస్టమర్లతో కనెక్ట్ కావడానికి శక్తివంతమైన వేదికను అందించడం ద్వారా, నగరం యొక్క అభివృద్ధిని చెందుతున్న వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థకు మద్దతు ఇవ్వడంలో జస్ట్ డయల్ ప్లాట్ఫారమ్ కీలక పాత్ర పోషిస్తుంది. దీనిపై మారుతీ యూపీవీస్ ఇండస్ట్రీకి చెందిన భరత్ మాట్లాడుతూ, మేము 1.5 సంవత్సరాల క్రితం జస్ట్డయల్ వద్ద నమోదు చేసుకున్నాము. అధిక కస్టమర్ ఇంటరాక్షన్లో మా వ్యాపారం ఆన్లైన్ ప్రచారం పొందడం ప్రారంభించింది. జస్ట్డయల్ ద్వారా సులభతరం చేయబడిన టూ వే కమ్యూనికేషన్ కస్టమర్లు, డీలర్లు మరియు తయారీదారులతో ప్రత్యక్ష కనెక్షన్ను ఏర్పరచు కోవడానికి మాకు అనుమతినిచ్చింది, మా వ్యాపార పరిధిని విస్తరించింది. స్థానిక ప్రతినిధి యొక్క మార్గదర్శకత్వం, నిరంతర మద్దతు మారుతి యూపీవీసీ పరిశ్రమ ఆన్లైన్ ప్రమోషన్లో కీలకంగా మారింది, టర్నోవర్లో స్పష్టమైన పెరుగుదలను ప్రోత్సహిస్తుంది... అని అన్నారు.

## వరుసగా మూడవ ఏడాది గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇన్ ఇండియాగా వియాట్రిస్

మైలాన్ లేబొరేటరీస్ లిమిటెడ్ (ఒక వియాట్రిస్ కంపెనీ) వరుసగా మూడవ సంవత్సరం భారతదేశంలో ప్రతిష్ఠాత్మకమైన గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేషన్ తో గుర్తించబడింది. తమ ఉద్యోగుల ప్రొఫెషనల్ అభివృద్ధి మరియు సంక్షేమానికి విలువనిచ్చే సానుకూలమైన, పాల్గొనే, మరియు సమీకృత కార్యాలయ సంస్కృతిని ప్రోత్సహించడానికి వియాట్రిస్ నిబద్ధతకు ఈ గుర్తింపు ఒక యోగ్యతగా నిలిచింది. తమ ఉద్యోగుల విలువ గరిగి, మద్దతు చేయబడుతూ, తమ సమస్యలు పరిష్కరించబడుతున్నాయని భావించడానికి ఈ ధృవీకరణ వియాట్రిస్ నిబద్ధతను వునరుద్ఘాటిస్తోంది. గ్లోబల్ ఆపరేషన్స్, ఇండియా, ఎమర్జింగ్ ఆసియా యాక్సెస్ మార్కెట్స్, హెచ్ఆర్ ప్రధాన అధికారి ఉద్భవ్ గంజూ, మాట్లాడుతూ , 2022 నుండి వరుసగా గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేషన్ ఇన్ ఇండియా పొందడానికి మాకు గౌరవప్రదంగా భావిస్తున్నాం. ఈ విజయం మా అంకితభావంతో పని చేసే బృందం సభ్యుల యొక్క ఉమ్మడి ప్రయత్నాలకు ఒక నిదర్శనం. మా ఉద్యోగుల అభివృద్ధి మరియు సామర్థ్యాన్ని ప్రోత్సహించే ఉద్యోగి-కేంద్రీకృత సంస్కృతిని మేము స్థాపించాం. వియాట్రిస్ లో, మేము సామర్థ్యం, నిమగ్నత మరియు సమగ్రతలకు ప్రాధాన్యతనిచ్చే సంస్కృతిని అలవరిచాం. ఇతరుల జీవితాల పై అర్థవంతమైన ప్రభావం చూపించడానికి తమ విలక్షణమైన అనుభవాలు, అభిప్రాయాలు మరియు నైపుణ్యాలను ఉపయోగించుకుని ప్రామాణికంగా ఉండవలసిందిగా మా సహోద్యోగులను మేము ప్రోత్సహిస్తున్నాం. .

## మిలియన్ క్యుములేటివ్ సేల్స్ మైలురాయి అందుకున్న హ్యుందాయ్ క్రెటా




గురుగ్రామ్ : దేశంలో హ్యుందాయ్ క్రెటా కోసం 1 మిలియన్ విక్రయాల మార్కును సాధించడం ద్వారా చారిత్రాత్మక మైలురాయిని హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ వేడుకుంది. 2015లో ప్రారంభించిన ఈ ఎస్యువి ల్యాండ్స్కేప్ను పునర్నిర్వచిస్తూ, హ్యుందాయ్ క్రెటా బోల్డ్ డిజైన్, ఉత్తేజకరమైన పనితీరు, అత్యాధునిక సాంకేతికత, సెగ్మెంట్-నిర్వచించే భద్రత మరియు పరిశ్రమ బెంచ్మార్క్ను నెలకొల్పగా అధిగమించిన సౌకర్యం మరియు సౌలభ్యమైన ఫీచర్ల కోసం కస్టమర్లచే మెచ్చు అందుకుంది. గత 8 సంవత్సరాలుగా, హ్యుందాయ్ క్రెటా దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న ఎస్యువి అని చెప్పక తప్పదు. , ప్రతి 5 నిమిషాలకు 1 క్రెటా అమ్ముడవుతోంది. ఈ మైలురాయిపై హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్, సిఓఓ, తరుణ్ గార్గ్ మాట్లాడుతూ, హ్యుందాయ్ క్రెటా దేశాన్ని లైవ్ ది ఎస్యువి లైఫ్గా మార్చింది. భారతీయ రోడ్లపై 1 మిలియన్ హ్యుందాయ్ క్రెటా ' బ్రాండ్ వివాదరహిత గా కొత్త హ్యుందాయ్ క్రెటా కూడా అధిక కస్టమర్ స్పందనను పొందింది మరియు ప్రకటించినప్పటి నుండి 60 000 బుకింగ్లను దాటడంని వెల్లడించారు.

# వాక్యూమ్ టెక్నాలజీ ఎస్పిపితో ఈఎల్జిఐ ఒప్పందం

ప్రపంచంలోని ప్రముఖ ఎయిర్ కంప్రెసర్ తయారీదారులలో ఒకటి, డివిపి ..వాక్యూమ్ టెక్నాలజీ ఎస్పిఏ, ఇటలీతో తన భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఇందులో భాగంగా దేశంలో డివిపి యొక్క యాజమాన్య వాక్యూమ్ ఉత్పత్తులను తయారు చేయడం, సమీకరించడం, పరీక్షించడం మరియు విక్రయించడం ఉంటుంది. ఈ ఒప్పందంతో, ఈఎల్జిఐ వాక్యూమ్ ఉత్పత్తులను చేర్చడంలో భాగంగా దాని ఉత్పత్తి పోర్ట్ఫోలియోను విస్తరించింది. డివిపి వాక్యూమ్ టెక్నాలజీ ఎస్పిఏ, వాక్యూమ్ పంపుల తయారీదారు, ఈఎల్జిఐ యొక్క బలమైన ఉత్పాదక సామర్థ్యం మరియు భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ మార్కెట్కు ప్రాప్యత పొంద దానికి విస్తృతమైన విక్రయాలు మరియు సేవల ఉనికి నుండి ప్రయోజనం పొందుతుంది. గ్లోబల్ వాక్యూమ్ పంప్ మార్కెట్ గత కొన్ని సంవత్సరాలలో నిరంతర వృద్ధిని సాధించింది మరియు 2024లో 6-7 బిలియన్ యుఎస్డిగా అంచనా వేయబడింది. ఈఎల్జిఐ ఎక్విప్మెంట్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ జైరామ్ వరదరాజ్ మాట్లాడుతూ వాక్యూమ్ అనేది గాలి కంప్రెషర్లతో పోల్చదగిన లాభదాయకతతో ఎయిర్ కంప్రెస్సర్ కు ప్రక్కనే ఉంటుంది. ఈ వ్యూహాత్మక చర్య మా ఉత్పత్తి పోర్ట్ఫోలియోను విస్తరించడం, అధిక-వృద్ధి మార్కెట్లలో మా పరిధిని విస్తరించడం మరియు ముఖ్యమైన సాంకేతిక, తయారీ మరియు మార్కెటింగ్ సినర్జీలను ప్రభావితం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. మేము మొదట్లో భారతదేశంలో వ్యాపారాన్ని ఇంక్యుబేట్ చేస్తాము మరియు తరువాత ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తాము. 1973 నుండి వాక్యూమ్ వ్యాపారంలో గొప్ప చరిత్ర కలిగిన కుటుంబ యాజమాన్య సంస్థడివిపి. వాక్యూమ్ టెక్నాలజీతో భాగస్వామ్యం కావడం మాకు ఆనందంగా ఉంది. అని చెప్పారు

# పిల్లల కంటి సంరక్షణ కోసం జాన్సన్ జాన్సన్ సైట్ ఫర్ కిడ్స్




కోల్కతా జాన్సన్ జాన్సన్ మరియు అంతర్జాతీయ మానవతా స్వచ్ఛంద సంస్థలలో అగ్రగామిగా ఉన్న లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ తమ సైట్ ఫర్ కిడ్స్ కార్యక్రమంలో భాగంగా వచ్చే ఐదేళ్లలో భారతదేశంలోని 7 మిలియన్లకు పైగా పిల్లలపై ప్రభావం చూపే ప్రయత్నాలనుకొనసాగిస్తున్నాయి. అల్పాదాయ మరియు వెనుకబడిన వర్గాలలోని పిల్లలకు సమగ్ర కంటి సంరక్షణ సేవలను అందించడం ద్వారా కంటి సంరక్షణ లభ్యత లో అంతరాన్ని పూడ్చేందుకు ఈ ఇరు సంస్థలు ప్రారంభించిన కో -ఫౌండెడ్ కార్యక్రమమిది. 2024లో 500 మంది పిల్లలతో మొదటి స్క్రీనింగ్ భారతదేశంలోని కోల్కతాలో జరిగింది, దీనితో భారతదేశంలో మొత్తం విజన్ ఎస్సెంట్రల్ల సంఖ్య 28 మిలియన్లకు పైగా చేరింది. ముందుగా గుర్తించడం మరియు సంరక్షణను ప్రోత్సహించడానికి, 75,000 కు పైగా ఉపాధ్యాయులకు ప్రాథమిక కంటి ఆరోగ్యంపై శిక్షణ కూడా ఇవ్వబడింది. పిల్లలు తమ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడంలో విజన్ ( దృష్టి ) చాలా కీలక పాత్ర పోషిస్తుంది. సరిదిద్దని దృష్టి సమస్య పిల్లలు నేర్చుకునే మరియు అభివృద్ధి చెందే సామర్థ్యాన్ని ప్రభావితం చేయవచ్చు. మా దీర్ఘకాల కార్పొరేట్ భాగస్వామి, జాన్సన్ జాన్సన్తో కలిసి, భారతదేశంలో వచ్చే ఐదేళ్లలో 7 మిలియన్ల మంది పిల్లలను చేరుకోవడానికి కట్టుబడి ఉన్నాము, అనిలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఛైర్పర్సన్ బ్రియాన్ షీహన్ వెల్లడించారు. సైట్ ఫర్ కిడ్స్ ద్వారా భారతదేశంలోని వెనుకబడిన కమ్యూనిటీలలోని పిల్లలకు దృష్టిని సొప్పుపరచడానికి లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్తో మా దీర్ఘకాల భాగస్వామ్యం విశేషమైనది. ఈ పిల్లల జీవితాల్లో మార్పు తెస్తున్నందుకు మేము గర్విస్తున్నాము మరియు మా నిరంతర సహకారం ద్వారా, భారతదేశం మరియు ఆసియా పసిఫిక్లో మరెన్నో జీవితాలను ప్రభావితం చేయాలని మేము ఆశిస్తున్నాము, అని జాన్సన్ జాన్సన్ మెడ్టెక్ యొక్క ఆసియా పసిఫిక్ విజన్ అధ్యక్షుడు క్రిస్టోఫర్ వాన్సిట్టర్ చెప్పారు.

# టాటా కెమికల్స్తో ఐఐటిబి మోనాష్ క్లీన్ ఎనర్జీ ఇన్నోవేషన్ భాగస్వామ్యం

ముంబై.. టాటా కెమికల్స్ లిమిటెడ్, పెరోవ్స్కైట్/ క్లీన్ ఎనర్జీ డొమైన్లో మార్గదర్శక పరిశోధనలపై దృష్టిని సారిస్తూ ఐఐటిబి -మోనాష్ రీసెర్చ్ అకాడమీతో సహకారాన్ని ప్రకటించడం ఆనందంగా ఉంది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం అనేది స్థిరమైన శక్తి పరివర్తన పరిష్కారాలను అభివృద్ధి చేయడం- స్వచ్ఛమైన ఇంధన సాంకేతికతలలో అవకాశాలను అన్వేషించేందుకు ప్రోత్సహించే దిశగా వెళుతోంది.




ఈ ఒప్పందం ప్రకారం, టాటా కెమికల్స్ లిమిటెడ్ ఐఐటిబి -మోనాష్ రీసెర్చ్ అకాడమీ నేతృత్వంలోని నెక్స్ట్-జెన్ టెక్నాలజీ పరిశోధనకు క్లీన్ ఎనర్జీ రంగంలో పెరోవ్స్కైట్ మెటీరియల్స్ యొక్క పరివర్తన సంభావ్యతపై దృష్టి పెట్టింది. సౌరశక్తిని విద్యుత్గా మార్చడంలో మరియు ప్రస్తుత సౌరశక్తి పరిష్కారాల సామర్థ్యాన్ని పెంచడంలో అసాధారణమైన సామర్థ్యానికి గుర్తింపు పొందిన పెరోవ్స్కైట్ ప్రపంచ మరియు భారతదేశ ఇంధన అవసరాలను తీర్చడానికి మరియు మరింత స్థిరమైన భవిష్యత్తుకు పరివర్తనను వేగవంతం చేయడానికి అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుంది. టాటా కెమికల్స్ లిమిటెడ్ సుస్థిరత మరియు పర్యావరణ బాధ్యత వట్ల దాని నిబద్ధతతో తిరుగులేనిది. అత్యాధునిక పరిశోధన కార్యక్రమాలకు మద్దతివ్వడంతో పాటు, గ్రీన్ ఎనర్జీ మరియు స్థిరమైన సాంకేతికతలపై గణనీయమైన పెట్టుబడులతో సహా కంపెనీ తన కార్యకలాపాలు అంతటా స్థిరత్వ చర్యలను అమలు చేసింది. పునరుత్పాదక ఇంధన వనరులను స్వీకరించడం, వనరుల వినియోగాన్ని ఆప్టిమైజ్ చేయడం మరియు పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడం ద్వారా సానుకూల మార్పును తీసుకురావడానికి మరియు మరింత స్థిరమైన భవిష్యత్తును సృష్టించడానికి టాటా కెమికల్స్ అంకితభావం స్పష్టంగా కనిపిస్తుంది.

# ఏంజెల్ వన్ తాజా ప్రచారం రహోహాహా మేషా సూపర్

ముంబై : భారతదేశపు అగ్రగామి ఫిన్టెక్ ప్లేయర్ ఏంజెల్ వన్, పెట్టుబడి ల్యాండ్స్కేప్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలనే దాని నిబద్ధతతో తమ తాజా ప్రచార రహోహామేషా సూపర్ను ప్రారంభించింది. ఏంజెల్ వన్ సూపర్ యాప్ క్యాంపెయిన్ యొక్క రెండవ ఎడిషన్ ఫాస్ట్ స్పీడ్, సెక్యూరిటీ మరియు రిలయబిలిటీ ఎక్స్పీరియెన్స్ యొక్క పరివర్తనను సాధించింది, సాంకేతికతలో ఫిన్టెక్ ల్యాండ్స్కేప్ను విప్లవాత్మకంగా మారుస్తుంది. ఏంజెల్ వన్ సూపర్ యాప్ యొక్క ముఖ్య ముఖ్యాంశాలు తక్కువ-నెట్వర్క్ ప్రాంతాలలో కూడా మెరుపు-వేగవంతమైన అమలును నిర్ధారించడం. కస్టమర్-సెంట్రిసిటీపై దృష్టి సారించడంతో, అభివృద్ధి చెందుతున్న వినియోగదారు డిమాండ్లకు అనుగుణంగా యొక్క ఫీచర్లు మెరుగుపరచబడ్డాయి. ఇంకా, తో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఉంది, రెండు-కారకాల ప్రమాణీకరణ, పిన్ మరియు బలమైన పోర్ట్ఫోలియో గోప్యతా ఎంపికలు వంటి విభిన్న చర్యలను కలుపుతుంది. ఈ మెరుగుదలలు సురక్షితమైన మరియు నమ్మకంగా ఆన్లైన్ ట్రేడింగ్ మరియు పెట్టుబడి కోసం విశ్వసనీయమైన మరియు వినూత్నమైన ఫిన్టెక్ ప్లాట్ఫారమ్గా ఏంజెల్ వన్ స్థానాన్ని పటిష్టం చేస్తాయి. ఏంజెల్ వన్ లిమిటెడ్ చీఫ్ గ్రోత్ ఆఫీసర్ . ప్రభాకర్ తివారీ మాట్లాడుతూ, రహోహామేషాసూపర్ అనేది కేవలం ప్రచారం మాత్రమే కాదు; ఇది కీలకమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ ప్రచారం పెట్టుబడిదారులకు సాధికారత కల్పిస్తే ఏ1 సూపర్ యాప్ యొక్క పూర్తి సామర్థ్యాన్ని తెలియజేస్తుంది. మరియు వేగవంతమైన, సురక్షితమైన మరియు నమ్మదగిన అనుభవం కలిగిన వ్యాపారం. మేము వైన్ సూపర్ క్రింద సోషల్ సందేశంతో ప్రచారాన్ని ప్యాక్ చేసాము అన్నారు. అత్యుత్తమంగా అందించడం ద్వారా వినియోగదారు అనుభవాన్ని మెరుగుపరచడంలో వారి నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది, తద్వారా ఫిన్టెక్ ల్యాండ్స్కేప్ను విప్లవాత్మకంగా

# విశాఖలో హౌసింగ్.కామ్

విశాఖపట్నం విశాఖపట్నం సమగ్ర డిజిటల్ రియల్ ఎస్టేట్ ప్లాట్ఫారమ్ను స్థిరపడినహౌసింగ్.కామ్ డైనమిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ లో, హౌసింగ్.కామ్ విస్తరిస్తోంది. నగరం యొక్క అభివృద్ధి రాబోయే మార్కెట్లలో ఒకటిగా వృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ మార్కెట్లో రేటును రెండంకెలకు పెంచాలని అనేక వ్యాపార అవకాశాలను ఉపయోగించుకోవడానికి బాగా సన్నద్ధ లక్ష్యంగా పెట్టుకుంది. 2023 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 200% మైంది దక్షిణాది మార్కెట్లలో ఆన్లైన్ ఆకట్టుకునే వృద్ధితో సహా, 2021లో హోమ్ సెర్చ్ ప్లాట్ఫారమ్కు డిమాండ్ ప్రారంభించినప్పటి నుండి విశాఖ పెరగడం విశేషమైన నద. విశాఖపట్నం ఎట్నం లో హౌసింగ్.కామ్, ఇప్పుడు నివాసితులకు ప్రధాన శోధన సిటీ ఆఫ్ డెస్టినీలో తన ఉనికిని విస్త మరియు అన్వేషణ వేదికగా మనల్ని రిం చడా నికి సిద్ధంగా ఉంది. మనం స్థాపించుకోవడమే మా విశాఖపట్నంలో ప్రముఖ మరియు లక్ష్యం. మహమ్మారి డిజిటల్ పరిష్కారాల స్వీకరణను వేగవంతం చేసింది మరియు ఆన్లైన్ డిమాండ్ను పెంచింది. నవంబర్ 2021లో విశాఖపట్నంలో మా ప్రవేశం, మేము 200% కంటే ఎక్కువ అమ్మకాల వృద్ధిని చూశాము. విశాఖపట్నంలో మా అమ్మకాలు/జాబితాల ప్రయత్నాలను విస్తరించడానికి మేము కట్టుబడి ఉన్నాము మరియు ఈ ఉన్నత పథం కొనసాగుతుందని మేము విశ్వసిస్తున్నాము, అని మనస్విన్ తెలిపారు. హౌసింగ్.కామ్ రీసెర్చ్ హెడ్, శ్రీమతి అంకితా సూద్ మాట్లాడుతూ ఇండెక్స్ (హై-ఇంటెంట్ ప్రాపర్టీ కొనుగోలు యాక్టివిటీ)లోని కీలకమైన 42 నగరాల సగటు కంటే విశాఖపట్నం 22 పాయింట్లు అధికస్థాయిలో ఉంది. ఈ పెరుగుదల లు దారితీసే వృద్ధిని సాధించిందన్నారు.

## ఎకోసిస్టమ్ అనుభవాన్ని అందించే శాంసంగ్ గ్యాలక్సీ బుక్ 4




గురుగ్రామ్ - భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్సంగ్, గ్యాలక్సీ బుక్ 4 సిరీస్ కోసం ప్రీ-బుకింగ్ను ప్రారంభించింది, ఇది గ్యాలక్సీ బుక్ 4 ప్రో 360, గ్యాలక్సీ బుక్ 4 ప్రో మరియు గ్యాలక్సీ బుక్ 4 360 మోడల్స్ లభిస్తుంది. గ్యాలక్సీ బుక్ 4 సిరీస్ కొత్త ఇంటెలిజెంట్ ప్రాసెసర్, మరింత స్పష్టమైన మరియు ఇంటరాక్టివ్ డిస్ప్లే మరియు బలమైన సెక్యూరిటీ సిస్టమ్తో వస్తుంది - అంతిమ ఉత్పాదకత, చలనశీలత మరియు కనెక్టివిటీని అందించే ఏఐ పిసిల కొత్త శకాన్ని ప్రారంభించింది. ఈ మెరుగుదలలు పరికరాన్ని మెరుగుపరచడమే కాకుండా మొత్తం శాంసంగ్ గ్యాలక్సీ పర్యావరణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి, పిసిని అభివృద్ధి చేస్తాయి మరియు ఏఐ అనుభవాలను శాంసంగ్ ధృవపత్రిని వేగవంతం చేసున్నాయి శక్తివంతమైన పనితీరు కోసం ఇంటెలిజెంట్ ప్రాసెసర్లు కలిగి ఉన్న సిరీస్తో కొత్త ఇంటెల్ కోర్, అల్ట్రా 7 అల్ట్రా 5 ప్రాసెసర్ ఉంది, ఇది వేగవంతమైన సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్ , అధిక-పనితీరు గల గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్ ( మరియు కొత్తగా జోడించిన న్యూరల్ ప్రాసెసింగ్ మిళితం చేస్తుంది.

## బ్యాంక్ ఆఫ్ ఇండియా మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్

హైదరాబాద్:ఫండ్ మేనేజ్మెంట్లో 15 సంవత్సరాల గొప్ప అనుభవాన్ని కలిగి ఉన్న, బ్యాంక్ ఆఫ్ ఇండియా మ్యూచువల్ ఫండ్, మూడు అసెట్ క్లాస్లలో (ఈక్విటీ, డెట్ బంగారం) పెట్టుబడి పెట్టాలని చూస్తున్న పెట్టుబడిదారుల కోసం కొత్త ఫండ్ ఆఫర్ - బ్యాంక్ ఆఫ్ ఇండియా మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్ ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఈ మల్టీ అసెట్ కేటాయింపు వ్యూహంలో ఈక్విటీ ఈక్విటీ సంబంధిత సాధనాలు- 35% నుండి 40%, డెట్ మరియు మనీ మార్కెట్ సాధనాలు- 45% నుండి 55%, గోల్డ్ ఇటిఎఫ్- 10% నుండి 15% మరియు ఆర్ఈఐటి లు మరియు ఇన్విట్స్ - 0% నుంచి 10% వరకు ఉంటాయి. ఈ ఎన్ఎఫ్ఓ ఫిబ్రవరి 07, 2024న సబ్స్క్రిప్షన్ కోసం తెరవబడుతుంది ఫిబ్రవరి 21, 2024న ముగుస్తుంది. బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇన్వెస్ట్మెంట్ మేనేజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (బ్యాంక్ ఆఫ్ ఇండియా మ్యూచువల్ ఫండ్ కోసం ఇన్వెస్ట్మెంట్ మేనేజర్) సీఈఓ. మోహిత్ భాటియా మాట్లాడుతూ, ఏఎంసి ఆస్తుల కేటాయింపు మరియు నియమాల ఆధారిత హైబ్రిడ్ ఉత్పత్తుల నిర్మాణం మరియు నిర్వహణలో సామర్థ్యాన్ని ప్రదర్శించింది. ఈక్విటీ, బంగారం లో సెకండరీ కేటాయింపుల ద్వారా పోర్ట్ఫోలియో మిశ్రమాన్ని చూస్తున్న మా ప్రస్తుత మరియు సంభావ్య పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్ ఉంటుంది. పెట్టుబడిదారులు దీర్ఘకాలిక మూలధన లాభాలపై ఇండెక్సేషన్ యొక్క అదనపు ప్రయోజనాన్ని కూడా కలిగి వుంటారు అని అన్నారు


## స్కాల్ప్ కూలింగ్ సిస్టమ్ ప్రారంభం



వినూత్న స్ఫూర్తికి పేరుగాంచిన దేశంలో, రఘువీర్ సురూప స్థాపించిన స్టెమ్సెల్ మెడికల్ డివైజెస్, క్యాన్సర్ సంరక్షణ కోసం భారతదేశం యొక్క ప్రారంభ స్కాల్ప్ కూలింగ్ సిస్టమ్ను అభివృద్ధి చేయడం గర్వంగా ప్రకటించింది.ఇప్పుడు, అతని స్టార్టప్ ఎంటర్ప్రెన్యూర్షిప్ ప్రతిష్ఠాత్మక షార్క్ ట్యాంక్ ఇండియా సీజన్ 3 యొక్క గౌరవప్రదమైన ప్లాట్ఫారమ్లో అరంగేట్రం చేయడానికి సిద్ధంగా ఉంది. కీమోథెరపీ-ప్రేరిత జుట్టు రాలడం యొక్క బాధను స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ సొల్యూషన్స్ ద్వారా తగ్గించే ప్రయత్నాన్ని స్వాగతించింది. ఎవా స్కాల్ప్ కూలింగ్ సిస్టమ్తో రఘువీర్ ఆ విజన్ని రియాలిటీగా మార్చారు. స్టేజ్ సెట్ మరియు వ్యవస్థాపకుడు పెట్టుబడి దృష్టితో, అతను షార్క్ ట్యాంక్ ఇండియా సీజన్ 3లో గణనీయమైన ప్రభావాన్ని చూపడానికి సిద్ధమవుతున్నారు.

## మహీంద్రా మ్యానులైఫ్ మ్యూచువల్ ఫండ్ నుంచి మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్ విడుదల

హైదరాబాద్ : మహీంద్రా మహీంద్రా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (మహీంద్రా ఫైనాన్స్) మరియు మాన్యులైఫ్ ఇన్వెస్ట్మెంట్ మేనేజ్మెంట్ (సింగపూర్) పిటిఈ లిమిటెడ్ మధ్య జాయింట్ వెంచర్ మహీంద్రా మాన్యులైఫ్ మ్యూచువల్ ఫండ్, వైవిధ్యమైన ఆస్తుల తరగతుల్లో పెట్టుబడి పెట్టాలనుకుంటున్న వారికోసం కొత్త ఫండ్ ఆఫర్ 'మహీంద్రా మాన్యులైఫ్ మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్' ను విడుదల చేసింది. స్కీమ్ యొక్క ఎన్ఎఫ్ఓ, ఫిబ్రవరి 20 నుండి మార్చి 05, 2024 వరకు సబ్స్క్రిప్షన్ కోసం తెరవబడుతుంది. ఈ స్కీమ్ మార్చి 15, 2024 నుండి నిరంతర విక్రయం మరియు తిరిగి కొనుగోలు కోసం తిరిగి తెరవబడుతుంది. ఈ పథకం నిర్దిష్ట ఆస్తి తరగతులలో పెట్టుబడులను పంపకోవడం ద్వారా రిస్క్ మరియు రివార్డును సమతుల్యం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది మరియు పెట్టుబడిదారులకు ఇండెక్సేషన్ ప్రయోజనంతో ఎల్టిజిసి★ పన్నును అందిస్తుంది. ఈ స్కీమ్ను రెంజిత్ శివరామ్ రాధాకృష్ణన్ (ఈక్విటీ), రాహుల్ పాల్ (డెట్) మరియు ప్రణవ్ నిషిత్ పటేల్ (డెడికేటెడ్ ఫండ్ మేనేజర్ ఓవర్సీస్ ఇన్వెస్ట్మెంట్) నిర్వహిస్తున్నారు.




## REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

Repco Home Finance

కడప బ్రాంచ్ : నెం. 42/452-8-1, 1వ అంతస్తు, వావిల్ ప్లాజా, ఎన్జీఓ కాలనీ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా, కడప - 516002.

### ఇ-వేలం విక్రయ ప్రకటన

రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్కు తనఖా పెట్టిన స్థిరాస్తుల విక్రయం.

సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్స్ట్రక్షన్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద

ఇ-వేలం తేది/సమయం: 02-04-2024, సమయం: 11.00 a.m సా॥ 12.00 p.m

(5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో)

ఇ-బిడ్లను సమర్పించుటకు ఆఖరి తేది మరియు సమయం: 01-04-2024 సా॥ 4.00 గంటలు

రిజర్వ్ ధర: రూ. రూ.18,03,000/- EMD (రిజర్వ్ ధరలో 10%) రూ.1,80,300/-

తేది : 15.02.2024

అధీకృత అధికారి
రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.

# రానున్న రోజుల్లో డబుల్ ఇంజిన్ సర్కార్‌ను ఏర్పాటు చేస్తాం

**● ఆరు గ్యారెంటీలనూ అమలు చేస్తామన్న పొన్నం**
**● సమ్మక్క, సారలమ్మ జాతరకు ఆరువేల బస్సులు కేటాయించాం : మంత్రి పొన్నం**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రానున్న రోజుల్లో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు చేస్తామని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో నేడు ఆయన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలనూ తాము అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే అధికారంలోకి వచ్చామని, రానున్న రోజుల్లో కేంద్రంలోనూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ, శివాజీల ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమ్మక్క, సారలమ్మ జాతరకు ఆరువేల బస్సులు కేటాయించినట్లు చెప్పారు. అందుకే గ్రామాలలో ఈ నెల 25వ తేదీ వరకు బస్సుల కొరత ఉంటుందని తెలిపారు. తాను లోక్ సభ సభ్యుడిగా ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధి నేటికీ కనిపిస్తోందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు.

# కల్కి ధామ్‌కు ప్రధాని మోదీ శంకుస్థాపన

**● 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత.. నాకు అవకాశం ● దేశంలోని యాత్రా స్థలాల అభివృద్ధి ఆరంభం ● నగరాల్లో అత్యాధునిక మౌలిక సదుపాయాలకూ శ్రీకారం ● మంచి పనులన్నీ నాకు మిగిల్చిన నాటి పాలకులకు ధన్యవాదాలు ● 7 ఏళ్లలో యూపీలో అద్భుతమైన అభివృద్ధి ● ఇన్వెస్టర్స్ సదస్సులో ప్రధాని మోడీ**



సంభాల్... తాను నెరవేర్చేందుకే కొందరు మంచి పనులను తన కోసం వదిలి వెళ్లారని ప్రధాని నరేంద్ర మోదీ యూపీలో జరిగిన కల్కి ధామ్ శంకుస్థాపన కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్లోని సంభాల్ పరిధిలోని ఐంచోడ కాంబోహ్లోని శ్రీ కల్కి ధామ్ ఆలయానికి ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కల్కి ధామ్కు శంకుస్థాపన చేయడం తనకు దక్కిన వరమని, ఈ ఆలయం భారతీయుల విశ్వాసానికి మరో కేంద్రంగా అవతరిస్తుందని అన్నారు. ఇక్కడి ప్రజల 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత కల్కి ధామ్కు శంకుస్థాపన చేసే అవకాశం తనకు లభించిందని మోదీ పేర్కొన్నారు. తన కోసమే కొందరు మంచి పనులు వదిలి వెళ్లారని, భవిష్యత్తులో ఏ మంచి పని మిగిలిపోయినా మహనీయులు, ప్రజల ఆశీస్సులతో వాటిని పూర్తి చేస్తామన్నారు. ఈ ఆలయంలో పది గర్భాలయాలు ఉంటాయని తెలిపారు. ఈరోజు ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి అని, ఈ రోజు మరింత పవిత్రమైనదని, ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా మారుతుందని అన్నారు. ఒకవైపు దేశంలోని యాత్రా స్థలాలను అభివృద్ధి చేస్తూనే, మరోవైపు నగరాల్లో అత్యాధునిక మౌలిక సదుపాయాలను కూడా కల్పిస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

భారీ స్థాయిలో నిర్మితం కాబోతున్న ఈ కల్కిధామ్ ఎంతో ప్రత్యేకంగా నిలవనున్నదని, గర్భాలయంలో దశావతారాలు ఉంటాయన్నారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ నేడు భారతదేశ వారసత్వ సంపద ప్రపంచ వేదికపై గుర్తింపు పొందుతున్నదన్నారు. అలాగే యూపీ పర్యటనలో భాగంగా.. లక్నోలోని ఉత్తరప్రదేశ్ ఇన్వెస్టర్స్ సదస్సులో మోదీ పాల్గొన్నారు. గ్రౌండ్ బ్రేకింగ్ 4వ ఎడిషనను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఎం మోదీ మాట్లాడారు. గడిచిన 7 ఏళ్లలో యూపీలో అద్భుతమైన అభివృద్ధి జరిగిందని అన్నారు.రెడ్ టేప్ సంస్కృతి పోయి.. రెడ్ కార్పెట్ సంస్కృతి వచ్చిందని చెప్పారు. యూపీలో పెట్టుబడులు పెట్టడానికి పలు కంపెనీలు ముందుకొస్తున్నాయని మోదీ తెలిపారు. భారత్లో అభివృద్ధిపై విదేశాల్లో చర్చ జరుగుతోందని అన్నారు.

# రైతులతో ముగిసిన నాలుగో విడత చర్చలు

**● కనీస మద్దతు ధరపై కేంద్రం కీలక ప్రతిపాదన ● ప్రభుత్వ ఏజెన్సీలు కనీస మద్దతు ధరకు కొనుగోలు చెస్తాయి ● కొనుగోలు చేసే పరిమాణంపై ఎటువంటి పరిమితి ఉండదు ● నిపుణుల అభిప్రాయాలు కూడా తీసుకొని ఒక నిర్ణయానికి వస్తామన్న రైతులు ● పరిష్కారం లభించకపోతే ఫిబ్రవరి 21న చలో ఢిల్లీకి నిర్ణయం**



చండీగఢ్: డిమాండ్ల సాధనకై దిల్లీ చలో పేరిట ఆందోళన చేపట్టిన రైతులతో కేంద్రం జరిపిన నాలుగో విడత చర్చలు ముగిశాయి. ఆదివారం సాయంత్రం 8:15 గంటలకు ప్రారంభమైన ఈ భేటీ సోమవారం తెల్లవారుజామున ఒంటి గంట వరకు కొనసాగింది. ప్రభుత్వం తరఫున వ్యవసాయశాఖ మంత్రి అర్జున్ ముండా, వాణిజ్య మంత్రి పీయూష్ గోయెల్, హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ రైతు నేతలతో చర్చలు జరిపారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ సైతం ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం గోయెల్ విలేకరులతో మాట్లాడుతూ.. రైతులతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత ఐదేళ్లపాటు పప్పుధాన్యాలు, మొక్కజొన్న, పత్తి పంటలను ప్రభుత్వ ఏజెన్సీలు కనీస మద్దతు ధర కు కొనుగోలు చేస్తాయని తమ బృందం ప్రతిపాదించినట్లు చెప్పారు. కందులు, మినుములు, మైసూర్ పప్పు, మొక్కజొన్న పండించే సాగుదారులతో ఎన్సీసీఎఫ్, ఎన్ఏఎఫ్ఈడీ వంటి సహకార సంఘాలు ఒప్పందం కుదుర్చుకుంటాయని తెలిపారు. కొనుగోలు చేసే పరిమాణంపై ఎటువంటి పరిమితి ఉండదని పేర్కొన్నారు. దీని కోసం ఒక పోర్టల్ కూడా అభివృద్ధి చేస్తామన్నారు. తమ ప్రతిపాదనల వల్ల పంజాబ్లో వ్యవసాయానికి రక్షణ లభిస్తుందని తెలిపారు.

భూగర్భ జలమట్టాలు మెరుగవుతాయన్నారు. సాగు భూములు నిస్సారంగా మారకుండా ఉంటాయని చెప్పారు. ప్రభుత్వ ప్రతిపాదనలపై రైతు నేత శర్వాన్ సింగ్ పంధేర్ స్పందించారు. దీనిపై సోమ, మంగళవారాల్లో తమ సంఘాలతో చర్చిస్తామన్నారు. నిపుణుల అభిప్రాయాలు కూడా తీసుకొని ఒక నిర్ణయానికి వస్తామని తెలిపారు. రుణమాఫీ వంటి డిమాండ్లు ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయన్నారు. దీనిపై రెండు రోజుల్లో స్పష్టత వస్తుందని చెప్పారు. ప్రస్తుతానికి దిల్లీ చలో కార్యక్రమాన్ని నిలిపివేశామని.. ఒకవేళ తమ డిమాండ్లన్నింటికీ పరిష్కారం లభించకపోతే ఫిబ్రవరి 21న తిరిగి ప్రారంభిస్తామని వెల్లడించారు. ఫిబ్రవరి 8, 12, 15న జరిగిన చర్చలు ఎలాంటి ఫలితం తేలకుండా ముగిసిన విషయం తెలిసిందే. దిల్లీ చలో పేరిట దేశ రాజధానిలోకి ప్రవేశించేందుకు వచ్చిన రైతులను పోలీసులు ఫిబ్రవరి 13న శివారులోని శంభు, ఖనౌరీ ప్రాంతంలో అడ్డుకున్నారు. అప్పటి నుంచి వారు అక్కడే బైఠాయించి ఆందోళన చేపట్టారు. సంయుక్త కిసాన్ మోర్చా (నాన్-పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా ఈ కార్యక్రమానికి పిలుపునిచ్చాయి. కనీస మద్దతు ధరపై () చట్టంతో పాటు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలు, రైతులు, వ్యవసాయ కూలీలకు పింఛన్లు, పంట రుణాల మాఫీ, విద్యుత్ ఛార్జీలపై టారిఫ్ల పెంపు నిలుపుదల, 2021 నిరసన సమయంలో రైతులపై నమోదైన కేసుల ఎత్తివేత, అప్పటి ఆందోళనల్లో మరణించిన రైతు కుటుంబాలకు పరిహారం, భూసేకరణ చట్టం 2013 పునరుద్ధరణ వంటివి అన్నదాతల డిమాండ్లలో ప్రధానమైనవి.

# కాంగ్రెస్‌కు అఖిలేష్ యాదవ్ ఆఫర్



లక్నో: 2024 లోక్సభ ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా ప్రధాన ప్రతిపక్షాలన్నీ చేతులు కలిపి ఇండియా కూటమిగా ఏర్పడిన విషయం విదితమే. అయితే ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ కాంగ్రెస్, కూటమి భాగస్వామ్య పక్షల మధ్య సీట్ల పంపకం విషయంలో చిక్కులు తలెత్తాయి. కాంగ్రెస్తో సీట్ల పొత్తుపై అభ్యంతరాలు రావడంతో ఒక్కో పార్టీ తాము ఒంటరిగానే పోటీ చేస్తామని ప్రకటిస్తున్నాయి. దీంతో అసలు ఇండియా కూటమి వచ్చే ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తుందా లేదా అనేది సస్పెన్స్గా మారింది. ఈ తరుణంలో తాజాగా ఉత్తరప్రదేశ్లో తమ మద్దతు కావాలంటే సమాజ్ వాదీ పార్టీ కాంగ్రెస్కు కొత్త షరతును విధించింది. ఉత్తరప్రదేశ్లో మొత్తం 80 లోక్సభ స్థానాలు ఉండగా.. కాంగ్రెస్ పోటీ చేసేందుకు 15 స్థానాలు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సమాజ్వాదీ వెల్లడించినట్లు సమాచారం. కాగా 2019 లోక్సభ ఎన్నికలలోకాంగ్రెస్ మొత్తంగా 52 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఉత్తర ప్రదేశ్లో కేవలం రాయ్బరేలీలో మాత్రమే కాంగ్రెస్(సోనియా గాంధీ) గెలిచింది.

అయితే అమేథీలో స్మృతి ఇరానీ చేతిలో రాహుల్ గాంధీ ఓడిపోయిన విషయం తెలిసిందే. అయితే ఆ ఎన్నికల్లో సమాజ్వాదీ పార్టీ అమేథీ, రాయ్బరేలీలో పోటీకి దూరంగా ఉంది. అయితే ఈసారి మాత్రం కాంగ్రెస్కు 15 సీట్లు ఇస్తామని సమాజ్వాదీ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఒకవేళ పొత్తు కుదిరితే ఇతర స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేయలేదని తెలిపింది. ఈ ప్రకటనపై కాంగ్రెస ఇంకా స్పందించలేదు. మరి ఎలా రియాక్ట్ అవుతుందో చూడాలి. అంతేగాక కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్రలో చేరాలని సమాజ్వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ తీసుకున్న నిర్ణయం కూడా ఇప్పుడు హస్తం పార్టీ ఆఫర్ అంగీకరించడంపై ఆధారపడి ఉంది.

కాంగ్రెస్తో అనేకసార్లు చర్చలు జరిపాము. అనేక జాబితాలను మార్చుకున్నాము. సీట్ల పంపకం పూర్తయినప్పుడు సమాజ్ వాదీ పార్టీ వారి న్యాయ యాత్రలో పాల్గొంటుంది అని అఖఖిలేష్ యాదవ్ పేర్కొన్నారు.కాగా రాహుల్ భారత్ జోడో న్యాయ యాత్ర ప్రస్తుతం ఉత్తరప్రదేశ్లో సాగుతోంది. ఆదివారం ప్రయాగ్రాజ్ నుంచి తిరిగి ప్రారంభమైంది. కాంగ్రెస్ నేతలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ బాబుగంజ్లో బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. యాత్రలో అఖిలేష్ యాదవ్ పాల్గొనడంపై కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్ఛార్జ్ జనరల్ సెక్రటరీ జైరాం రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్‌ని వీడట్లే

**పుకార్లకు కమలనాథ్ చెక్**



భోపాల్ ,,, మధ్య ప్రదేశ్లో కాంగ్రెస్కు షాక్.. పార్టీ వీడనున్న సీనియర్ నేత కమల్నాథ్.. కొడుకుతో పాటు బీజేపీలోకి మాజీ సీఎం.. గత రెండు రోజులుగా వినిపిస్తున్న వార్తలివీ.. ఈటీవల జరిగిన మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం తర్వాత పార్టీ చీఫ్ పదవి నుంచి తనను తొలగించడంతో అధిష్టానంపై కోపం ఉన్న మాజీ సీఎం కమల్నాథ్ తన కుమారుడు నకుల్నాథ్తో కలిసి బీజేపీలో చేరుతారన్న ఊహాగానాలు ఊపందుకున్నాయి. దీనికి తోడు రాష్ట్రం నుంచి రాజ్యసభకు అవకాశం ఇస్తారనుకుంటే కమల్నాథ్కు హస్తం మొండిచేయి చూపడంతో ఆయన మరింత అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. తాజాగా కమల్నాథ్ పార్టీ వీడటంపై క్లారిటీ వచ్చింది. సోమవారం రాహుల్ గాంధీ, మల్లికార్జున కమల్ నాథ్తో భేటీ అయి బుజ్జగించారు. దీంతో బీజేపీలో చేరికపై కమలనాథ్ యూటర్న్ తీసుకున్నారు.

కాంగ్రెస్లోనే కొనసాగుతానని వెల్లడించారు. అంతకముందే కమల్నాథ్ ఏ పార్టీలో చేరడం లేదని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జితేంద్ర సింగ్ ఆదివారం సాయంత్రం వెల్లడించారు. ప్రస్తుత మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీతూ పట్వారి కూడా ఇదే విషయాన్ని వెల్లడించారు. 'ఇది కమల్నాథ్పై జరిగిన కుట్ర. నేను ఆయనతో మాట్లాడాను. ఇవన్నీ వదంతులు మాత్రమేనని, తాను కాంగ్రెస్ వ్యక్తినని, కాంగ్రెస్ వ్యక్తిగా కొనసాగుతానని.. తన చివరి శ్వాస వరకు కాంగ్రెస్ భావజాలాన్ని కొనసాగిస్తానని చెప్పారు. ఇది ఆయన సొంత ఆలోచనలు, ఆయనే ఇదంతా చెప్పారు అని వెల్లడించారు.

# కారు.. కమలం కలిసి పోటీ చేసేనా?

**రేవంత్ దూకుడుకు కళ్లెం వేయాలంటే పొత్తు పొడవాల్సిందేనా**

**రాజకీయాల్లో శాశ్వత మిత్రులు.. శత్రువులు ఉండరు**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః గడిచిన కొద్దిరోజులుగా తెలంగాణ రాజకీయాల్లో ఒక ఆసక్తికర రాజకీయ చర్చ నడుస్తోంది. తెలంగాణ విపక్షం బీఆర్ఎస్.. మరో పార్టీ బీజేపీ మధ్య ఎన్నికల పొత్తు పొడవనుందన్న మాట బలంగా వినిపిస్తోంది. ఇందులో నిజం మాట ఎంతన్నది ఒక మాట అయితే.. ఈ రెండు పార్టీల మధ్య పొత్తు పొడవాలని బలంగా అనుకుంటున్న వారెవరు? అన్నది ప్రశ్న. కమలం వర్సెస్ కారు పార్టీల మధ్య నడిచిన లడాయి అంతా ఇంతా కాదు. ఒకరిపై ఒకరు అనుకున్న మాటలు ఒక రేంజ్ లో ఉంటాయి. అంతేనా.. డైలీ బేసిస్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఉద్దేశించి మంత్రి హోదాలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు.. అన్న మాటలు తక్కువేం కావు. అయితే..రాజకీయాల్లో శాశ్వత మిత్రులు.. శాశ్వత శత్రువులు అన్నది ఎవరూ ఉండరన్న నానుడికి తగ్గట్లే.. కమలం.. కారు మధ్య పొత్తు పొడవాలన్న డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. అయితే.. ఈ ప్రపోజల్ వచ్చింది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నుంచి అని చెబుతున్నా.. వాస్తవం మాత్రం అందుకు భిన్నమని చెబుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బలంగా ఎదుర్కోవాలంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో కమలం పార్టీతో దోస్తానా చేయటానికి మించిన ప్రత్యామ్నాయం మరేమీ లేదన్న మాట కారు పార్టీ నేతల నోటి నుంచి పార్టీ అధినేత కేసీఆర్ దగ్గర వ్యాఖ్యానిస్తున్నట్లు చెబుతున్నారు.

ఇక్కడ మర్చి పోలేని పాయింట్ ఏమంటే.. కేసీఆర్ వద్దకు వెళ్లి.. ఈ తరహా సూచన లు చేసే సత్తా ఎవరికి ఉంది? ఆయన మనసుకు భిన్నంగా మాట్లాడే ధైర్యం ఎవరికి ఉంది? ఓవైపు మోడీని ఉద్దేశించి అన్నేసి మాటలు అనేసి.. ఇప్పుడు ఎన్నికల్లో పొత్తు అంటే అదేమీ చిన్న మాట కాదు. పరిస్థితి బాగోలేనప్పుడు.. టైం ఎదురుతిరిగిన వేళ మోడీషాల వద్దకు వెళ్లి పొత్తు మాట మాట్లాడితే వారి నుంచి వచ్చే ప్రపోజల్స్ ఎంతలా ఉంటాయన్నది ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయినప్పటికీ సిద్ధమంటే దానికి కారణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాత్రమే చెప్పాలి. ఆయన దూకుడుకు కళ్లాలు వేసేందుకు



బీజేపీతో ప్రస్తుతానికి చేతులు కలిపితే.. ఆ తర్వాత చేయాల్సింది చేయొచ్చన్నది గులాబీ నేతల మాటగా చెబుతున్నారు. ఇంతకూ కేసీఆర్ వద్దకు బీజేపీతో పొత్తు ప్రస్తావన తీసుకెళ్లింది ఎవరు? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. విశ్వసనీయ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం మాజీ మంత్రి కం గులాబీ పార్టీలో కీలక భూమిక పోషించే కుమారరత్నం కేటీఆర్ నుంచే ఈ ప్రపోజల్ వెళ్లినట్లుగా తెలుస్తోంది. దీనికి హరీశ్ ఆమోదం కూడా ఉందంటున్నారు. అంతకంతకూ ఎక్కువ అవుతున్న రేవంత్ అధిక్యాన్ని తగ్గించేందుకు కేటీఆర్ ఈ సూచన చేసినట్లుగా చెబుతున్నారు. బీజేపీతో చేతులు కలిపితే.. రాష్ట్రంలో బీజేపీ మిత్రపక్షంగా మారటంతో పాటు.. కేంద్రంలో పవర్ లోకి వచ్చే మోడీ సర్కారుతో రేవంత్ దూకుడుకు కళ్లాలు వేయొచ్చన్నది ఆలోచనగా చెబుతున్నారు. ప్రస్తుతానికి రేవంత్ గండం నుంచి బయటపడేందుకు బీజేపీతో చెలిమి చేసినా తప్పేం కాదన్నది కేటీఆర్ ఆలోచనగా చెబుతారు. బీజేపీతో చేతులు కలపటం ఎందుకు? అంటూ ప్రశ్నించే గులాబీ నేతలు మిస్ అయ్యే అసలు పాయింట్ ఏమంటే.. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ కు రెండు.. మూడు స్థానాలకు మించి గెలిచే అవకాశం లేదంటున్నారు. అదే జరిగితే ఉనికికే ప్రమాదంగా మారుతుందని.. పార్టీ మనుగడ ప్రశ్నార్థకమవుతుందని.. ఇలాంటి పరిస్థితుల్లో బీజేపీతో పొత్తు పెను ప్రమాదం నుంచి బయటపడేలా చేస్తుందన్నది గులాబీ ముఖ్యనేత ఆలోచనగా చెబుతున్నారు.



# రెడ్‌లైన్ దాటుతున్నారు

**బ్రెజిల్ అధ్యక్షుడిపై నెతన్యాహు ఫైర్**

గాజా : గాజాలో మారణహోమాన్ని హోలోకాస్ట్తో పోలుస్తూ బ్రెజిల్ అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్రంగా ఖండించారు. ఆఫ్రికన్ యూనియన్ సమ్మిట్లో అధ్యక్షుడు లులా డ సిల్వా హమాస్-ఇజ్రాయెల్ యుద్ధం గురించి మాట్లాడుతూ.. ఇది యుద్ధం కాదు. మారణహోమం. ఇది ఇరువర్గాల సైనికుల మధ్య జరుగుతోన్న యుద్ధం కాదు. సంసిద్ధులైన ఆర్మీ చేతిలో మహిళలు, చిన్నారులు బలవుతున్నారు. గాజాలోని పాలస్తీనా ప్రజలు ఎదుర్కొంటున్నది గతంలో ఎన్నడూ చవిచూడలేదు. ఒక్క హిట్లర్ విషయంలో తప్ప. ఆయన యూదులను చంపాలనుకున్నప్పుడు జరిగింది అని నెతన్యాహు ప్రభుత్వ చర్యలను ఖండించారు. బ్రెజిల్ రెడ్లైన్ దాటుతోందంటూ నెతన్యాహూ ఆగ్రహం వ్యక్తంచేశారు.

ఇజ్రాయెల్ తనను తాను రక్షించుకోవడానికి ఈ యుద్ధం చేస్తోందని, అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగానే చర్యలు తీసుకుంటున్నామని స్పష్టంచేశారు. అలాగే లులా డ సిల్వా వ్యాఖ్యలకు నిరసనగా తమ దేశంలోని బ్రెజిల్ రాయబారికి ఇజ్రాయెల్ సమన్లు ఇచ్చింది. రెండో ప్రపంచయుద్ధంలో యూదులపై నాజీలు సాగించిన నరమేధాన్ని హోలోకాస్ట్ అంటారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్ )పై ఉగ్రదాడి జరిపి సుమారు 250 మందిని హమాస్ తన చెరలో బంధించింది. తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా కొందరు విడుదలైనా.. ఇంకా పదుల సంఖ్యలో మిలిటెంట్ల వద్దే బందీగా ఉన్నారు. ఈక్రమంలో ఇజ్రాయెల్ వార్ కెబినేట్ సభ్యుడు బెన్నీ గాంట్జ్ హెచ్చరికలు చేశారు. రంజాన్ కల్లా మా బందీలు ఇంటికి చేరకపోతే.. మా పోరాటం అన్నివైపులా తీవ్రమవుతుంది అని వార్నింగ్ ఇచ్చారు. ఇస్లాంను పాటించేవారికి రంజాన్ నెల పవిత్రమైనది. అది మార్చి 10 నుంచి ప్రారంభం కానుందని తెలుస్తోంది.

# బీఆర్ఎస్ పాలనలో నాకు అవమానం జరిగింది



తెలంగాణ బ్యూరోప్రతినిధిః హైకోర్టులో నాపై విధించిన సస్పెన్షను కొట్టి వేస్తూ ఇచ్చిన తీర్పుతో నేను నా కుటుంబం ఎంతో సంతోష ఎడుతున్నాము. అది కూడా ఇంత తొందరగా మాకు న్యాయం చేసిన న్యాయస్థానానికి గౌరవ జడ్జి గారు వుల్లా కార్తీక్ గారికి హృ ఎదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేను కుంటున్నామని హకీంపేట్ స్కూల్ ఓఎస్డీ హరికృష్ణ తెలిపారు. అప్పటి ప్రభుత్వంలోని ప్రిన్సిపల్ సెక్రెటరీ గారికి, సాట్స్ మేనేజింగ్ డైరెక్టర్ గారికి అడ్మినిస్ట్రేషన్ స్వేచ్ఛ ఇచ్చి ఉంటే వాళ్లు సమగ్రమైన ఎంక్వయిరీ చేయించి విద్యార్థులు మరియు సిబ్బంది మాట విని మాకు న్యాయం చేసే వాళ్ళు కానీ ఆదివారం నాడు హడావిడిగా ప్రొద్దున 9 గంటలకే ప్రెస్ మీట్ పెట్టి నన్ను సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజసం. అప్పటి ప్రభుత్వము లోని పెద్దల ఒత్తిళ్లకు నేను తలో లేదని కుట్ర చేసి ఇరికించి సస్పెండ్ చేశారు. నిజాయితీగా పని చేస్తున్న నా పైన నిజానిజాలు తెలుసుకోకుండా అహంకారంతో ట్వీట్ చేసిన ఎమ్మెల్సీ కవిత, అలాగే ఉద్యోగ సంఘ నాయకుడిగా ఉండి మంత్రి అయిన శ్రీనివాస్ గౌడ్ తన స్వార్థంతో పై వాళ్ళ మన్నులను పొందడం కోసం నన్ను బలి చేశారు. అప్పుడు ఉన్న సాట్స్ చైర్మన్ ఈడిగ ఆంజనేయ గౌడ్, ఆయన పిఏ రిటైర్డ్ నరసయ్య, మాజీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి లు సీట్ల కేటాయింపు పై నన్ను ఒత్తిడికి గురి చేశారు. ఇంకా అప్పటి సీఎం కెసిఆర్ పేషీలోని భూపాల్ రెడ్డి ఆఫీసరుకు రోజు మసాజ్ చేసే వ్యక్తి కొడుకుకు సీటు ఇవ్వలేదని ఆ ఆఫీసర్ తో కలిసి అందరు ఆడిన నాటకంలో నన్ను బలి పశువును చేశారు. నేను ఒక బిసి ఉద్యోగిని కాబట్టే నన్ను జైలుకు పంపిస్తాము కఠిన చర్యలు తీసుకుంటాము అని నన్ను సస్పెండ్ చేసి అదే రోజు స్కూల్లో నా స్థానంలో ఒక వెలమ సామాజిక వర్గానికి చెందిన ఒక కాంట్రాక్ట్ ఎంప్లాయిని నియమించారు. అది రాష్ట్రస్థాయి పోస్టు అని అందులో కాంట్రాక్ట్ ఎంప్లాయ్ ని యమించరాదని నిబంధనలు మర్చిపోయారు, అంటే అప్పటి ప్రభుత్వంలో పైవాళ్ళు ఏమి చెబితే అదే అదే వేదం. ఇన్ని సంవత్సరాలలో సంపాదించుకున్న నా కుటుంబ గౌరవ మర్యాదల ను నాశనం చేసిన అందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రిని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ప్లాస్టిక్ రహిత మేడారం జాతరకు ప్రజలు సహకరించాలి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన సేవ్ మేడారం క్లీన్ మేడారం క్లీన్ మేడారం సే నోటు ప్లాస్టిక్ గోడపత్రికలను ప్రపంచ పర్యావరణ సంస్థ గ్లోబల్ చైర్మన్ డాక్టర్ హరి ఇప్పనపల్లి సంస్థ అధ్యక్ష డాక్టర్ డాక్టర్ సిహెచ్ భద్ర ఆధ్వర్యంలో సంస్థ ప్రధాన కార్యదర్శి కోనేటి నిఖిల్ సాయి సంస్థ ప్రతినిధి స్వర్గం మహేష్ లు హైదరాబాదులో ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటుచేసిన ఆత్రికేయుల సమావేశంలో సంయుక్తంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మన తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచ పర్యావరణ సంస్థ గ్లోబల్ చైర్మన్ డాక్టర్ హరి ఇప్పనపల్లి మాట్లాడుతూ.. ప్రపంచ పర్యావరణ సంస్థ గత 12 సంవత్సరాలుగా చేస్తున్న కృషిని అభినందించారు రెండు కోట్ల మంది మేడారం మహా జాతరలో అతి గొప్ప మహా జాతర భక్తులందరూ మేడారం మేడారం పరిసర ప్రాంతాల్లో ఉన్న జీవవైవిధ్యాన్ని జీవులను వృక్షాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భక్తురాలు మీద భక్తుడు మీద ఉంది ఈ జాతరలో విచ్చలవిడిగా కాలుష్యాన్ని విడుదల చేయకుండా ప్లాస్టిక్ ని విచ్చలవిడిగా భారీ ఎక్కడ పడితే అక్కడ పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త తీసుకోవాలని రాష్ట్ర ప్రజలకు దేశ ప్రజలకు పేరుపేరునా విజ్ఞప్తి చేశారు. మేడారం మహా జాతరలో ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో వెయ్యి మంది వాలంటరీ ఏర్పాటు చేస్తే ప్రతి ఒక్కరికి ప్లాస్టిక్ ఉత్పత్తులు ప్లాస్టిక్ వాటర్ బాటిల్ వల్ల జరిగే అనర్థాలు మేడారం జాతరలో జరిగే కాలుష్య కసారంపై అవగాహన కల్పిస్తూ డాక్యుమెంటల్ ప్రదర్శించబోతున్నాం అందుకోసం ప్రభుత్వం నుంచి మీడియా నుంచి పోలీస్ శాఖ వారి నుంచి రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ ప్రతి ఒక్కరి సంపూర్ణ సహాయ సహకారాలు కావాలని ప్రపంచ పర్యావరణ సంస్థ బృందం పేరుపేరునా విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా సంస్థ రూపొందించిన గుడ్డ సంచులను సంస్థ గ్లోబల్ చైర్మన్ డాక్టర్ హరి ఇప్పనపల్లి గారు అధికారికంగా ప్రారంభించి ఉచితంగా లక్ష క్లాత్ బ్యాగులను తమ సంస్థ ఆధ్వర్యంలో అందరికీ జాతర నాలుగు రోజులు పంచుతామని తెలియపరిచారు జాతర అనంతరం యుద్ధ ప్రాతిపాదికన ప్రభుత్వం ప్రభుత్వ యంత్రాంగం ప్లాస్టిక్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు నిర్మూలించి రీసైక్లింగ్ రివ్యూ చేసి మేడారంలో ఉన్న జంతువులను జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందన్నారు. ప్రపంచ పర్యావరణ సంస్థ నిరంతరం ప్రజలను చైతన్యవంతులను చేస్తూ విద్యార్థులను పాఠశాలలను మొదలుకొని విశ్వవిద్యాలయం వరకు అతి గొప్ప ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.

## గ్రూప్ 1 నోటిఫికేషన్‌ను రద్దు చేసిన టీఎస్పీఎస్సీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గ్రూప్ 1 నోటిఫికేషన్ను రద్దు చేస్తూ సోమవారం టీఎస్పీఎస్సీ వెబ్ నోట్ ఇచ్చింది. 2022 ఏప్రిల్ నెలలో 503 పోస్టులతో గ్రూప్ 1 నోటిఫికేషన్ను విడుదల చేసింది. అయితే పేపర్ లీకేజీ కారణంగా కమిషన్ ఒకసారి ప్రిలిమ్స్ను రద్దు చేసింది. రెండోసారి నిర్వహించిన ప్రిలిమ్స్ను తెలంగాణ హైకోర్టు రద్దు చేసింది. సరైన నిబంధనలు పాటించలేదంటూ హైకోర్టు రెండోసారి ప్రిలిమ్స్ను రద్దు చేసింది. అదే సమయంలో ఇటీవల మరో 60 గ్రూప్ 1 పోస్టులకు ప్రభుత్వం అంగీకరించింది. పాత 503, కొత్త 60 పోస్టులు... మొత్తం 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ ఇచ్చేందుకు కమిషన్ యోచిస్తోంది. ఈ క్రమంలో గత ఏడాది గ్రూప్ 1 నోటిఫికేషన్ను టీఎస్పీఎస్సీ రద్దు చేసింది.



# కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయండి

### యువనేత లోకేష్ కు సమగ్రశిక్షా ఎంప్లాయిస్ ఫెడరేషన్ విజ్ఞప్తి

విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : రాబోయే ప్రజాప్రభుత్వంలో పాఠశాల విద్యాశాఖ పరిధిలోని సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సమగ్రశిక్షా కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రతినిధులు యువనేత లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. సోమవారం విశాఖ నార్త్ శంఖారావం సభకు ముందు వారు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న డేటాఎంట్రీ ఆపరేటర్లు, ఎంఐసి కోఆర్డినేటర్లు, మండల లెవల్ అకౌంటెట్స్, మెసెంజర్స్, సిఆర్ఎంటిలు, సహిత విద్యా రిసోర్స్ పర్సన్లు, భవిత ఆయ, ఫిజియోథెరపిస్టులు, హైస్కూలు, అప్పర్ ప్రైమరీ స్కూళ్లలో పనిచేస్తున్న సిబ్బంది, కస్తూరిబా స్కూళ్లలో పనిచేస్తున్న సిబ్బంది, రాష్ట్ర కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది కలిపి మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 25వేలమంది ఉన్నారు. ఎలాంటి ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత లేకుండా తక్కువ వేతనాలతో పనిచేస్తూ పెరిగిన ధరలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కల్పించడం లేదు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ, పెన్షన్ సదుపాయం లేదు. సమగ్రశిక్షాలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయడంతోపాటు పెన్షన్ సదుపాయం కల్పించాలని వారు కోరారు. యువనేత లోకేష్ స్పందిస్తూ రాబోయే ఎన్నికల్లో టిడిపి-జనసేన ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సమగ్రశిక్షా కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలపై ఆయా సంఘాలతో చర్చించి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.

# వాలంటీర్లను వంచిస్తున్న జగన్

- వాలంటీర్ల పేరుతో ఏటా రూ.617 కోట్ల అవినీతి
- 1,02,836 మంది వాలంటీర్ల డేటా నమోదు కాలేదు
- గ్రామ, వార్డు సచివాలయాల చట్టంలో ఎక్కడా వాలంటీర్ అనే పేరు ఉండదు
- వ్యక్తిగత ప్రయోజనం కోసం ప్రైవేటు ఏజెన్సీకు అనుచిత లబ్ధి
- వాలంటీర్ల ద్వారా సేకరించిన ప్రజల వ్యక్తిగత సమాచారం ఎవరి చేతుల్లోకి వెళ్తోంది?
- వాలంటీర్ వ్యవస్థ లోపాలను ప్రశ్నించిన పవన్ కళ్యాణ్‌పై కేసులు పెట్టారు
- తెనాలిలో మీడియా సమావేశంలో జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్



తెనాలి, సూర్య బ్యూరో ప్రతినిధి : ప్రజలకు సులభతరమైన సేవ పేరుతో వాలంటీర్లను భారీగా ఏర్పాటు చేశామని చెబుతున్న వలంటీర్లలో 1,02,836 మంది వాలంటీర్ల డేటా అసలు నమోదు కాలేదు. వారున్నారా..లేరా..? అనే దానిపై స్పష్టత లేదు. మరి వారికిస్తున్న గౌరవ వేతనం ఎవరి జేబుల్లోకి వెళ్తోంది..? ప్రతి ఏటా డేటా లేని వలంటీర్ల కోసం ప్రభుత్వం ఇస్తున్న రూ.617 కోట్ల గౌరవ వేతనాలు ఎవరు మింగేస్తున్నారు..? అసలు వీరంతా ఎవరు. ఎక్కడున్నారని జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. ప్రతి ఏటా డేటా నమోదు కాని వాలంటీర్ల కోసం చెల్లిస్తున్న గౌరవ వేతనం మొత్తం రూ.617 కోట్లు. అంటే నెలకు రూ.51 కోట్లు అన్నారు. డేటా లేని వాలంటీర్లకు ఏ పద్ధతిలో గౌరవ వేతనాలు ఇస్తున్నారో, ఎవరికి ఇస్తున్నారో బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

వాలంటీర్ల పేరుతో జరుగుతున్న భారీ అవినీతిలో ఎవరి పాత్ర ఏమిటో ప్రజల ముందు పెట్టాలన్నారు. తెనాలిలో సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ వాలంటీర్ల డేటా లేని టాప్ 5 జిల్లాల వివరాలు చూస్తే తూర్పుగోదావరి 19,366, గుంటూరు 13,066, కృష్ణా 11,725, చిత్తూరు 11,400, విశాఖపట్నం జిల్లాల్లో 10,586 మంది వాలంటీర్ల డేటా ఇప్పటికీ కనిపించడం లేదన్నారు.

చట్టబద్ధత కల్పించడంలోనూ జగనన్న మోసం : అసలు వాలంటీర్లు ఎవరికి రిపోర్టు చేయాలి..? వీరికి సంబంధించిన అధికారి ఎవరు అనేది ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. వాలంటీర్ల వ్యవస్థ లోపాలపై పవన్ కళ్యాణ్ ప్రశ్నించారని, వలంటీర్లు, వలంటీర్ల వ్యవస్థపై పవన్ కళ్యాణ్ ఎప్పుడూ తప్పుగా మాట్లాడలేదని, వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసేలా వ్యాఖ్యానించలేదన్నారు. వారాహి విజయ యాత్రలో పవన్ కళ్యాణ్ వలంటీర్ల ద్వారా ప్రభుత్వం సేకరిస్తున్న సమాచారం, వ్యవస్థ పని తీరుపైన సూటిగా మూడు ప్రశ్నలు సంధించారు. వలంటీర్ల వ్యవస్థకు అధిపతి ఎవరు. వీరు ఎవరి ఆధ్వర్యంలో పని చేస్తున్నారు.? వలంటీర్లు సేకరిస్తున్న ప్రజల వ్యక్తిగత సమాచారం ఎక్కడకు వెళ్తోంది.. ఎవరికి పంపుతున్నారు. ఎక్కడ భద్రపరుస్తున్నారు.? ప్రజల వద్ద నుంచి సమాచారం సేకరించడానికి వాలంటీర్లకు అధికారం ఎవరిచ్చారు.? అనే ప్రశ్నలకు ఇప్పటి వరకు బదులురాలేదన్నారు.

వలంటీర్లను పవన్ కళ్యాణ్ ఏదో అన్నట్లు, కించపరిచేలా మాట్లాడినట్లు వైసీపీ అధినాయకుడితో సహా వైసీపీ నాయకులంతా పవన్ కళ్యాణ్ మాటలను వక్రీకరించారని చెప్పారు. ప్రభుత్వం వలంటీర్లను భయపెట్టి, బలవంతంగా, కుట్రపూరితంగా వారి ద్వారా జనసేనానిపై కేసులు నమోదు చేయిస్తే సత్యం మరుగునపడిపోదని, దీనిపై న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. 2023 జులైలో వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన వాలంటీర్ల వ్యవస్థపై పవన్ కళ్యాణ్ మాట్లాడారని, జనసేన ఏ విషయం మీద మాట్లాడిన ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకున్న తర్వాత, సమాచారం అంతా వాస్తవం అని తేలిన తర్వాత మాత్రమే మాట్లాడారన్నారు. మేం ప్రజల ముందు మాట్లాడే ప్రతి విషయం సత్యం. పూర్తి ఆధారాలతోనే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం. వాలంటీర్ల విషయంలోనూ ప్రభుత్వ తీరును మరోసారి ఆధారాలతో మాట్లాడుతున్నామని పేర్కొన్నారు.

వలంటీర్ వ్యవస్థకు చట్టబద్ధత ఉందా ? : సచివాలయాల విషయంలో ప్రభుత్వం 2023 లో తీసుకొచ్చిన గ్రామ, వార్డు సచివాలయాల చట్టంలో వాలంటీర్ల వ్యవస్థకు చట్టపరమైన ఎలాంటి అనుమతి లేదు. ఈ చట్టం మొత్తం మీద వాలంటీర్లకు సంబంధించి ఒక్క పదం కూడా చేర్చలేదు. చట్టం వచ్చిన తర్వాతే సచివాలయ వ్యవస్థపై ఓ ప్రత్యేక శాఖను ఏర్పాటు చేశారు. 2023లో సచివాలయాల చట్టం తీసుకొచ్చి, అది 2019 నుంచి వర్తిస్తుందని అడ్డగోలుగా దానిలోనే సవరణ చేశారు. కనీసం ఈ చట్టంలో ఎక్కడ పేర్కొనబడని వాలంటీర్ల వ్యవస్థకు అసలు చట్టబద్ధత ఎక్కడుంది..? ప్రభుత్వం మొట్టమొదట ఏర్పాటు చేసిన 15004 గ్రామ, వార్డు సచివాలయాల్లో 2,65,380 మంది వాలంటీర్లను ఉపయోగించుకోబోతున్నాం అని ప్రకటించింది. 2021లో అక్టోబరు 1వ తేదీన ప్రభుత్వ చెప్పిన లెక్క ప్రకారం 2,47,598 మంది వాలంటీర్లు ఉన్నట్లు చూపించారు.

2023, సెప్టెంబరు 25వ తేదీన మరోసారి ప్రభుత్వం ప్రకటించిన దాని ప్రకారం 2,50,985 మంది వాలంటీర్లు ఉన్నట్లు చెప్పారు. ఇటీవల గుంటూరులో ముఖ్యమంత్రి వాలంటీర్లంతా నా సైన్యం అని చెప్పారో అక్కడ చెప్పిన లెక్క ప్రకారం 2,55,461 మంది పెరిగినట్లు చూపారు. ప్రజా ధనం నుంచి ఇంతమందికి గౌరవ వేతనాలు ఇస్తుంటే, వీరిని ఏ రకంగా భర్తీ చేస్తున్నారో, దానికి చట్టం పరిధిలో ఉన్న నిబంధనలు ఏమిటో కూడా ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

ఫీల్డ్ ఆపరేషన్ ఏజెన్సీకి ప్రజాధనం ధారాదత్తం : అసలు వ్యవస్థలో ఏ అధికారికి సంబంధం లేకుండా హైదరాబాద్ లోని ఫీల్డ్ ఆపరేషన్ ఏజెన్సీ కార్యకలాపాల కోసం వాలంటీర్లు పని చేస్తున్నారు. ప్రత్యేకంగా తీసుకొచ్చిన సచివాలయాల చట్టంలోనూ ప్రస్తావించకుండా, ఏ అధికారికి అజమాయిషీ ఇవ్వకుండా వాలంటీర్ల వ్యవస్థకు రూ.1560 కోట్ల ప్రజాధనం ప్రతి ఏటా వెచ్చిస్తున్నారు. కేవలం వాలంటీర్ల శిక్షణ పేరుతో ఫీల్డ్ ఆపరేషన్ ఏజెన్సీకి రూ.15 కోట్లను ఇస్తున్నారు. ఈ సంస్థ కార్యకలాపాల మీద జనసేన పార్టీ తరఫున మాట్లాడాం.

బడ్జెట్లోనూ వాలంటీర్ల కోసం వెచ్చిస్తున్న సొమ్ముకు ప్రొవిజన్ లేదు. ఏ ఖాతా నుంచి చెల్లిస్తున్నది కూడా చెప్పలేదు. ప్రొఫెషనల్ అండ్ కాంట్రాక్చువల్ సర్వీసెస్ పేరుతో ఈ డబ్బు వెచ్చిస్తున్నామని ప్రభుత్వం చెప్పడం దారుణమని అన్నారు.

# కొడాలి నానికి టికెట్ లేనట్టేనా?

- గుడివాడలో కలకలం రేపుతున్న బ్యానర్లు
- కొడాలి నాని స్థానంలో హనుమంతరావుకు టికెట్ ఇస్తున్నారంటూ ప్రచారం
- హనుమంతరావుకు శుభాకాంక్షలు తెలుపుతూ గుడివాడలో బ్యానర్లు
- వైఎస్సార్ కుటుంబానికి విధేయుడిగా హనుమంతరావుకి గుర్తింపు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : గుడివాడ వైసీపీలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. వచ్చే ఎన్నికల్లో గుడివాడ వైసీపీ టికెట్ కొడాలి నానికి కాకుండా మండవ హనుమంతరావుకు ఇస్తున్నారనే ప్రచారం అక్కడ జరుగుతోంది. అంతేకాదు, హనుమంతరావుకు శుభాకాంక్షలు అంటూ గుడివాడలోని ప్రధాన కూడళ్లలో బ్యానర్లను ఏర్పాటు చేశారు. ఇదే విషయం వాట్సాప్ లో కూడా విపరీతంగా షేర్ అవుతోంది. మండవ హనుమంతరావు ప్రస్తుతం వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. హనుమంతరావుకు సీఎం క్యాంపు కార్యాలయం నుంచి పిలుపు వచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. హనుమంతరావుకు శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియాలో కూడా ప్రచారం జరుగుతోంది. వైసీపీ అభ్యర్థిగా ఎంపిక కాబోతున్న హనుమంతరావుకు శుభాకాంక్షలు అంటూ బ్యానర్లలో పేర్కొన్నారు. మనుమంతరావుకు మద్దతుగా, ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటైన బ్యానర్లతో గుడివాడ వైసీపీలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. వైఎస్సార్ కుటుంబానికి విధేయుడిగా హనుమంతరావుకు గుర్తింపు ఉంది.

## గ్లాస్ సింక్‌లో ఉన్నా...
# తెల్లారితే పనికొస్తుంది

- ఫ్యాన్ రెక్కలు విరిగితే విసనకర్ర ఇచ్చినంత గాలి కూడా ఇవ్వదు
- జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి డైలాగ్లకు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు కౌంటర్ ఇచ్చారు. నిన్న రాప్తాడు సభలో గ్లాస్ సింక్లో ఉండాల్సిందేనంటూ ఏపీ సీఎం జగన్ చేసిన విమర్శలపై నాగబాబు స్పందించారు. గ్లాస్ సింక్ లో ఉన్నా తెల్లారితే మళ్లీ తేనేటి విందునిస్తుందని తెలిపారు. కానీ ఫ్యాన్ రెక్కలు విరిగితే విసనకర్ర ఇచ్చినంత గాలి కూడా ఇవ్వదన్నారు. అయినా సారూ.. మీరు పబ్లిక్ మీటింగ్స్లో ప్రాసలు, పంచులు మీద పెట్టిన శ్రద్ధలో సగం ప్రజా పరిపాలన మీద పెట్టుంటే బాగుండేదని నాగబాబు పేర్కొన్నారు.

# కౌలు రైతులకు బ్యాంకులు చేయూత అందించాలి

- వార్షిక రుణ ప్రణాళిక అమలులో 108 శాతం లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం
- పాడి పరిశ్రమ రంగం అభివృద్ధికి బ్యాంకులు తోడ్పడాలి
- కోళ్ళ పెంపకం,ఆక్వారంగంలో కూడా రైతులకు రుణాలందించాలి
- పభుత్వ పథకాలకు ప్రైవేటు బ్యాంకులు తోడ్పాటు అందించాలి
- 226వ రాష్ట్ర స్థాయి బ్యాంకరుల కమిటీలో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్




వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో వార్షిక రుణ ప్రణాళిక అమలులో 108 శాతం లక్ష్యాన్ని సాధించడం పట్ల రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, శాసన సభా వ్యవహారాల శాఖామాత్యులు బుగ్గన రాజేంద్రనాథ్ వివిధ బ్యాంకులను రాష్ట్ర ప్రభుత్వం తరవున ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం వెలగపూడి సచివాలయంలో ఆయన అధ్యక్షతన 226వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. ఈసమావేశంలో ప్రధానంగా గత సమావేశ యాక్షన్ టేకెన్ రిపోర్ట్, డిశంబరు 2023 బ్యాంకింగ్ కు ఇండికేటర్స్, 2023-24 వార్షిక ఋణ ప్రణాళిక సాధించిన ప్రగతి, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ప్రాయోజిత పథకాలు, ఫైనాన్షియల్ ఇన్క్లూజన్, డిజిటల్ జిల్లాలు, కేంద్ర ప్రభుత్వ ఆర్బిఐ ఆన్ గోయింగ్ ప్రచార కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించారు.

ఈసందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ కౌలు రైతులకు పెద్దఎత్తున రుణాలు అందించి ఆదుకోవాలనేది ఈప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని కావున కౌలు రైతులకు రుణాలందించుటలో వివిధ బ్యాంకులు పూర్తి స్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అదే విధంగా పాడిపరిశ్రమాభివృద్ధికి కూడా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని కావున ఈరంగంలో కూడా తగిన రుణాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా మూడు నాలుగు జిల్లాల్లో డైరీ రంగం అభివృద్ధికి ఎక్కువ అవకాశాలున్నాయని కావున ఆయా జిల్లాలపై ప్రత్యేక దృష్టిపెట్టి డైరీ రంగం అభివృద్ధికి హితోదిక సాయం చేయాలని ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ బ్యాంకరులకు సూచించారు.

ఆక్వారంగంలో కూడా రైతులకు రుణాలందించాలి : రాష్ట్రంలో కోళ్ళ పెంపకం,మత్స్య పరిశ్రమ రంగాలు అభివృద్ధికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని, ఈరెండు రంగాల్లోని రైతులకు అన్ని విధాలా తగిన రుణ సహాయం అందించి ప్రోత్సహించేందుకు బ్యాంకులు తమ వంతు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఎపి టిడ్కో కింది జగనన్న నగరాలు నిర్మాణంలో లబ్దిదారులకు మరింత చేయూతనిచ్చి వేగవంతంగా ఇళ్ళు నిర్మించుకునేందుకు తగిన సహాయం అందించాలని కోరారు. ఈ సమావేశంలో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఎపి ఇన్చార్జి రాజేష్ కె.మహానా,యుబిఐ జియం గుణనాద్ గమి, ఆర్థిక శాఖ కార్యదర్శి కెవి.సత్య నారాయణ,చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి సునీత, వ్యవసాయ శాఖ ఇన్చార్జి కమీషనర్ శేఖర్ బాబు,ఎపి టిడ్కో ఎండి శ్రీధర్, మెప్మా ఎండి విజయలక్ష్మి, వివిధ బ్యాంకుల రాష్ట్ర స్థాయి కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఆరా



- అన్నారం బ్యారేజ్‌పై నివేదికకు ఆదేశం
- బ్యారేజ్ సమగ్ర సర్వే దిశగా ఇరిగేషన్ శాఖ కసరత్తు
- ఇప్పటికే రిజర్వాయర్ ఖాళీ
- తదుపరి చర్యలపై సర్కారు మల్లగుల్లాలు
- సర్వే పూర్తి అయితేనే ప్రత్యేక రసాయనాలతో మరమ్మతులు చేపట్టే అవకాశం
- ప్రకంపనలు సృష్టిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాజెక్టు పరిధి లోని అన్నారం(సరస్వతీ) బ్యారేజీలో మరమ్మతుల వ్యవహారం సంచలనం సృష్టిస్తోంది . మేడిగడ్డ వ్యవహారం జాతీయస్థాయిలో ప్రకంపనలు మేడిగడ్డ బ్యారేజీ ఉనికి ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో తాజాగా తెలంగాణ రాష్ట్రాన్ని ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనికి సంబంధించి తక్షణ చర్యలకు అధికార యంత్రాంగాన్ని ఆదేశించడం జరిగింది. దీనికి సంబంధించి ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అన్నారం బ్యారేజీ వ్యవహారంలో ప్రాథమిక నివేదిక ఆ దిశగానే ఆయన నిర్దిష్టమైన ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది.ఇది ఇలా ఉండగా ఇప్పటికే ఇంజనీరింగ్ అధికారులు గేట్లు ఎత్తి నీటిని ఖాళీ చేశారు. బ్యారేజీ సమగ్ర సర్వే కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు బ్యారేజీలోని 1015 గేట్లు ఎత్తి పూర్తి నీటిని రెండువేల క్యూసెక్కుల నీటిని దిగువకు తరలించడం జరిగింది.నీటిని పూర్తిగా ఖాళీ చేయడంతో బ్యారేజీ పొడవునా 1.6 కిలోమీటర్ల దూరం వరకు లక్ష క్యూబిక్ మీటర్ల మేర గేట్ల వద్ద అర మీటరు ఎత్తులో ఇసుక పేరుకుంది. దీంతో బ్యారేజీలో సమగ్ర సర్వే చేసేందుకు వీలవుతుందా అన్న సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. ఇసుక తీయకపోతే ఫౌండేషన్, పియర్, ర్యాఫ్టల కింద ఖాళీ ప్రాంతం ఎక్కడ ఎంత మేర ఉందనేది తెలియదని ఇంజనీర్లు చెబుతున్నారు. ఇసుక తొలగించిన తరువాతనే సీపేజీ లీకేజీపై విశ్లేషణ సాధ్యం అవుతుందని అంటున్నారు. గేట్లు కూడా పాడైపోయినట్లు సమాచారం. తడి ఆరిన తర్వాతే సర్వే జరపాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు చెబుతున్నారు. నీటిని పూర్తిగా తొలగించిన అధికారులు బ్యారేజీ దిగువన తడి ఇసుక, రేగడి మట్టితో దిగబడుతున్న పరిస్థితుల్లో పూర్తిగా ఎండిన తరువాతనే సర్వే చేసేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం బ్యారేజీలోని 2.01 టీఎంసీలు నీటి నుంచి 1015 గేట్లు ఎత్తగా 2వేల క్యూసెక్కుల నీరు దిగువకు తరలించారు.నీరు ఖాళీ కావడంతో ర్యాఫ్ట, పియర్లు దిగువ వేసిన సీకెంట్ ఫైల్స్ కింది భాగంలో ఏమైనా లీకేజీలు ఉన్నాయా, ఫౌండేషన్ ఎగువ నుంచి ప్రారంభమై దిగువన ఎక్కడకు వెళ్తుంది,కింద ఖాళీ ఉందా అనేది తెలుసుకోవడానికి సర్వే చేపట్టనున్నారు. ఒప్పందం మేరకు పార్సన్ అనే సంస్థ గ్రౌండ్ పెనట్రేషన్టెస్ట్ కోసం సర్వే చేయనుంది. ఈ సర్వే పూర్తయ్యాక ప్రత్యేక రసాయనాలతో తిరిగి మరమ్మతులు చేపట్టనున్నారు.

## మూడు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రతిభ చాటిన యువతి

- ప్రస్తుతం సివిల్ ఎస్ఐగా ట్రైనింగ్‌లో
- కానిస్టేబుల్‌గా, గ్రూపు ఫోర్త్ ఫలితాలలో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపిక

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రభుత్వ ఉద్యోగాలకు విపరీతమైన పోటీ ఉన్న ఈ రోజుల్లో ఒక ఉద్యోగం సాధించాలంటే ఎంతో కష్టపడాలి..!. అలాంటిది.. ఉమ్మడి వరంగల్ , జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం లోని కొన్నే గ్రామానికి చెందిన కందుకూరి సోనీ గౌడ్.. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైశభాష్ అనిపించుకున్నారు.. గ్రామానికి చెందిన కందుకూరి బుచ్చమ్మ- శంకరయ్య దంపతుల చిన్న కుమార్తె సోనీ గౌడ్. నిరుపేద కుటుంబంలో పుట్టి ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు తన సొంత గ్రామమైన కొన్నే ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నారు. పై చదువుల కోసం జిల్లా కేంద్రమైన జనగామలో ఇంటర్మీడియట్, డిగ్రీ, బీఈడీ, పూర్తి చేశారు. అనంతరంపై చదువుల కోసం వరంగల్ జిల్లా కేంద్రంలోని హనుమకొండ లో ఓ ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ జీనియస్ ( సీఈఓ రాము)ఎస్ ఐ, కోచింగ్ సెంటర్లో, 2022, 2023 సంవత్సరంలో కోచింగ్ తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగం కోసం కష్టపడి చదివారు. పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు. అనంతరం సివిల్ ఎస్సై సాధించారు.ఆ రెండింటిలో ఎస్సై పోస్టు ఎంచుకున్నారు... ఇటీవల ప్రకటించిన గ్రూప్-4 ఫలితాల్లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. కందుకూరి సోనీ గౌడ్. ప్రస్తుతం సివిల్ పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ హైదరాబాదులోని రాజేంద్రనగర్ శిక్షణలో ఉన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రస్తుత ములుగు జిల్లాలోని మేడారం సమ్మక్క, సారక్క , జాతరలో డ్యూటీ చేస్తున్నట్లు తెలిపారు. మూడు, ఉద్యోగాలు సాధించిన కందుకూరి సోనీ గౌడ్ ను ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు, గ్రామస్థులతో పాటు, జిల్లా, మండల, గ్రామ, గీత కార్మిక నాయకులు గ్రామస్తులు అభినందించారు.

## పరీక్ష తేదీల్లో మార్పు చేయాలి

### ఒకే రోజున ఎస్బీఐ క్లర్క్ పరీక్ష, గ్రూప్-2 పరీక్ష

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : క్లర్క్ ఉద్యోగ నియామకాల కోసం నిర్వహించే పరీక్ష తేదీల్లో మార్పు చేయాలని కోరుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకి ఏపీపీఎస్సీ కార్యదర్శి లేఖ రాశారు. ఫిబ్రవరి 25న ఎస్బీఐ క్లర్కు నియామక పరీక్షను నిర్వహిస్తోంది. అదే రోజు గ్రూప్ 2 పరీక్షను ఏపీపీఎస్సీ షెడ్యూల్ చేసింది. రాష్ట్రానికి చెందిన కొందరు అభ్యర్థులు రెండు పరీక్షలకూ దరఖాస్తు చేసుకున్నారని, వారు అవకాశం కోల్పోకుండా ఎస్బీఐ ఆరోజు పరీక్షను మరో తేదీకి వాయిదా వేయాలని లేఖలో పేర్కొన్నారు. ఫిబ్రవరి 25న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) క్లర్క్ నియామక మెయిన్స్ పరీక్ష, ఏపీపీఎస్సీ గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్ష ఒక్క రోజునే జరగనున్నాయి.

# టీడీపీని సమర్థవంతంగా నడిపించే నాయకుడు లోకేశ్

### టీడీపీ ఇన్చార్జి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : విశాఖ నార్త్ నియోజకవర్గంలో నారా లోకేశ్ నిర్వహించిన శంఖారావం సభలో టీడీపీ ఇన్చార్జి గంటా శ్రీనివాసరావు ప్రసంగించారు. నాడు అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించినపుడు అందరూ అవహేళన చేశారని, కానీ ఆ తర్వాత ఆయన ప్రపంచానికి తమ సత్తా ఏంటో చాటారని వెల్లడించారు. భారతదేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల సంక్షేమనిధిని లోకేశ్ టీడీపీ కేడర్ కోసం ప్రవేశపెట్టారని వివరించారు. లోకేశ్ పార్టీని కొత్తపుంతలు తొక్కిస్తున్నారని, రాబోయే రోజుల్లో సమర్థవంతంగా పార్టీని నడిపించే నాయకుడు మాకు ఉన్నాడని నిరూపించారని కొనియాడారు. ఎన్నికల్లో చివరి బంతి కూడా కీలకమే : ఎన్నికల మ్యాచ్ లో చివరి 3 ఓవర్లు మాత్రమే కాదు. లాస్ట్ బాల్ కూడా ఎంతో కీలకమైనది. 2019 ఎన్నికల్లో ఒక్కచాన్స్ అని జగన్ అడగడంతో జనం మోసపోయారు. ఇప్పుడు 151 మంది ఎమ్మెల్యేలుంటే అసెంబ్లీలో కోరంలేక వాయిదా వేసే పరిస్థితి నెలకొంది. జగన్ ఢిల్లీ వెళితే ఆయన వెంటనే ఉన్నది కేవలం ముగ్గురే ఎంపీలే. ప్రజలే కాదు, ఎమ్మెల్యేలు, ఎంపీల నమ్మకాన్ని కూడా జగన్ కోల్పోయారు. త్వరలోనే జగన్ కు బై బైఎన్నికల : త్వరలో జగన్ కు బై బై చెప్పాల్సిన చారిత్రాత్మక అవసరం రాష్ట్రానికి ఉంది. ప్రజావేదిక కూల్చివేతతో జగన్ పాలన ప్రారంభించారు. ప్రభుత్వ భవనాన్ని ప్రభుత్వమే కూల్చివేయడం దేశ చరిత్రలో ఇదే ప్రథమం. 900కి పైగా హామీలు ఇచ్చి, 15 శాతం కూడా నెరవేర్చలేదు, మద్య నిషేధం చేశాకే ఓట్లు అడుగుతామని చెప్పిన జగన్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారు? చంద్రబాబు ఇక్కడే ఉండి పరిపాలన విశాఖ ఒకప్పుడు సిటీ ఆఫ్ డెస్టినీ గా ఉండేది. తెలుగుదేశంజనసేన పార్టీలది సూపర్ డూపర్ హిట్ కాంబినేషన్, వైసీపీని రాష్ట్రం నుంచి తరిమేయడానికి కలిసివచ్చిన పవన్ కళ్యాణ్ కు అభినందనలు.

# జర్నలిస్టులపై దాడుల నివారణకు ప్రత్యేక చట్టం తేవాలి

- రాప్తాడులో ఫోటో జర్నలిస్టుపై దాడికి నిరసనగా ప్రెస్ క్లబ్ వద్ద నిరసన
- ధర్నా చౌక్ వరకు ర్యాలీ నిందితులపై చర్యలకు డిమాండ్



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ఏపీ యూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం గాంధీనగర్ లోని ప్రెస్ క్లబ్ వద్ద విజయవాడ యూనిట్ ఆధ్వర్యాన రాప్తాడు లో ఫోటో జర్నలిస్ట్ పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు చేసే విధానాన్ని మాఫియా ముఠాలు, ప్రజా ప్రతినిధులు వదులుకోవాలని డిమాండ్ చేశారు. అలా కాని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాప్తాడు ఘటనపై డీజీపీ నిందితులను తక్షణమే అరెస్టు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. యూనియన్ సీనియర్ నాయకులు ఎస్కే బాబు మాట్లాడుతూ చత్తీస్గఢ్ ప్రభుత్వం తెచ్చిన విధంగా జర్నలిస్టులపై దాడుల నివారణకు ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ లో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఉందా ?లేక నియంత ప్రభుత్వం సాగుతుందా అని ఆయన ప్రశ్నించారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ అర్బన్ అధ్యక్షుడు చావా రవి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కంచల జయరాజు, దాసరి నాగరాజు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. రమణారెడ్డి, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర నేతలు విజయ భాస్కర్, నారాయణ , సాంబశివరావు, ఏపీయూడబ్ల్యూ జే, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దారం వెంకటేశ్వరరావు, సామ్నా నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎంవి సుబ్బారావు, ఎస్. గంగరాజు, ఆంధ్రజ్యోతి బ్యూరో ప్రతినిధులు రామారావు, మృత్యుంజయ కుమార్ , ఉదయ భాస్కర్, పూర్ణ, హైదరాబాద్ కి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పివి రమణలు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎంలో ఈశ్వరీ లిబరల్ ఆర్ట్స్ స్కూల్ ప్రారంభం



అమరావతి, మేజర్ న్యూస్: ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో సోమవారం మధ్యాహ్నం ఈశ్వరీ లిబరల్ ఆర్ట్స్ స్కూల్ ప్రారంభమైంది. యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి సత్యనారాయణన్ వర్సిటీ పాలకమండలి సభ్యులతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి స్కూల్ ను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా అధ్యక్షతన జరిగిన సభలో విద్యార్థులు, ప్రొఫెసర్లను ఉద్దేశించి డాక్టర్ సత్యనారాయణన్ ప్రసంగించారు. తన తల్లి గారైన ఈశ్వరీ దేవి పేరున ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన లిబరల్ ఆర్ట్స్ స్కూల్ లో.అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధనను కొనసాగిస్తామన్నారు. బీఎస్సీ, బీఏ చదివే విద్యార్థుల కోసం వివిధ రకాల కోర్సులను ప్రవేశపెట్టామనీ, సైకాలజీ, ఎకనామిక్స్, ఇంగ్లీష్, హిస్టరీ వంటి సబ్జెక్టుల్లో పీహెచ్ఎ ప్రోగ్రామ్స్ కూడా ప్రారంభిస్తున్నామన్నారు. వీటిని చదివేందుకు దూర ప్రాంతాలకు పరుగులు తీయకుండా ఆంధ్రాలోనే క్రమశిక్షణ గల విద్యను అభ్యసించేందుకు విద్యార్థులకు వెసులుబాటు కల్పించామన్నారు.

యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్కుమార్ అరోరా మాట్లాడుతూ, ఈశ్వరీ లిబరల్ ఆర్ట్స్ స్కూల్ను దేశంలోనే నెంబర్ వన్గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ఇందుకు కోసం డీన్ డాక్టర్ విష్ణుపద్తో పాటు ఫ్యాకల్టీలందరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. అనంతరం యూనిర్సిటీ పాలక మండలి సభ్యులు డాక్టర్ నికోలస్, డాక్టర్ జానికీ బాక్లే, ప్రశాంత్ మహాపాత్రో, డాక్టర్ గోపాల్ గురు, డాక్టర్ చందన్ గౌడ, డాక్టర్ ప్రదీప్ ఖోస్లా తదితరులు ప్రసంగించారు. యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్ వీరందరినీ దుశ్శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను ప్రదానం చేశారు. అనంతరం మీడియా వారితో సమావేశమైన డాక్టర్ సత్యనారాయణన్ ఈశ్వరీ స్కూల్ ఆఫ్ లిబరల్ ఆర్ట్స్ ప్రత్యేకతలను వివరించారు. వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ కుమార్, డీన్ డాక్టర్ విష్ణుపథ్ తదితరులు ప్రసంగించారు.

సామాజిక స్పృహతో ముందుకు సాగుతూ సవాళ్లను సైతం అధిగమిస్తూ జనంతో మమేకమైన అరుదైన ఐఏఎస్ అధికారుల్లో ఆకునూరి మురళి చెప్పుకోదగ్గ వారు. ఆత్మ గౌరవం లేని చోట మనుగడ సాగించడం మృగ్యం అనే నానుడిని అక్షరాల పాటించిన ఆకునూరి పాలకులకు వెన్నులో వణుకు పుట్టించారు. దేశంలోనే అత్యున్నత సర్వీసు అయిన ఐఏఎస్ పదవిని విలువల కోసం వదులుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సృష్టికర్త, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు పెను సవాల్ విసిరారు. ప్రజాక్షేత్రంలో దుమికారు. అన్ని వర్గాలతో మమేకమై తెలంగాణ రాష్ట్రానికి పట్టిన పీడను వదిలించాలంటే పిలుపునిచ్చారు. ఊరు వాడ కదిలించారు. సోషల్ డెమొక్రటిక్ ఫ్రంట్ పేరుతో విద్య , ఆరోగ్య అభివృద్ధికి అనేక చైతన్యవంతమైన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించారు.జాగో తెలంగాణ పేరుతో తెలంగాణ సానుకూల శక్తులను ఏకీకృతం చేశారు. తెలంగాణలో బలీయమైన శక్తిగా రాణించారు. లక్ష్య సాధనలో విజయ దుందుభి మోగించారు. తెలంగాణ ప్రగతి నిరోధకంగా భావించిన కేసీఆర్ కు సంబంధించి పైచేయి సాధించారు. నేరుగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టిని ఆకర్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఆకునూరి మురళి చేసిన సేవలను ఎంతగానో ప్రశంసించడం విశేషం.



# ప్రస్థానం అప్రతిహతం

సూర్య ఇంటర్వ్యూ ప్రత్యేకం



■ పదవులు తృణప్రాయం ■ సమాజ రుగ్మతల అంతానికి పంతం ■ అసమానతల తొలగింపునకు అలుపెరగని పోరు ■ దశాబ్దాల దుర్నీతికి చరమగీతం పాడే క్రమం ■ వివక్ష రహిత పాలన కోసం తహతహ ■ ధిక్కరించాడు- దుమ్మురేపాడు ■ చైతన్యం అనే ఆయుధంతో జనంతో మమేకం ■ ముఖ్యమంత్రినే దిక్కరించిన దీశాలి ■ జనక్షేత్రం లో ప్రభంజనం ■ వ్యవస్థ మారాలి అవస్థ తీరాలి ■ దటీజ్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, సోషల్ డెమొక్రటిక్ ఫ్రంట్ జాగో తెలంగాణ ప్రభావశీల నేత ఆకునూరి మురళి ■ జీవితాంతం విద్యారంగంపైనే ఫోకస్ ■ పాలకులే ఈ రంగంపై బాధ్యత తీసుకోవాలి ■ ప్రశ్నించే తత్వం రావాలంటే విద్యారంగమే ప్రాతిపదిక ■ "సూర్య"తో ఆకునూరి మురళి

*దశాబ్దాలుగా దగాపడ్డ తెలంగాణ ఉద్ధరణ లక్ష్యం ఒకవైపు, నిఖార్సైన నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనంగా మూర్తీభవించిన వ్యక్తిత్వం మరోవైపు ఆ సివిల్ సర్వీసెస్ ఉన్నతాధికారిని సభ్య సమాజం ముందు మరో కోణంలో సృష్టించాయి. జీవిత మంటే విలాసవంతమే కాదు, దుర్భేద్యమైన కుహనా సంస్కృతికి చరమగీతం బాధ్యత కూడా అని ఆయన నిరూపించారు. అనాదిగా చదలు పట్టిన అపరిపక్వతతో కూడిన వ్యవస్థను దృఢ సంకల్పాన్ని చాటారు. వివక్షరహిత సమ సమాజాన్ని నిర్మించడంలో తాను సైతం అంటూ కదన రంగంలో దుమికారు. ఆత్మగౌరవం హుళక్కే అన్న చందం ఆ ఉన్నత అధికారిని మరు క్షణం కూడా ఉన్నతమైన ఆ పదవిలో కొనసాగేందుకు మనసును కుదుట పడనీయలేదు. ప్రగతి నిరోధకంగా మారిన సమాజ రుగ్మతలను అంతం చేయాలని బలమైన కాంక్ష అక్కడ దిగదుడుపే అని భావించారేమో. దేశానికి స్వాతంత్రం వచ్చి ఏడు పదుల సంవత్సరాలు దాటినప్పటికీ కుల , మత, ప్రాంతాలకతీతంగా పెచ్చరిల్లిన స్వార్థ చింతన, సంకుచిత సంస్కృతి సదరు అధికారి గుండెలను పిండేలా చేసింది. రగులుతున్న ఆగ్రహ జ్వాలలకు సమాజ చైతన్యాన్ని ప్రత్యామ్నాయంగా ఎంచుకున్నారు. సంపదను కొల్లగొడుతున్న శక్తుల అంతు చూడాలని దృఢ చిత్తాన్ని చాటారు. తాను కలలు కని, నవ తెలంగాణను కళ్లారా చూడాలని జాతీయ, అంతర్జాతీయ పదవులను సైతం తృణప్రాయంగా ఎంచారు. ఫలితంగానే అత్యున్నతమైన ఐఏఎస్ అధికార పదవిని త్యజించారు. నికృష్టమైన పాలకులకు పెను సవాల్ విసిరారు. ఆయనే ..ఎవరో కాదు, స్వచ్ఛంద పదవీ విరమణ చేసి, గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడంలో భాగస్వామిగా మారిన ఆకునూరి మురళి. విద్యారంగానికి ఊతమిస్తేనే సకల రుగ్మతలకు సమూల పరిష్కారం అనేది ఈ ఐఏఎస్ అధికారి ప్రగాఢ వాంఛ. ఆ క్రమంలోనే సోషల్ డెమొక్రటిక్ ఫ్రంట్ ను స్థాపించారు. లెక్కకు మిక్కిలి చైతన్యవంతమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ అప్రతిహతంగా దూసుకుపోతున్నారు. జాగో తెలంగాణ పేరుతో నిర్వహించిన కార్యక్రమాల నేపథ్యంలో గత ప్రభుత్వానికి గుండెల్లో ప్రకంపనలు సృష్టించారు. ఈ క్రమంలోనే ఆకునూరి మురళితో "సూర్య" ప్రతినిధి ముఖాముఖి. గతం, వర్తమాన, భవిష్యత్తు పరిణామాల ఆవిష్కరణ ఆయన మాటల్లోనే......*

**సూర్య : దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన సివిల్ సర్వీసెస్ రంగాన్ని తృణప్రాయంగా ఎంచి ఉద్యమ పథంలో పయనించడానికి కారణం?**

**ఆకునూరి మురళి:** పంథా మారడానికి పాలకుల దుర్నీతి కారణం. తనకున్న అనుభవానికి, ఇచ్చిన పోస్టు కు ఎంతో వ్యత్యాసం ఉండడం నన్ను బాధించింది. వివక్ష అనేది స్పష్టంగా కనిపించింది.కెసిఆర్ కు తన విధానం నచ్చకనో ఏమో, తనను ప్రాధాన్యత లేని పోస్టులో పెట్టాడు. అది నాకు నచ్చలేదు. మనస్థాపానికి గురి చేసింది. అందువల్ల రాజీనామా చేశాను. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఏపీలో తన సేవలను మరింతగా వినియోగించుకునేందుకు సుముఖత చూపారు. అయినప్పటికీ తెలంగాణలో ఎంతో చేయాల్సి ఉంది అనే తపనతో ఇక్కడికి వచ్చాను. తెలంగాణ రాష్ట్రానికి బి .ఆర్ .ఎస్ కరెక్ట్ కాదు అనే నిర్ణయానికి వచ్చాను. అందువల్ల ఎన్నికలకు ముందే వచ్చి జాగో తెలంగాణలో క్రియాశీలకంగా మారారు అన్ని సంఘాలు, ఫోరమ్ లు, మేధావులతో కలిసి రాష్ట్రమంతా పర్యటించాను. ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ఎంత చేయాలో అంత చేసాం.



**సూర్య: ఐఏఎస్ పదవిని వదులుకొని జనంతో మమేకమైన నేపథ్యం ఎలా ఉంది? రాజీనామా చేయడాన్ని త్యాగంగా భావిస్తున్నారా?**

**ఆ. ము:** 1200 మంది పిల్లలు తెలంగాణ రాష్ట్రం కోసం బలిదానం చేశారు. వాళ్ల త్యాగం ముందు నేను చేసింది ఎంత. రాజీనామా చేయడాన్ని బాధ్యతగా భావించాను. తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకోవడం ఎంతవరకైనా తెగించాలని నా వంతు కృషి చేశాను. ట్రైన్ ముందుకు వెళ్లి గుద్దుకోవడం, పెట్రోల్ పోసి తగలబెట్టడం, ఆత్మహత్య చేసుకోవడం వంటి సంఘటనలు తెలంగాణ ఉద్యమంలో కోకోల్లలు. వాటిని చూసి తాను చలించి పోయాను. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను దోపిడీ చేస్తుంటే, అహంకారంతో పరిపాలన చేస్తుంటే, పిచ్చి పరిపాలన చేస్తుంటే, వాళ్ళ కుల%శీ% వాళ్లను ముఖ్యమైన పోస్టింగ్స్ లలో పెడుతుంటే దుర్నీతిని ఎండగట్టాలని నిర్ణయించుకున్నాను.ఆస్ట్రేలియాలో, ఆఫ్రికాలో , దుబాయిలో, స్విట్జర్లాండ్ లో , అమెరికా వంటి విదేశాలలో వేల కోట్లు ఆస్తులు కూడబెడుతుంటే,ధ్వంసం అవుతున్న తెలంగాణను చూసి ఎలా ఊరుకుంటాము. రిటైర్ అయిన వాళ్లకు కీలకమైన పోస్టింగ్ లు ఇచ్చిన దౌర్భాగ్యమైన స్థితి కేసీఆర్ గవర్నమెంట్ లో జరిగింది. ఇలాంటి వ్యవస్థలో చైతన్యవంతమైన తెలంగాణ రాష్ట్రాన్ని బాగు చేసుకునే నేపథ్యంలో, ఇలాంటి ప్రభుత్వంలో నాలాంటి వాళ్ళు ఉండకూడదని భావించాను.


**సూర్య : తెలంగాణ సిద్ధిస్తుందని భావించారా?**

ఆ. ము: 2005 నుంచి 2014 మధ్య జరిగిన తెలంగాణ పోరాటం చారిత్రాత్మకమైనది. తొలినాళ్లలో తెలంగాణ వస్తుందా అనే సంశయం ఉన్నప్పటికీ కాల క్రమంలో ప్రజా ఉద్యమాలు పోటెత్తిన నేపథ్యంలో కచ్చితంగా తెలంగాణ వస్తుంది అని భావించాను. తెలంగాణ వచ్చిన సమయంలో ప్రపంచ బ్యాంకులో ఉన్నతమైన జీతంతో మంచి హోదాలో ఉన్నాను. లావోస్ ప్రభుత్వానికి సలహాదారుగా కూడా పనిచేశాను. తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది కదా, సొంత రాష్ట్రానికి ఎంతో సేవ చేయవచ్చు అనే తలంపుతో ఉన్నతమైన హోదాలను, పెద్ద వేతనాలను వదులుకొని తెలంగాణకు తిరిగి రావడం జరిగింది. తెలంగాణపై ప్రేమతోనే నేను రావడం జరిగింది. అయితే కేసీఆర్ పాలనలో నిరుత్సాహం ఏర్పడింది. పాలన అంతా కుక్కలు చంపిన విస్తరి లాగా పరిణమించింది.

**సూర్య: సోషల్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రస్థానం గురించి వివరిస్తారా!**

ఆ .ము: ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు ఎన్నారైలు, సామాజిక కార్యకర్తలు, ప్రొఫెసర్లు, మేధావులు, వివిధ వర్గాల వారితో కలిసి సోషల్ డెమొక్రటిక్ ఫ్రంట్ ఏర్పాటు చేశాం. రెండున్నర సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు నిర్వహించి కొంతమేరకు సక్సెస్ అయ్యాం. విద్యా, ఆరోగ్యంతో పాటు పోలీసు వేధింపులు వంటి సున్నితమైన అంశాలపై ప్రజలలో చైతన్యం తీసుకురాగలిగాం





**సూర్య: జాగో తెలంగాణ కార్యచరణ ఏమిటి?**

**ఆ. ము:** బిఆర్ఎస్ లేదా బిజెపి వంటి శక్తులను కట్టడి చేయాలంటే ఒక వ్యవస్థ అవసరం .పైగా రాజకీయ పార్టీల వారు చెప్పే మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలు లేవు .అందువల్ల పార్టీలకు అతీతంగా వివిధ సంస్థలను ఏకతాటిపై తెచ్చే క్రమంలో జాగో తెలంగాణ ఆవిర్భవించింది. నిరంకుశ పాలనను అందించిన కేసీఆర్ ను గద్దె దించేందుకు అహర్నిశలు జాగో తెలంగాణ కృషి చేయడం జరిగింది. మార్నింగ్ వాక్ నుంచి నిద్రపోయేదాకా నిరంతరం ఫాసిస్టు ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు మా వంతు కృషి చేశాం.



**సూర్య :గత ముఖ్యమంత్రి తిరోగమన విధానాలపై సాగిన పోరాటంలో సక్సెస్ అయ్యారా!**

**ఆ. ము:** గత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనకు తెర దించడంలో తాము కూడా భాగస్వాములు కావడం కొంతమేరకు తృప్తినిచ్చింది. ఎంతో కొంత మేర ప్రజలలో చైతన్యం తేవడం ద్వారా బిఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపగలిగాం.

**సూర్య: ప్రస్తుత ప్రభుత్వం సుస్థిరమైన పాలనను అందించగలుగుతుందా?**

**ఆ.ము:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 14 నుంచి 15 గంటలు శ్రమిస్తున్నారు. రెండు నెలల కాలంలోనే అంచనా వేయడం కష్టం అయినప్పటికీ, సుస్థిరమైన పాలన అందుతుందనడం లో సందేహం లేదు. అదే కేసీఆర్ అయితే ఏనాడు కూడా ఆఫీసుకు వచ్చింది లేదు. పరిపాలనపై దృష్టి పెట్టింది లేదు. ఉంటే ఫామ్‌హౌస్‌లో లేదా ప్రగతి భవన్‌లో పడుకుంటాడు. కేవలం ఇంట్లో ఉండుడు, రాజకీయాలు చేయడమే తెలుసు .ఎన్నికల గేం ఆడటం, దందాలు చేయడం పనిగా పెట్టుకుని సమయం అంతా వృధా చేశాడు విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వలేదు. విద్యను పనికిమాలిన సబ్జెక్టుగా వర్ణిస్తూ, ఆఖరికి ఐఏఎస్ అధికారులను కూడా తరిమేసేవాడు. ప్రజలకు మంచి చేయలేకపోయాడు.

**సూర్య: ఈ ప్రభుత్వం అధికారంలో ఎక్కువకాలం ఉండదని ప్రచారం ఉంది!**

ఆ.ము: అలాంటి పరిస్థితులు రావు.. తెలంగాణ రాష్ట్రంలో సుస్థిరమైన ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉంది. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావుల దగ్గర లెక్కలేనంత డబ్బు ఉంది. రాజకీయాల్లో వ్యాపారం చేయాలనుకునే ఎమ్మెల్యేలకు శాస్తి తప్పదు. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులు. ఈ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండాల్సిందే. ప్రభుత్వాన్ని అస్థిరత్నం చేసేందుకు ప్రయత్నిస్తే మాలాంటి వారు మళ్లీ ఉద్యమించక తప్పదు.

**సూర్య: విద్యారంగంపైనే ఎక్కువగా ఫోకస్ చేశారు. ఎందుకని?**

ఆ.ము: వాస్తవానికి నేను పేదరిక నిర్మూలన కార్యక్రమాల్లో రెండు దశాబ్దాలకు పైగా సేవలు అందించాను. ప్రజలను సాధికారత దిశగా పయనింపజేయడం, స్వయం సహాయక గ్రూపులు ఏర్పాటు చేయడం, సహకార సంఘాలు నెలకొల్పడం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టాను. పేదరిక నిర్మాణంలో భాగంగా ఆదాయ మార్గాలను అన్వేషించడానికి ప్రాధాన్యత ఇచ్చాం.గిరిజన శాఖలో , ఉపాధి శాఖలో, ఎస్సీ కార్పొరేషన్ లో కూడా పని చేశాను. అభివృద్ధి అంటే గొర్రెలు, బర్రెలు కాదు. పాలకులకు ఎప్పుడైనా ప్రజలు పేదరికంలో ఉండడమే ఇష్టం. చదువుకున్న వాళ్ళు అయితే పాలకుల మోసాలను నమ్మే ప్రసక్తి లేదు. పేదవాళ్లు ప్రలోభాలకు లోనై ఓట్లు వేస్తారని వారి నమ్మకం. రాజకీయ పార్టీల నేతలలో కుట్రపూరితమైన ఆలోచనలు ఉండడం వల్లనే ఏడు దశాబ్దాలుగా పేదలు పేదవాళ్లుగా ఉంటున్నారు. నాణ్యమైన విద్య లేకుండా పోయింది .విద్య అనేది ఉంటే ప్రశ్నించే తత్వం ఉంటుంది. డబ్బులతో కార్యకర్తలను, ఓట్లను కొనవచ్చు అనే అభిప్రాయం పాలకులలో ఉండడం వల్లనే ఈ రంగానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదు.



**సూర్య: స్వాతంత్రం సిద్ధించి ఏడు దశాబ్దాలు దాటినా అసమానతలు ఉన్నాయంటారా?**

ఆ. ము: భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు దాటినప్పటికీ, కేవలం 15 నుంచి 20 శాతం వరకు పురోగతి సాధించినట్టే లెక్క. అయితే జిడిపిలో ఇండియా ఎంతో వెనుకబడి ఉంది. అడుగడుగునా అసమానతలు , దోపిడీ సంస్కృతి, దోచుకునే సంస్కృతి ,దాచుకునే సంస్కృతి ఉంది. ఇది చాలా చెడు అలవాటు. చదువుకునే భావజాలం ఉండాలి. ఆ దిశగా నిరంతరం కృషి జరగాలి. పాత కాంగ్రెస్ భావజాలమే ఆర్.ఎస్.ఎస్ కు వచ్చింది. చదువుకోవడానికి వీళ్ళ విధానాలు ప్రతి బంధకంగా తయారయ్యాయి.

**సూర్య:కెసిఆర్ పథకాలు వ్యర్థమేనా**

**ఆ. ము**: తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించే దిశగా కేసీఆర్ ప్రస్థానం కొనసాగింది. కాళేశ్వరం అనేది వేస్ట్ ప్రాజెక్ట్. మిషన్ భగీరథ మంచి పథకమే అయినప్పటికీ దాని అమలులో లోపభూయిష్టమైన విధానాలను అవలంబించారు. ఇలాంటి పరిస్థితి దాదాపు తెలంగాణలోని అన్ని రంగాలలో కేసీఆర్ సృష్టించి అధోగతి పాలయ్యాడు

**సూర్య: ఈ ప్రభుత్వానికి మీరిచ్చే సలహా**

**ఆ. ము:** ఖచ్చితంగా విద్యారంగానికి సంబంధించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్న నమ్మకం ఉంది. ఆ దిశగా కార్యాచరణ సాగాలి. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం 15 శాతం నిధులు బడ్జెట్ లో కేటాయించాల్సిందే .అదే విధంగా ఆరోగ్యం పై కూడా శ్రద్ధ పెట్టాలి. మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ప్రభుత్వం క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఎప్పుడైనా ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించినప్పటికీ ప్రజలను చైతన్యవంతం చేయడానికి తాము సిద్ధం.

**సూర్య: విద్యా రంగంపై ఏపీ ప్రభుత్వం తీరు పై మీ అభిప్రాయం**

ఆ.ము:విద్యా రంగానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గణనీయంగా పురోగతిని సాధించింది. తెలంగాణ రాష్ట్ర%శీ% కన్నా ఏపీలో విద్యారంగం అన్ని విధాలుగా పరిడవిల్లుతున్నది. దేశంలో విద్యారంగానికి సంబంధించి తెలంగాణ రాష్ట్రం దాదాపుగా అట్టడుగున స్థానంలో ఉంది.

**సూర్య:యువతరానికి మీరు ఇచ్చే సలహా?**

ఆ. ము: యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలంటే తల్లిదండ్రుల కంటే ప్రభుత్వాలదే ఎక్కువ బాధ్యత. సిలబస్ పరంగా, మోటివేషన్, వనరుల కల్పన పరంగా బహుముఖ రీతిన ప్రభుత్వాలు విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తే యువత గాడిలో పడతారు .వృద్ధిలోకి రావడం జరుగుతుంది. ఆ దిశగా పాలకులు కచ్చితంగా ప్రయత్నాలు ప్రారంభించాల్సిందే.

**సూర్య : భవిష్యత్తు కార్యచరణ ఏమిటి!**

ఆ .ము: ఏ లక్ష్యం కోసమైతే సోషల్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రారంభమైందో ఆ దిశగా తమ కార్యచరణ నిరంతరం ఉంటుంది. అదేవిధంగా తెలంగాణను జాగృతం చేసే వ్యవస్థలతో నిరంతరం సమాజాన్ని పరిరక్షించే క్రమంలో జాగో తెలంగాణ మరియు ఎస్. డి .ఎఫ్ అగ్ర పథం లో ఉంటాయి.

**ఇంటర్వ్యూ:**
**వి. వీరాంజనేయులు, తెలంగాణ బ్యూరో ప్రతినిధి ,హైదరాబాద్**
**ఫోటోలు: ఎం. హర్ష**



## ఆ ఇద్దరు తెలుగు హీరోలు నా ఫేవరేట్ : మహమ్మద్ షమీ



సౌత్లో టాలీవుడ్ స్టార్ హీరోలు ప్రభాస్, జూనియర్ ఎన్టీఆర్లు అంటే తనకు ఇష్టమని టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీ తెలిపాడు. సెలెబ్రిటీ హెయిర్ ప్లాంటేషన్ సెంటర్ను ప్రారంభించేందుకు హైదరాబాద్కు వచ్చిన మహమ్మద్ షమీ.. ఓ తెలుగు పాపులర్ యూట్యూబ్ చానెల్తో మాట్లాడారు. హైదరాబాద్తో తనకు మంచి అనుబంధం ఉందని చెప్పిన షమీ.. ఇక్కడికి ఎప్పుడు వచ్చినా బిర్యానీ తినకుండా వెళ్లనని తెలిపాడు. ఇక హైదరాబాద్, శిల్పా హిల్స్లోని యుజెనిక్స్ హెయిర్ ట్రాన్స్ప్లాంట్ సెంటర్ను ప్రారంభించిన షమీ.. తాను ఈ సంస్థలోని హెయిర్ ప్లాంటేషన్ చేసుకున్నానని చెప్పాడు. గతంలో మాదిరిగా తనకు ఒత్తుగా జుట్టు వచ్చిందని కూడా చూపించాడు. ఈ సందర్భంగా తన బయోపిక్కు సంబంధించి కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'హైదరాబాద్ నగరంతో మంచి అనుబంధం ఉంది. ఇక్కడికి ఎప్పుడు వచ్చినా.. బిర్యానీ తినకుండా వెళ్లను. బిర్యానీ అంత టేస్టీగా ఉంటుంది. నా బయోపిక్ గురించి ఇప్పుడు ఎలాంటి ఆలోచనలు లేవు. ఒకవేళ తీసినా ఎవరు నటించారనేది కూడా చెప్పలేను. సౌత్ సినిమాలను బాగానే చూస్తాను. తెలుగు, తమిళం అర్థం కాదు కాబట్టి డబ్బింగ్ అయిన మూవీస్ చూస్తుంటాను. సౌత్లో ప్రభాస్, జూనియర్ ఎన్టీఆర్ అంటే చాలా ఇష్టం. క్రికెట్ ఆడే సమయంలో సినిమాల గురించి సరదాగా మాట్లాడుకుంటాం. సౌత్ హీరోల గురించి చర్చించుకుంటాం. నా హెయిర్ ప్లాంటేషన్ బాగానే జరిగింది. గతంలో కంటే బాగా జుట్టు వచ్చింది. పూర్తి డాక్టర్ల పర్యవేక్షణలో జరిగింది.అందుకే ఈ సంస్థకు నేను బ్రాండ్ అంబాసిడర్గా వ్యవహరిస్తున్నాను. నేను చేసుకున్న తర్వాత రిజల్ట్ చూసే ఈ నిర్ణయం తీసుకున్నాను.'అని మహమ్మద్ షమీ చెప్పుకొచ్చాడు. వన్డే ప్రపంచకప్ 2023 అనంతరం మహమ్మద్ షమీ భారత జట్టుకు దూరమయ్యాడు. చీలమండ గాయంతో బాధపడుతున్న అతను ఇంగ్లండ్తో ఐదు టెస్ట్ల సిరీస్కు దూరంగా ఉన్నాడు.

## నాలుగో టెస్టుకు ఆ ఇద్దరు

# భారత ఆటగాళ్లు దూరం!



ఇంగ్లండ్తో టెస్ట్ సిరీస్లో వరుసగా రెండు విజయాలు నమోదు చేసి జోరు మీదున్న టీమిండియా.. నాలుగు రోజుల వ్యవధిలోనే మరో పోరుకు సిద్ధం కానుంది. శుక్రవారం (ఫిబ్రవరి 23) నుంచి రాంచీ వేదికగా జరగనున్న నాలుగో టెస్ట్లో ఇంగ్లండ్తో అమీతుమీ తేల్చుకోనుంది.అయితే ఈ మ్యాచ్కు టీమిండియా స్టార్ ఆటగాళ్లు జస్ప్రీత్ బుమ్రా, ద్విశతకాల వీరుడు యశస్వీ జైస్వాల్ దూరమయ్యే అవకాశం ఉంది. వర్క్లోడ్, ఇంజూరీ మేనేజ్మెంట్లో భాగంగా ఈ ఇద్దరికీ విశ్రాంతి ఇవ్వాలని టీమిండియా మేనేజ్మెంట్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**బుమ్రాకు రెస్ట్.. :** వాస్తవానికి రాజ్కోట్ టెస్ట్కే జస్ప్రీత్ బుమ్రా దూరమవుతాడని ప్రచారం జరిగింది. కానీ సీనియర్ ఆటగాళ్లందరూ జట్టుకు దూరంగా ఉండటంతో అతను బరిలోకి దిగాడు. ఇక ఈ సిరీస్లో భారత్ 2-1తో ఆధిక్యంలో ఉందంటే దానికి ప్రధాన కారణం బుమ్రా. వైజాగ్ టెస్ట్లో అతని సంచలన బౌలింగ్తోనే టీమిండియా విజయం సాధించింది. మూడో టెస్ట్లోనూ ఎక్కువ ఓవర్లు అతనే వేసాడు.

ఈ సిరీస్లో మూడు టెస్ట్లో కలిపి అతనొక్కడే దాదావు 81 ఓవర్లు వేసాడు. మొత్తం 17 వికెట్లు తీసాడు. ఈ సిరీస్లో హయ్యెస్ట్ వికెట్ టేకర్గా కొనసాగుతున్నాడు. చివరి టెస్ట్ జరిగే ధర్మశాల పిచ్ పేస్ బౌలింగ్కు అనుకూలంగా ఉంటుందన్న వార్తల నేపథ్యంలో బుమ్రాకు రాంచీ టెస్ట్ నుంచి విశ్రాంతినిచ్చే అవకాశం ఉంది. బుమ్రాకు విశ్రాంతినిస్తే అతని స్థానంలో ముకేశ్ కుమార్ లేదా ఆకాశ్ దీప్ బరిలోకి దిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ముకేశ్ కుమార్ రంజీ ట్రోఫీ ఆడుతున్నాడు.

**యశస్వీ దూరం.. :** ఈ సిరీస్లో రెండు డబుల్ సెంచరీలతో సత్తా చాటిన యశస్వి జైస్వాల్ కూడా రాంచీ టెస్ట్కు దూరమయ్యే అవకాశాలున్నాయి. మూడో టెస్ట్లో సెంచరీ అనంతరం సంబరాలు చేసుకునే క్రమంలో అతని వెన్నులో పట్టేసింది. దాంతో అతను రిటైర్డ్ హర్ట్గా వెనుదిరిగాడు. ఆ తర్వాత వచ్చి బ్యాటింగ్ చేసి డబుల్ సెంచరీ సాధించినా.. నొప్పితో కాస్త ఇబ్బంది పడ్డాడు.

ఫీల్డింగ్ సమయంలోనూ అసౌకర్యంగా కనిపించాడు. ఈ క్రమంలోనే రాంచీ టెస్ట్ నుంచి అతనికి విశ్రాంతినిచ్చి ధర్మశాల టెస్ట్ ఆడించాలని టీమిండియా మేనేజ్మెంట్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. యశస్వి దూరమైతే.. దేవదత్ పడిక్కల్ అరంగేట్రం చేసే అవకాశం ఉంది. పటీదార్కు మరో అవకాశం ఇవ్వాలనుకుంటే మాత్రం గిల్ ఓపెనర్గా బరిలోకి దిగవచ్చు.

## జైస్వాల్.. సిగ్గుపడకుండా

# రోహిత్కు చెప్పు: కుంబ్లే



స్వదేశంతో ఇంగ్లండ్తో జరుగుతున్న 5 టెస్టు మ్యాచ్ల సిరీస్లో యంగ్ బ్యాటర్ యశస్వి జైస్వాల్ అదరగొడుతున్నాడు. బ్యాక్ టు బ్యాక్ డబుల్ సెంచరీలతో సెన్సేషనల్గా మారిపోయాడు. ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు. అయితే అత్యద్భుతమైన ఫామ్లో ఉన్న జైస్వాల్కు టీమిండియా మాజీ స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే కీలక సూచన చేశారు.

నువ్వు చాలా బాగా బ్యాటింగ్ చేశావు. కానీ నీలో నేను గమనించిన ఒక విషయం ఉంది. నువ్వు సహజసిద్ధంగా లెగ్ స్పిన్ చేయగలవు. దానిని అలాగే కొనసాగించు. వదులుకోవద్దు. ఎందుకంటే ఈ బౌలింగ్ ఎప్పుడు ఉపయోగపడుతుందో మనకు తెలియదు. నువ్వు లెగ్ స్పిన్ బౌలింగ్ బాగా చేస్తావని నాకు తెలుసు. కొన్ని ఓవర్లు బౌలింగ్ చేసే అవకాశం ఇవ్వమని కెప్టెన్ రోహిత్ శర్మ దగ్గరకి వెళ్లి చెప్పు అని అనిల్ కుంబ్లే సూచించారు. మ్యాచ్ అనంతరం జియో స్పోర్ట్స్తో మాట్లాడిన జైస్వాల్కు కుంబ్లే ఈ సలహా ఇచ్చారు. కుంబ్లే సలహాపై జైస్వాల్ స్పందిస్తూ... ఈ సిరీస్లో బౌలింగ్ కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని కెప్టెన్ రోహిత్ నాకు చెప్పాడు. అందుకే బౌలింగ్ శిక్షణను కొనసాగిస్తున్నాను. రోహిత్ సిద్ధంగా ఉండమని చెప్పడంతో ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటాను అని అనిల్ కుంబ్లేకి జైస్వాల్ బదులిచ్చాడు. కాగా జైస్వాల్ అప్పుడప్పుడు లెగ్-స్పిన్ బౌలింగ్ చేస్తుంటాడు. రాజ్కోట్ టెస్టులో మూడవ రోజు అశ్విన్ అందుబాటులో లేకపోవడంతో ప్రత్యామ్నాయంగా సిద్ధంగా ఉండాలని సూచించడంతో ట్రైనింగ్ సెషన్లో జైస్వాల్ బౌలింగ్ చేస్తూ కనిపించాడు. కాగా రాజ్కోట్ టెస్టులో ఇంగ్లండ్పై జైస్వాల్ 214 పరుగులతో నాటౌట్గా నిలిచాడు. టీమిండియా 434 పరుగుల తేడాతో విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు.

# ఆ డీఆర్ఎస్ నిర్ణయాలు మా కొంపముంచాయి



భారత్తో మూడో టెస్ట్లో డీఆర్ఎస్ నిర్ణయాలు తమకు కలిసి రాలేదని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తెలిపాడు. అయితే ఈ నిర్ణయాల వల్లనే తాము ఓడిపోలేదని, హాక్ఐ టెక్నాలజీ ఇంకా మెరుగైతే బాగుంటుందని తెలిపాడు. అలానే అంపైర్స్ కాల్స్ రూల్స్ను కూడా మార్చాల్సిన అవసరం ఉందన్నాడు.

రాజ్కోట్ వేదికగా ఆదివారం ముగిసిన మ్యాచ్లో భారత్ 434 పరుగుల భారీ తేడాతో ఇంగ్లండ్ను చిత్తు చేసింది. ఈ పరాజయం అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న బెన్ స్టోక్స్.. అంపైర్స్ కాల్స్ వల్ల తమకు తీరని నష్టం జరిగిందని చెప్పాడు.

'జాక్ క్రాలే డీఆర్ఎస్ను గమనిస్తే బంతి వికెట్ల పై నుంచి వెళ్తున్నట్లు అనిపించింది. కానీ అంపైర్స్ కాల్ అని ఔటిచ్చారు. ఈ వికెట్పై మరింత క్లారిటీ అవసరం. బంతి స్టంప్స్ను తాకినట్లే రిప్లేలో కనిపించలేదు. దాంతో మేం కాస్త గందరగోళానికి గురయ్యాం. హాక్ఐ టెక్నాలజీ ఇంకా మెరుగైతే బాగుంటుందనిపించింది.

దీని గురించి ఎవర్నీ నిందించడం లేదు. డీఆర్ఎస్లో మాకు మూడు సార్లు అంపైర్స్ కాల్ వచ్చింది. అది సరైందా? కాదా? అనేది పక్కన పెడితే.. మేం మాత్రం వికెట్లు కోల్పోయాం. వీటి వల్లే ఓడిపోయానని నేను చెప్పడం లేదు. ఎందుకంటే 500 ప్లస్ లక్ష్యాన్ని ఛేధించడం అంత సులువైన పని కాదు. డీఆర్ఎస్ టెక్నాలజీపై మరింత చర్చ జరగాల్సిన అవసరం ఉంది.

ఫీల్డ్ అంపైర్లు కఠినమైన విధులను నిర్వర్తిస్తారని తెలుసు. భారత్ వంటి టర్నింగ్ ట్రాక్లపై ఇది మరింత క్లిష్టంగా ఉంటుంది. ఇలాంటప్పుడు అంపైర్స్ కాల్ అనే ఆప్షన్ను పక్కనపెడితే బాగుంటుంది. దీనిపై ఎక్కువగా మాట్లాడలేను. ఈ మ్యాచ్ ఓడిపోయాం కాబట్టి.. ఏం చెప్పినా దానిని సాకుగా భావిస్తారు.'అని స్టోక్స్ వెల్లడించాడు.

ఫీల్డ్ అంపైర్ల నిర్ణయాన్ని సవాల్ చేస్తూ డీఆర్ఎస్ నిర్ణయం తీసుకున్నప్పుడు.. రిప్లేలో బంతి.. వికెట్లు తాకే విషయంలో సందిగ్ధత ఉంటే అంపైర్స్ కాల్గా ఇస్తారు. అప్పుడు ఫీల్డ్ అంపైర్ ఏ నిర్ణయం ప్రకటిస్తే దానికే కట్టుబడి ఉండాల్సి ఉంటుంది. అయితే ఈ రూల్ను మార్చాలనే డిమాండ్ చాలా రోజులుగా వినబడుతోంది. హాక్ ఐ టెక్నాలజీలో బంతి స్టంప్స్ను ఎంత శాతం తాకిందనేది సంబంధం లేకుండా.. స్టంప్స్ను తాకే అవకాశం ఉంటే ఔటిచ్చేయాలని మాజీ క్రికెటర్లు సూచిస్తున్నారు.

## చరిత్ర సృష్టించిన

# భారత బ్యాడ్మింటన్ టీమ్



భారత మహిళల బ్యాడ్మింటన్ టీమ్ చరిత్ర సృష్టించింది. ప్రతిష్టాత్మక ఆసియా బ్యాడ్మింటన్ టీమ్ ఛాంపియన్షిప్లో తొలి సారి స్వర్ణ పతకం సాధించింది. ఆదివారం ఉత్కంఠగా సాగిన ఫైనల్లో పీవీ సింధు సారథ్యంలోని భారత బ్యాడ్మింటన్ టీమ్ 3-2తో థాయ్లాండ్పై విజయం సాధించి ఛాంపియన్గా నిలిచింది.2016, 2020 ఆసియా టీమ్ టోర్నీల్లో భారత జట్టు కాంస్య పతకాలు సాధించగా.. భారత మహిళ టీమ్ పతకం సాధించడం ఇదే తొలిసారి కాగా.. అది కూడా స్వర్ణం గెలిచింది. ఈ టోర్నీ గ్రూప్ దశలో డ్రాగన్ కంట్రీ చైనాపై విజయం సాధించిన సింధూ సేన.. సెమీఫైనల్లో టాప్ సీడ్ జపాన్ను మట్టికరిపించి ఫైనల్కు దూసుకొచ్చింది. థాయ్లాండ్తో జరిగిన ఫైనల్లోనూ అదే జోరు కొనసాగించిన సింధూ సేన సంచలన ప్రదర్శనతో పసిడి పతకాన్ని ముద్దాడింది.గాయం నుంచి కోలుకుని రాకెట్ పట్టిన సింధు స్ఫూర్తిమంతమైన ప్రదర్శనతో జట్టును ముందుండి నడిపించింది. తొలి సింగిల్స్లో సింధు 21-12, 21-12తో సుపనిద కటెథాంగ్పై విజయంతో భారత్ 1-0తో బోణీ కొట్టింది. ఏకపక్షంగా సాగిన పోరులో సింధుకు పోటీనే లేకపోయింది.డబుల్స్లో గాయత్రి గోపీ చంద్-ట్రీసా జాలీ ద్వయం 21-16, 18-21, 21-16 తేడాతో జోంగ్కోల్ ఫాన్-రవింద జంటను ఓడించింది. నువ్వా నేనా అన్నట్లు సాగిన పోరులో ప్రత్యర్థి జంటపై గాయత్రి- ట్రీసా జోడీ పై చేయి సాధించింది. దాంతో భారత్ ఆధిక్యం 2-0కు చేరింది.రెండో సింగిల్స్లో అష్మిత చాలిహా 11-21, 14-21తో బుసానన్ చేతిలో చిత్తయ్యింది. రెండో డబుల్స్లో యువ జోడీ శృతి మిశ్రా-ప్రియా జోడీ 11-21, 9-21తో బెన్యపా ఐమ్సార్డ్-నుంతకర్న్ ఐమ్ సార్డ్ ద్వయం చేతిలో ఓటమిపాలైంది. దాంతో ఇరు జట్ల స్కోర్ 2-2తో సమమై డిసైడర్కు దారి తీసింది.నిర్ణాయాత్మక సింగిల్స్లో యువ ప్లేయర్ అన్మోల్ ఖర్బ్ అద్భుత ప్రదర్శన కనబర్చింది. గ్రూప్ దశలో చైనా, సెమీస్లో జపాన్ ప్లేయర్లను డిసైడర్ మ్యాచ్లో చిత్తు చేసిన అన్మోల్.. ఫైనల్లోనూ అదే ఫలితాన్ని పునరావృతం చేస్తూ సంచలన విజయాన్ని అందించింది. అన్మోల్ 21-14, 21-19 తేడాతో చొయికీవాంగ్పై విజయం సాధించింది.

# ఈ అవార్డ్ ఆమెకు అంకితం



టీమిండియా స్టార్ ఆల్రౌండర్ రవీంద్ర జడేజా మరోసారి తన సతీమణి, గుజరాత్ బీజేపీ ఎమ్మెల్యే రివాబా జడేజాపై ఉన్న ప్రేమను చాటుకున్నాడు. రాజ్కోట్ టెస్ట్లో సంచలన ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్గా నిలిచిన జడేజా.. ఈ అవార్డును తన సతీమణి రివాబా జడేజాకు అంకితం ఇస్తున్నట్లు తెలిపాడు. ఆమె సహకారంతోనే తాను అంతర్జాతీయ క్రికెట్లో రాణించగలుగుతున్నానని, తన సక్సెస్ వెనుక రివాబా కష్టం ఎంతో ఉందని చెప్పాడు. ఇటీవలే రవీంద్ర జడేజా తండ్రి అనిరుధ్ సింగ్ ఓ టీవీ ఇంటర్వ్యూలో తన కోడలు రివాబా జడేజాపై సంచలన ఆరోపణలు చేశారు. రివాబా కారణంగా తన కొడుకు జడేజాతో ఉన్న సంబంధం తెగిపోయిందని సంచలన వ్యాఖ్యలు చేశారు.

అసలు జడేజా క్రికెటర్ కాకపోయి ఉంటే బాగుండేదని బాధపడ్డారు. తన మనువరాలిని చూడక ఐదేళ్లు అవుతుందని భావోద్వేగానికి గురయ్యారు. ఒకే ఊరిలో ఉంటున్నా తమ మధ్య మాటలు లేవని చెప్పారు. 'నా కడుపు రగిలిపోతుంది. జడేజాకు పెళ్లి చేసి పెద్ద తప్పు చేశాను. అసలు జడేజా క్రికెటర్ కాకపోయి ఉంటే బాగుండేది.

అతను క్రికెటర్ కాకపోయి ఉంటే మాకు ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. పెళ్లయిన మూడు నెలల్లోనే అన్నీ తన పేరు మీదకు మార్చాలని జడేజా భార్య చెప్పింది. మా కుటుంబంలో చిచ్చు పెట్టింది. కలిసి ఉండాలనే ఉద్దేశం తనకి లేదు. వేరుగా ఉండాలని భావించేది. నేను, నైనానా (రవీంద్ర సోదరి) చెప్పేది తప్పనుకోవచ్చు. కానీ మా ఫ్యామిలీలోని 50 మంది తప్పుగానే చెప్తారా? చివరికి కుటుంబంలో ద్వేషమే మిగిలింది'అని అనిరుధ్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ఆరోపణలను జడేజా కొట్టిపారేసాడు. 'ఆ ఇంటర్వ్యూలో పేర్కొన్న విషయాలు అర్థరహితం. పచ్చి అబద్ధాలు. వాటిని తీవ్రంగా ఖండిస్తున్నాను. అవి నా భార్య ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నాలు. ఇది సరికాదు. నేను కూడా చాలా విషయాలు చెప్పాలి. కానీ అవి చెప్పకపోవడమే మంచిది'అని జడేజా సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ను షేర్ చేశాడు.

తాజాగా తన మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ను సతీమణి రివాబా జడేజాకు అంకితం చేసి ఆమెపై తనకున్న ప్రేమను చాటుకున్నాడు. బీసీసీఐ టీవీతో మాట్లాడుతూ జడేజా ఈ వ్యాఖ్యలు చేశాడు.

'రెండో ఇన్నింగ్స్లో ఐదు వికెట్ల ఘనతను అందుకోవడం ప్రత్యేకంగా ఉంది. అది కూడా ఒకే టెస్ట్ మ్యాచ్లో ఒక ఇన్నింగ్స్లో శతకం.. మరో ఇన్నింగ్స్లో ఐదు వికెట్ల ఘనతను అందుకోవడం ఆల్రౌండర్గా నాకు గొప్ప అనుభూతినిచ్చింది. నా హోమ్ గ్రౌండ్లో నాకు దక్కిన స్పెషల్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఇది. ఈ అవార్డును నా సతీమణికి అంకితం ఇవ్వాలనుకుంటున్నా. నా సక్సెస్ వెనుక ఆమె కష్టం ఎంతో ఉంది. మానసికంగా ధృఎడంగా ఉండేలా ఎంతో ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది.'అని జడేజా చెప్పుకొచ్చాడు.

## 6 బంతుల్లో 6 సిక్స్‌లు.. తెలుగోడి వరల్డ్ రికార్డ్!



ఆంధ్ర క్రికెటర్ మామిడి వంశీ కృఎష్ణ వరల్డ్ రికార్డు నమోదు చేశాడు. 6 బంతుల్లో 6 సిక్స్లు బాది క్రికెట్లోనే అత్యంత అరుదైన ఫీట్ సాధించాడు. కల్నల్ సీకే నాయుడు ట్రోఫీ జాతీయ అండర్ -23 క్రికెట్ టోర్నీ భాగంగా రైల్వేస్ జట్టుతో ఆదివారం ప్రారంభమైన మ్యాచ్లో ఆంధ్ర ఓపెనర్గా బరిలోకి దిగిన మామిడి కృఎష్ణ ఈ వరల్డ్ రికార్డు నమోదు చేశాడు.గుంటూరు జిల్లాకు చెందిన 22 ఏళ్ల వంశీ కృఎష్ణ.. రైల్వేస్ లెగ్ స్పిన్నర్ దమన్దీప్ సింగ్ వేసిన 10వ ఓవర్లో వరుసగా 6 సిక్స్లు బాది ఈ వరల్డ్ రికార్డు అందుకున్నాడు. ఇదే జోరులో 48 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. తద్వారా సీకే నాయుడు ట్రోఫీ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన సెంచరీ నమోదు చేసిన ఆంధ్ర బ్యాటర్గా చరిత్రకెక్కాడు. అంతర్జాతీయ క్రికెట్లో భారత తరఫున యువరాజ్ సింగ్ ఒక్కడే 6 బంతుల్లో 6 సిక్స్లు బాదాడు. 2007 టీ20 ప్రపంచకప్లో ఇంగ్లండ్ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్ బౌలింగ్లో యువీ ఈ ఫీట్ సాధించాడు. ఆ తర్వాత కీరన్ పోలార్డ్ టీ20ల్లో ఈ ఘనతను అందుకున్నాడు. వన్డేల్లో మాత్రంహెర్షల్ గిబ్స్(సౌతాఫ్రికా), జస్కరణ్ మల్హోత్రా(అమెరికా) ఈ అరుదైన ఫీట్ నమోదు చేశారు. ఫస్ట్ క్లాస్ క్రికెట్లో రవి శాస్త్రి, రుతురాజ్ గైక్వాడ్ భారత్ తరఫున ఈ ఫీట్ నమోదు చేశారు.కడపలోని వైఎస్ రాజా రెడ్డి-ఏసీఏ క్రికెట్ మైదానం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆంధ్ర జట్టు తొలి రోజు ఆట ముగిసే సమయానికి 90 ఓవర్లలో 7 వికెట్లకు 372 పరుగులు చేసింది. వంశీ కృఎష్ణ(64 బంతుల్లో 9 ఫోర్లు, 10 సిక్స్లతో 110) విధ్వంసకర శతకంతో చెలరేగగా... కెప్టెన్ వంశీ కృఎష్ణ(55), ధరణి కుమార్(81), వెంకట్ రాహుల్(61 బ్యాటింగ్) హాఫ్ సెంచరీలతో రాణించారు.

## టీమిండియాకు గుడ్ న్యూస్..

# అతను వచ్చేస్తున్నాడు!

టీమిండియా అభిమానులకు గుడ్ న్యూస్. గాయంతో జట్టుకు దూరమైన స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్.. ఇంగ్లండ్తో నాలుగో టెస్ట్లో బరిలోకి దిగనున్నాడు. రాంచీ వేదికగా ఫిబ్రవరి 23 నుంచి 27 వరకు ఈ టెస్ట్ మ్యాచ్ జరగనుంది. హైదరాబాద్ టెస్ట్ అనంతరం కుడి తొడల నొప్పితో జట్టును వీడిన కేఎల్ రాహుల్.. నేషనల్ క్రికెట్ అకాడమీలో రిహాబిలిటేషన్ తీసుకున్నాడు.రాజ్కోట్ టెస్ట్ మ్యాచ్కు ముందే అతను కోలుకున్నా.. పూర్తి ఫిట్నెస్ సాధించలేదని బీసీసీఐ పక్కనపెట్టింది. ప్రస్తుతం అతను పూర్తిగా కోలుకున్నాడని రాంచీ టెస్ట్ బరిలోకి దిగుతాడని ఓ బీసీసీఐ అధికారి తెలిపాడు. రాహుల్ రీఎంట్రీ ఇస్తే రజత్ పటీదార్ బెంచ్కు పరిమితం కానున్నాడు. సర్ఫరాజ్ ఖాన్ అరంగేట్ర మ్యాచ్లోనే రెండు ఇన్నింగ్స్లో రెండు హాఫ్ సెంచరీలు బాది తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. నాలుగో టెస్ట్కు జస్ప్రీత్ బుమ్రా దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి. వర్క్లోడ్ మేనేజ్మెంట్లో భాగంగా అతనికి నాలుగో టెస్ట్ నుంచి రెస్ట్ ఇచ్చారు. బుమ్రా దూరమైతే అతని స్థానంలో యువ పేసర్ ఆకాశ్ దీప్ అరంగేట్రం చేయనున్నాడు. ఇప్పటికే ముఖేష్ కుమార్ టీమిండియాను వదిలి రంజీల్లో సత్తా చాటుతున్నాడు. అతను బ్యాకప్ పేసర్గా జట్టులోకి వస్తాడు.రాజ్కోట్ వేదికగా ఆదివారం ముగిసిన మూడో టెస్ట్లో భారత్ 434 పరుగుల భారీ తేడాతో ఇంగ్లండ్ను ఓడించిన విషయం తెలిసిందే.

## ఆ ఒక్క వికెట్ మధ్య చాలా జరిగాయి.. అశ్విన్ సతీమణి భావోద్వేగం!



టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ టెస్ట్లో 500 వికెట్లు అందుకోవడంపై అతని సతీమణి ప్రీతి నారయణన్ ఆలస్యంగా స్పందించింది. ఇన్స్టాగ్రామ్ వేదికగా అశ్విన్ను కొనియాడిన ప్రీతి.. భావోద్వేగానికి గురైంది. ఐదు టెస్ట్ల సిరీస్లో భాగంగా రాజ్కోట్ వేదికగా జరిగిన మూడో టెస్ట్లో అశ్విన్ 500 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు.

**అశ్విన్ ఎప్పుడైన రావచ్చు.. గుడ్ న్యూస్ చెప్పిన దినేశ్ కార్తీక్!**

అయితే అతని తల్లి అనారోగ్యానికి గురవడంతో మ్యాచ్ మధ్యలోనే ఇంటికి బయల్దేరాడు. రెండో రోజు ఆట అనంతరం చెన్నై వెళ్లిన అతను మూడో రోజు ఆట ఆడలేదు. మళ్లీ నాలుగో రోజు అంపైర్ల అనుమతితో బరిలోకి దిగాడు. కీలకమైన ఒక వికెట్ తీసి 501వ వికెట్ను ఖాతాలో చేసుకున్నాడు. అయితే ఈ 501వ వికెట్ వెనుక ఎంతో శ్రమ ఉందని ప్రీతి నారయణ్ తెలిపింది. 'హైదరాబాద్ టెస్ట్లోనే అశ్విన్ 500వ వికెట్ కోసం ప్రయత్నించాడు. కానీ అక్కడ సాధ్యం కాలేదు. వైజాగ్ టెస్టులో ప్రయత్నించినా జరగలేదు. దాంతో అప్పటికే కొని ఉంచిన స్వీట్లను మేం 499వ వికెట్ వద్దే ఇంటి దగ్గర అందరికీ పంచిపెట్టాము. రాజ్కోట్ టెస్ట్లో 500వ వికెట్ దక్కింది కానీ మేము సెలెబ్రేట్ చేసుకోకుండా మౌనంగా ఉండిపోయాం.500 - 501 వికెట్ల మధ్య చాలా విషయాలు జరిగాయి. మా జీవితంలోనే అత్యంత సుదీర్ఘంగా గడిచిన 48 గంటలు అవి. నేను చెప్పేదంతా 500వ వికెట్, అంతకుముందు ప్రదర్శన గురించే. ఎంతో అసాధారణమైన వ్యక్తి అశ్విన్.. మీ పట్ల నేను చాలా గర్వపడుతున్నాను. మేము నిన్ను ఎంతో అభిమానిస్తున్నాము!" అంటూ ప్రీతి నారాయణన్ భావోద్వేగపూరిత పోస్ట్ను పంచుకుంది.రాజ్కోట్ టెస్ట్లో భారత్ 434 పరుగుల భారీ తేడాతో గెలిచి చరిత్ర సృఎష్టించింది. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే పరుగుల పరంగా భారత్కు ఇది అతిపెద్ద విజయం. భారత్ విధించిన 557 పరుగుల లక్ష్య ఛేధనలో ఇంగ్లండ్ 122 పరుగులకే కుప్పకూలింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ జడేజా(5/41) ఐదు వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు.తొలి ఇన్నింగ్స్లో 445 పరుగులు చేసిన భారత్.. రెండో ఇన్నింగ్స్లో 430/4 వద్ద డిక్లేర్ చేసింది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్లో 319 పరుగులకు కుప్పకూలింది.

# ఒక పథకం ప్రకారం విడుదలకు సిద్ధం



వినోద్ విజయన్ ఫిలిమ్స్, విహారి సినిమా హౌజ్ బ్యానర్స్ పై సాయి రామ్ శంకర్, అశీమా నర్వాల్, శృతీ సోధిలు హీరోహీరోయిన్లుగా ఎన్నో జాతీయ అంతర్జాతీయ అవార్డులు అందుకున్న వినోద్ విజయన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం ఒక పథకం ప్రకారం. వినోద్ విజయన్, గార్లపాటి రమేష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రాన్ని మార్చిలో థియేటర్ విడుదల చేయనున్నట్లు ప్రకటించింది చిత్రబృందం. ఈ సందర్భంగా నిర్మాత, దర్శకుడు వినోద్ విజయన్ మాట్లాడుతూ విభిన్నమైన కథాంశంతో ఈ సినిమా రూపొందింది. ఈ థ్రిల్లర్ సినిమాలో హీరో సాయిరామ్ శంకర్ విభిన్నమైన, పవర్ ఫుల్ అడ్వకేట్ పాత్రలో కనిపిస్తారు. సముద్రఖని పోలీస్ ఆఫీసర్ పాత్రలో అత్యద్భుతంగా నటించారు. గోపిసుందర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుంది. రాహుల్ రాజ్ అద్భుతమైన రెండు పాటలు అందించగా, సిధ్ శ్రీరాం ఆ పాటలకు ప్రాణం పోశారు. ఇప్పటికే టిప్స్ మ్యూజిక్ ద్వారా విడుదలై మొదటి పాట ఒసారిలా రా మంచి రెస్పాన్స్ అందుకుంది. డి.ఓ.పి రాజీవ్ రవి, ఆర్ట్ డైరెక్టర్: సంతోష్ రామన్, సౌండ్: ఎస్ రాధా కృష్ణన్, మేకప్: పట్టణం రషీద్, పట్టణం షా, ఇలా ఐదుగురు నేషనల్ అవార్డు విన్నర్స్ ఈ చిత్రానికి టెక్నిషియన్స్‌గా పనిచేసారు అన్నారు.

## హద్దు లేదురా మూవీ అద్భుతమైన కంటెంట్‌తో అలరిస్తుంది

ఆశిష్ గాంధీ, అశోక్ హీరోలుగా వర్ష, హ్రితిక హీరోయిన్లుగా రాజశేఖర్ రావి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం హద్దు లేదురా'. టైగర్ హిల్స్ ప్రొడక్షన్, స్వర్ణ పిక్చర్స్ బ్యానర్స్ పై వీరేష్ గాజుల బళ్లారి నిర్మిస్తున్నారు. రావి మోహన్ రావు సహ నిర్మాత. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ఫస్ట్ లుక్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ టీజర్‌ని లాంచ్ చేశారు.టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో ఆశిష్ గాంధీ మాట్లాడుతూ.. నేను నటించిన నాటకం టీజర్ ఇక్కడే లాంచ్ అయ్యింది. అది చాలా మంచి హిట్ అయ్యింది. అలాగే హద్దులేదురా సినిమా కూడా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. మా సినిమా ఖచ్చితంగా ప్రేక్షకులని అలరిస్తుంది. నాటకం తర్వాత నేను విన్న కథ హద్దు లేదురా. అప్పటి నుంచి దర్శకుడు, నేను స్నేహితుల్లా ట్రావెల్ అవుతున్నాం. నిర్మాత వీరేష్ చాలా సపోర్ట్ చేశారు. అశోక్ వర్ష, హ్రితిక అందరూ అద్భుతంగా నటించారు. రాం బాబుగారు మంచి సాహిత్యం అందించారు. సినిమాలో పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. అవుట్ వుట్ అద్భుతంగా వచ్చింది. ప్రతి ఒక్కరూ సినిమా చూసి ఆద రించాలి' అని కోరారు. దర్శకుడు రాజశేఖర్ రావి మాట్లాడుతూ.. కృష్ణార్జునులు స్నేహంగా ఉంటూ వారి సమస్యలని ఎలా పరిష్కరించారో ఈ జనరేషన్‌లో ఇద్దరు ఫ్రండ్స్ కృష్ణార్జునులైతే వారికి వచ్చిన సమస్యలని ఎలా పరిష్కరిస్తారో ఇప్పటి యూత్‌కి కనెక్ట్ అయ్యేలా చాలా అద్భుతంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. ఆల్రెడీ షో వేశాం. చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సురేష్ ప్రొడక్షన్ లాంటి గొప్ప సంస్థకి సినిమా నచ్చడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. అన్ని ఏజ్ గ్రూప్‌లవారికి ఈ సినిమా నచ్చుతుంది. కమల్ కుమార్‌గారు అద్భుతమైన ఐదు పాటలు ఇచ్చారు. ఆయన ఈనాడు మన మధ్య లేకపోవడం చాలా బాధకరం. ఆయన ఇచ్చిన పాటలు ప్రేక్షకుల మనసులో చిరస్థాయిగా నిలిచిపోతాయి అన్నారు.



## మార్చి 22న కలియుగం పట్టణం

టాలీవుడ్లో యంగ్ మేకర్లు వండర్లు క్రియేట్ చేస్తున్నారు. కొత్త దర్శకులు భిన్న కథలు, కాన్సెప్ట్ ఓరియెంటెడ్ చిత్రాలను తీస్తూ విజయాలు అందుకుంటున్నారు. కొత్త తరహా చిత్రాలను ఆడియెన్స్ ఎక్కువగా ఆదరిస్తున్నారు. ఇలాంటి తరుణంలో నాని మూవీ వర్క్స మరియు రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తిక్, ఆయూషి పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న కలియుగం పట్టణం అనే ఓ డిఫరెంట్ మూవీ రాబోతోంది. కందుల గ్రూప్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీకి కథ, డైలాగ్స్ ,స్క్రీన్ ప్లే, దర్శకత్వం ఇలా అన్ని బాధ్యతలను రమాకాంత్ రెడ్డి చూసుకుం టున్నారు. రమాకాంత్ రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ డాక్టర్ కె.చంద్ర ఓబుల్ రెడ్డి, జి మహేశ్వరరెడ్డి, కాటం రమేష్లు కలిసి సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఈ మూవీలో చిత్రా శుక్లా ప్రధాన పాత్రను పోషిస్తున్నారు. టాలీవుడ్లో ఇది వరకు ఇలాంటి కాన్సెప్ట్తో సినిమాలు రాలేదు. సరికొత్త పాయింట్తో మంచి సందేశాన్ని ఇస్తూ కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రంగా దర్శక నిర్మాతలు ఈ చిత్రాన్ని రూపొదించారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ పూర్తయింది. కడప జిల్లాలోనే షూటింగ్ను ఫినిష్ చేశారు. 45 రోజుల కాల వ్యవధిలో సినిమా షూటింగ్ ఎటువంటి ఆటంకాలు లేకుండా, విజయవం తంగా పూర్తి చేశామని, అందుకు సహకరించిన యూనిట్కు థాంక్స్ చెప్పారు నిర్మాత. ప్రస్తుతం ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. మార్చి 22న ఈ మూవీని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



# శృతి కామెంట్స్ వైరల్



కమల్ హాసన్ కుమార్తెగా సినీ లోకానికి పరిచయమైన శ్రుతి హాసన్ మొదటి నుంచి గాయనిగా, సంగీత దర్శకురాలిగా, నటిగా ఇలా తనలోని మల్టీ టాలెంటెడ్ పర్సన్ ని అప్పుడప్పుడు ప్రేక్షకులకు పరిచయం చేస్తూనే వచ్చారు. ఐతే, తాజాగా శ్రుతి హాసన్ తన సినీ కెరీర్ పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. నేను లీడ్ రోల్ లో చేసినా.. వేరే వాళ్ల చిత్రాల్లో అతిథి పాత్రల్లో నటించినా ఆ పాత్రకు న్యాయం చేసేందుకు వందశాతం శ్రమిస్తానని శ్రుతి హాసన్ చెప్పుకొచ్చింది. శ్రుతి హాసన్ ఇంకా మాట్లాడుతూ.. అలా కష్టపడి పనిచేయడమే నాకిష్టం. ఎందుకంటే మానసికంగా, శారీరకంగా అలసిపోయి ఇంటికి వెళ్లడం కంటే మంచి అనుభూతి మరొకటి లేదు. రోజు చివరిలో అలా అలసిపోయిన అనుభూతి కలగలేదంటే అదే నాకు చెత్త అనుభవంగా అనిపిస్తుంది అని శ్రుతి హాసన్ చెప్పారు. ఇక ప్రస్తుతం శ్రుతి హాసన్ అడివి శేష్తో డెకాయిట్ సినిమాలో నటిస్తున్నారు.

## కాశినాధుని విశ్వనాథ్ అవార్డును ప్రకటించిన కళాతపస్వి

కళాతపస్వి శ్రీ కాశీనాధుని విశ్వనాథ్‌గారి గౌరవప్రదమైన వారసత్వాన్ని పురస్కరించుకుని, శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారితో ఆయనకు అనుబంధాన్ని స్మరించుకుంటూ, విశ్వనాథ్‌గారి కుమారుడు శ్రీ కె నాగేంద్రనాథ్‌గారు, వారి కుటుంబ సభ్యులతో కలసి ప్రతిష్టాత్మక వార్షిక 'కాశినాధుని విశ్వనాథ్ అవార్డు' ప్రకటించారు.

ప్రభావవంతమైన, అర్థవంతమైన సినిమాని రూపొందించడానికి స్ఫూర్తిని ఇచ్చే లక్ష్యంతో అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ అండ్ మీడియాకు చెందిన ఇద్దరు విద్యార్థులకు ఈ అవార్డును అందిస్తున్నారు. పరిశ్రమ ప్రముఖులచే నిర్దేశించబడిన ఉన్నత ప్రమాణాలను ప్రతిబింబిస్తూ సౌండ్ డిజైన్, డైరెక్షన్ రంగాలలో అసాధారణమైన నైపుణ్యాన్ని ప్రదర్శించే ఇద్దరు విద్యార్థులను సత్కరిస్తున్నారు. ప్రతి సంవత్సరం, ఈ అవార్డు ద్వారా ఇద్దరు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25, 000/- (మొత్తం యాభై వేల రూపాయలు) అందజేస్తారు. ఈ సందర్భంగా హైదరాబాద్లోని అన్నపూర్ణ స్టూడియోస్లోని అక్కినేని నాగేశ్వరరావు గారి విగ్రహం వద్ద అక్కినేని నాగార్జునగారు, అమలగారితో విశ్వనాథ్‌గారి కుమారుడు నాగేంద్ర, అతని భార్య లక్ష్మి, కొడుకు ప్రణవ్ కలిశారు. విద్యార్థులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు, అధ్యాపకులు, విద్యను అందించాలనే లక్ష్యంతో అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ అండ్ మీడియాను 2011లో శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, అక్కినేని కుటుంబం స్థాపించారు.



## ఉచిత ఐ క్యాంప్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మన అమెరికన్ తెలుగు అసోసియేషన్, యాంకర్ సుమ కనకాల ఫెస్టివల్స్ ఫర్ జాయ్, శంకర్ నేత్రాలయ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని యూసుఫ్ గూడ కోట్ల విజయభాస్కర రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న ఉచిత ఐ క్యాంప్ లో సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. తెలుగు సినీ, టీవీ అసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పది రోజుల పాటు సాగే ఈ కార్యక్రమంలో వందలాది మందికి ఉచిత కంటి చికిత్సలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ వ్యవస్థాపకులు శ్రీనివాస్ మాట్లాడుతూ మా అసోసియేషన్ ద్వారా అమెరికాలో సేవా కార్యక్ర మాలు చేస్తున్నాం. యూఎస్‌లో ఉన్న తెలుగు అసోసియేషన్స్ లో అతి తక్కువ టైమ్‌లో ఎక్కువ మందికి చేరువైన సంస్థ మాది. మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ 3 వేల మంది సభ్యులతో ప్రారంభించాం. అక్కడ అనేక రాష్ట్రాల్లో ఛారిటీ కార్యక్రమాలు చేస్తున్నాం. ఎక్కువ ఆర్భాటాలకు పోకుండా వీలైనంత మందికి సేవ చేయాలని అనుకుంటున్నాం. ఈ ఐ క్యాంప్ ను పది రోజుల పాటు నిర్వహిస్తున్నాం. సుమ గారు లేకుంటే మేము ఈ కార్యక్రమం ఇంత ఘనంగా చేయగలిగేవాళ్లం కాదు. అలాగే శంకర్ నేత్రాలయ వారికి, మన,సినిమాటోగ్రఫీమంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి థ్యాంక్స్ చెబుతున్నాం. ఇకపైనా తెలుగు రాష్ట్రాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టబోతున్నాం అన్నారు.



## షరతులు వర్తిసాయి నుంచి కాలం సూపుల గాలంరా

చైతన్యరావు, భూమిశెట్టి జంటగా నటించిన చిత్రం షరతులు వర్తిస్తాయి. కుమార స్వామి (అక్షర) దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్పై నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు. షరతులు వర్తిస్తాయి సినిమా త్వరలో థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఇవాళ ఈ సినిమా నుంచి 'కాలం సూవుల గాలంరా..' లిరికల్ సాంగ్ ను ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా మామిడి హరికృష్ణ మాట్లాడుతూ – స్టార్ లైట్ స్టూడియోస్ వారు నిర్మిస్తున్న మొదటి సినిమా ఇది. ప్రొడ్యూసర్స్ ఎన్ఆర్ఐలు అయినా సినిమా మీద ప్యాషన్ తో టాలీవుడ్ లోకి అడుగుపెడుతున్నారు. ఇదొక మంచి మిడిల్ క్లాస్ ఫ్యామిలీ డ్రామా. కరీంనగర్ బ్యాక్ డ్రాప్ లో సినిమా ఉన్నా కథలోని ఎమోషన్ యూనివర్సల్‌గా అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. మానవ సంబంధాల్లో వస్తున్న పరిణామాల చుట్టూ షరతులు వర్తిసాయి కథ సాగుతుంది. ఆర్ఆర్ఆర్ సినిమాతో ఆస్కార్ అవార్డ్ గెల్చుకుని భారతీయ సినిమా ఖ్యాతిని మరింతగా పెంచారు కీరవాణి గారు. ఆయన చేతుల మీదుగా ఇవాళ మా సినిమాలోని 'కాలం సూవుల గాలంరా..' పాటను రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. మా టీమ్ తరుపున కీరవాణి గారికి కృతజ్ఞతలు చెబుతున్నాం. అన్నారు. హీరో చైతన్య రావ్ మాట్లాడుతూ – కీరవాణి గారు మా షరతులు వర్తిసాయి సినిమాలోని 'కాలం సూవుల గాలంరా..' పాట రిలీజ్ చేయడం గౌరవంగా భావిస్తున్నాం. ఆయనకు మా టీమ్ తరువున కృాఎతజ్ఞతలు చెబుతున్నాం. ఈ పాటకు గోరేటి వెంకన్న గారు అద్భుతమైన సాహిత్యాన్ని అందించారు. రామ్ మిర్యాల అంతే గొప్పగా పాడారు. అరుణ్ ఇచ్చిన ట్యూన్ ఆడియెన్స్ కు బాగా రీచ్ అవుతుంది.



## నటుడు పులికొండ కోటేశ్వరరావు కు గౌరవ డాక్టరేట్

నటుడిగా, ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్ గా, నిర్మాతగా గత 20 సవస్తరంలా నుండి తన సేవలందిస్తు అనేక ఆటుపోట్లు తట్టుకుని సమాజ సేవ చేస్తూ పులికొండ కోటేశ్వరరావు గౌరవ డాక్టరేట్ పొందారు . ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ ఈ డాక్టరేట్ ను రీసెంట్ గా ఆయనకు ప్రదానం చేశారు. పులికొండ కోటేశ్వరరావు,మాజీ ముఖ్య మంత్రి కొణిజేటి రోశయ్య కు అత్యంత సన్నిహితుడు కావడం విశేషం. ఈ సందర్భంగా పలువురు సినీ ప్రముఖులు కోటేశ్వరరావు కు అభినందనలు తెలిపారు.




## మమ్ముట్టి భ్రమయుగం చిత్రాన్ని తెలుగులో విడుదల

లెజెండరీ యాక్టర్ మమ్ముట్టి ప్రధాన పాత్రలో సైకలాజికల్ హారర్-థ్రిల్లర్ చిత్రంగా బ్లాక్ అండ్ వైట్‌లో రూపొందించబడిన మలయాళ బ్లాక్బస్టర్ 'భ్రమయుగం' తెలుగులో ప్రతిష్టాత్మక సితార ఎంటర్టైన్మెంట్స్ ద్వారా ఫిబ్రవరి 23న విడుదల కానుంది. కొందరు నటులు తమ నటనా నైపుణ్యంతో భాష, ప్రాంతంతో సంబంధం లేకుండా ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు తెచ్చుకుంటారు. మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి అటువంటి లెజెండరీ నటుడే. ఆయన నటించిన సినిమా వస్తుందంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తారు. మమ్ముట్టి తాజా చిత్రం భ్రమయుగం కూడా అలాగే అందరి దృష్టిని ఆకర్షించింది. నైట్ షిఫ్ట్ స్టూడియోస్,



వైనాట్ స్టూడియోస్ పతాకాలపై చక్రవర్తి రామచంద్ర, ఎస్. శశికాంత్ నిర్మించిన ఈ చిత్రం ఇటీవల మలయాళంలో విడుదలై బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. సినిమా యొక్క వైవిధ్యమైన కథాంశానికి, ఇందులోని మమ్ముట్టి అద్భుతమైన నటనను ప్రేక్షకులు, విమర్శకుల నుంచి ప్రశంసలు కురిశాయి. మమ్ముట్టితో పాటు అర్జున్ అశోకన్, సిద్ధార్థ్ భరతన్, అమల్దా లిజ్ వంటి నటీనటులు కూడా అద్భుతంగా నటించి మెప్పించిన ఈ చిత్రం.. ప్రేక్షకులకు వెండితెరపై ఓ కొత్త అనుభూతిని అందిస్తోంది.

## మార్చి 1న ఇంటి నెం. 13

కాలింగ్ బెల్, రాక్షసి వంటి హారర్ థ్రిల్లర్స్తో ప్రేక్షకుల్ని ఆకట్టుకుని దర్శకుడిగా తనకంటూ ఓ ప్రత్యేకమైన బ్రాండ్ని ఏర్పరుచుకున్నారు పన్నా రాయల్. మార్చి 1న రిలీజ్ అవుతున్న ఇంటి నెం.13 చిత్రంతో మరోసారి ప్రేక్షకుల్ని భయపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. డిఫరెంట్ మిస్టీరియస్ సస్పెన్స్ థ్రిల్లర్గా తెరకెక్కిన ఈ సినిమాతో పన్నా రాయల్ హ్యాట్రిక్ కొడతారని చిత్ర యూనిట్ ఎంతో కాన్ఫిడెంట్గా చెబుతోంది. రీగల్ ఫిలిం ప్రొడక్షన్స్ పతా కంపై డా. బర్కతుల్లా సమర్పణలో హేసన్ పాషా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా ఫస్టుక్కి మంచి స్పందన వచ్చింది. డిఫరెంట్గా ఉన్న టైటిల్.. అంతే డిఫరెంట్గా ఉన్న ఫస్టుక్ ఆడియన్స్లో సినిమాపై క్యూరియాసిటీని క్రియేట్ చేస్తోంది. మార్చి 1న రిలీజ్ అవుతున్న నేపథ్యంలో ఇంటి నెం.13 రిలీజ్ పోస్టర్ను విడుదల చేసింది చిత్ర యూనిట్. ఈ సినిమాకి సంబంధించిన విశేషాలను దర్శకుడు పన్నారాయల్ వివరిస్తూ ఇప్పటివరకు తెలుగు ఆడియన్స్ ఎన్నో హారర్ సినిమాలు చూశారు. వాటికి పూర్తి భిన్నంగా ఉండే సినిమా ఇది. ఈ సినిమాలోని మిస్టరీ, సస్పెన్స్ ఆడియన్స్ని కట్టి పడేస్తాయి. సినిమాలో ప్రతి పది నిమిషాలకు వచ్చే ట్విస్ట్తో ఆడియన్స్ థ్రిల్ అవుతారు. హారర్ జోనర్లో ఇంటి నెం.13 డెఫినెట్గా ఒక కొత్త ట్రెండ్ని క్రియేట్ చేస్తుంది. టెక్నికల్ వేల్యూస్ ఈ సినిమాకి పెద్ద ప్లస్పాయింట్ అని చెప్పొచ్చు.






PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.